సూర్య
18వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం | 8 ఫిబ్రవరి 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 108
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం శు.భీష్మ ఏకాదశి రా.9.30, మృగశిర రా.7.35, వర్జ్యం తె.3.45 నుంచి 5.18 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.35 నుంచి 8.05 వరకు

# ఏఐ సమ్మిట్‌కు ప్రధాని మోడీ

## 11న మోడీ ఫ్రాన్స్ పర్యటన

● ద్వైపాక్షిక సమావేశం కూడా జరగవచ్చని సమాచారం ● ఇరు దేశాల మధ్య కొన్ని కీలక ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ● అమెరికా ఉపాధ్యక్షుడు - చైనా ఉప ప్రధాన మంత్రిలు రాక

ప్రధాని మరో విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. 11, 12 తేదీల్లో ఫ్రాన్స్‌లో ప్రధాని మోడీ పర్యటించనున్నారు. ఫిబ్రవరి 11న పారిస్‌లో జరిగే ఏఐ సమ్మిట్‌కు మోడీ అధ్యక్షత వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అమెరికా ఉపాధ్యక్షుడు, చైనా ఉప ప్రధానమంత్రి పాల్గొననున్నారు. ఫ్రెంచ్ కంపెనీల అగ్రశేణి సీఈవోలతో కూడా ప్రధాని మోడీ చర్చలు జరపనున్నారు.



6లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



● బ్యాంకుల్లో లిక్విడిటీ పెంచేందుకు చర్యలు తీసుకొని ఆర్బీఐ ● 197 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్ ● 43 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ

5లో

## రెపో రేటును తగ్గించిన ఆర్బీఐ




● లోన్లు తీసుకున్న వారికి శుభవార్త ● సామాన్యులకు వడ్డీ రేట్ల నుంచి కొంచెం ఊరట

వివరాలు-6లో

# స్వర్ణాంధ్రకు చేయూతనివ్వండి

● నూతన సాంకేతికత ఆవిష్కరణలు అందించండి ● రాష్ట్రంలో అవకాశాలు, ఆకాంక్షలపై ప్రజంటేషన్ ● వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు సాధిద్దాం ● మంత్రుల పనితీరుపై స్పష్టత నిచ్చిన బాబు ● నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీని కోరిన సీఎం చంద్రబాబు నాయుడు

వన్ ఫ్యామిలీ... వన్ ఏఐ ప్రొఫెషనల్ - వన్ ఎంట్రప్రెన్యూర్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని, దీనికి కేంద్ర సాయం అవసరమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బేరీతో అన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయాలనికి వచ్చిన సుమన్ బేరీకి... ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అవకాశాలను, అభివృద్ధి ఆకాంక్షలను ముఖ్యమంత్రి వివరించారు. ఆవిష్కరణలు - సాంకేతికత అందించడం, నూతన విధానాల అమలుకు తోడ్పడటంలో నీతి ఆయోగ్ సహకారాన్ని ఈ సందర్భంగా కోరారు.



2లో

## మహా ఎన్నికల్లో అవకతవకలు



● 39 లక్షల కొత్త ఓటర్లు ఎలా చేరారు? ● కాంగ్రెస్ కూటమి ఓటమిపై కొత్త ప్రశ్నలు ● అదనంగా వచ్చి చేరిన ఓట్లతోనే ఎన్‌డిఏ సర్కారు ● ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపణలు

6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మొబైల్ ఫోన్‌లోనే అన్ని ధృవపత్రాలు

● డేటా అనుసంధానంతోనే పౌరులకు మెరుగైన సేవలు ● డేటా అనుసంధాన ప్రక్రియ సత్వరం పూర్తి చేయాలి ● ప్రతి శాఖలోను ఒక చీఫ్ డేటా టెక్నికల్ అధికారిని నియమించుకోవాలి ● అధికారులకు ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని ఆదేశాలు

రాబోయే రోజుల్లో పౌరులు తమకు సంబంధించిన ధృవీకరణ పత్రాలేవీ భౌతికంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉండబోదని, తమ మొబైల్ ఫోన్లోనే అన్ని పత్రాలు డిజిటల్ రూపేణా పొందుపరచవచ్చని, ఆ దిశగా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఐటీ మరియు ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని తెలిపారు.



2లో

## 24 నుంచి బడ్జెట్ సమావేశాలు

● ఈసారి 15 రోజుల పాటు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ● తొలి రోజున ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం ● 27న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ




2లో

## యుజిసి నిబంధనలపై పోరాటం

యుజిసి ముసాయిదాపై తర్వాతి సమావేశం కేరళలో మంత్రి శ్రీధర్ బాబు



వివరాలు-3లో

## ఉద్యాన పంటలకు ప్రోత్సాహం

● అన్ని జిల్లా కేంద్రాలలో సీజన్ ఆరంభములో అగ్రి షోల నిర్వహణకు మంత్రి తుమ్మల ఆదేశాలు ● వ్యవసాయ, ఉద్యాన పట్టు పరిశ్రమ విభాగాలను కలిపి రైతులకు సేవలు త్వరితగతిన అందేలా చర్యలు ● గిరిజన రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా పనిచేయాలని అధికారులకు ఆదేశాలు

రైతాంగాన్ని, వ్యవసాయ పరిశ్రమను, మరియు నూతన సాంకేతికతలను ఒకే వేదికపై ఏర్పాటు చేసిన కిసాన్ అగ్రి షో కార్యక్రమ నిర్వాహకులను మంత్రి తుమ్మల అభినందించారు.



3లో

## అంతా ఇంతే!




మనకు చెప్పడానికి కథలేమీ దొరకలేదనుకుంటా సార్

## త్వరలో బీసీ కుల గణన రణభేరి



వివరాలు-6లో

● కులగణన రిపోర్టును పునః సమీక్షిస్తామంటే ప్రభుత్వంతో చర్చించేందుకు సిద్ధం ● బీసీ కులగణన రిపోర్ట్ సరిదిద్దే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం ● బీసీ లెక్కల తగ్గింపుపై రాహుల్‌కి లేఖ రాస్తాం ● రెండో వారంలో బీసీ కులగణన రణభేరి పేరుతో చలో హైద్రాబాద్ నిర్వహిస్తాం ● భవిష్యత్ కార్యాచరణ ప్రకటించిన బీసీ సంఘాల నేతలు, బీసీ మేధావులు

## నేడు ఢిల్లీ అసెంబ్లీ ఫలితాలు



● బీజేపీ, ఆప్ మధ్యే ప్రధాన పోటీ ● బీజేపీ వైపు మొగ్గు చూపిన మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ ● తప్పక గెలుస్తామని ఆప్ ధీమా ● కాంగ్రెస్ ఖాతా తెరిచేనా? ● 699 మంది అభ్యర్థుల భవితవ్యం తేలేది నేడే ● ఉదయం 8 గంటలకే ప్రారంభం కానున్న ఓట్ల లెక్కింపు

వివరాలు-6లో

## ఎస్సీ వర్గీకరణ బెడిసి కొట్టిందా?

● వర్గీకరణ పోరాటానికి ఇప్పటికైనా న్యాయం జరిగేనా? ● శాసనసభ,శాసన మండలిలో నివేదికకు ఆమోదం ● సామాజిక వెలివేతకు, వివక్షకు గురైన కులాలకు రక్షణ ఎప్పటికి? ● రాజకీయ రంగంలో, సీట్ల విషయంలో వివక్ష తొలగేది ఎన్నటికి?

6లో

దేశంలో అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ షమిమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ను నియమించింది.

పర్యావరణ విద్య అనేది ప్రకృతి, వాతావరణం, జీవవైవిధ్యం, మానవ చర్యల ప్రభావాల గురించి లోతైన అవగాహన కలిగించేందుకు రూపొందించిన విద్య. ఇది వ్యక్తులలో ప్రకృతి పరిరక్షణ ప్రాధాన్యతను చైతన్య పరుస్తూ, వారు తమ జీవన శైలిని పర్యావరణ స్నేహపూర్వకంగా మార్చుకునేలా ప్రేరేపిస్తుంది.

పర్యావరణ సంబంధిత సమస్యలపై ప్రజలలో అవగాహన పెంచడం, పర్యావరణ సమస్యలకు వ్యూహాత్మక పరిష్కారాలను కనుగొనటానికి వ్యక్తులను ప్రోత్సహించడం, ప్రజలు, సంస్థలు, ప్రభుత్వాలు కలిసి పర్యావరణ పరిరక్షణ కోసం ఒకతాటిపై రావడం, పర్యావరణ స్నేహపూర్వక జీవన విధానాన్ని అలవర్చు కోవడం ప్రధాన లక్ష్యం.

పర్యావరణ విద్య ద్వారా ప్రకృతి వనరుల విలువను అర్థం చేసుకుని, వాటిని రక్షించడంలో చురుకైన పాత్ర పోషించవచ్చు. విద్య ద్వారా గ్లోబల్ వార్మింగ్ సమస్యను అర్థం చేసుకుని, దాని ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టవచ్చు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, పునర్వినియోగ విధానాలను అమలు చేయడం వంటి అంశాలు పర్యావరణ విద్యలో కీలకం. ప్రస్తుత తరాలకు అవసరమైన వనరులు అందిస్తూనే, భవిష్యత్తు తరాల అవసరాలకు భరోసా కల్పించడం ముఖ్యం. పాఠశాలలు, కళాశాలల్లో పర్యావరణంపై సెమినార్లు,

## పర్యావరణ పరిరక్షణకు విద్యతో మార్గదర్శనం.

వర్క్‌షాప్లు నిర్వహించడం, పర్యావరణ పరిరక్షణలో వృక్షారోపణ ప్రాముఖ్యతను గుర్తిస్తూ పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, పునరుపయోగ సామగ్రి -ఉప యోగంపై అవగాహన కలిగించే ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, పర్యావరణ సమస్యలపై చర్చిస్తూ, అవగాహన కలిగించే కాంపెయిన్లను నిర్వహించడం, సముద్ర తీరాలు, పార్కులు, ఇతర ప్రదేశాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడం చేయాలి.

పర్యావరణం పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. వ్యక్తిగత చర్యల ద్వారా గానీ, సామూహిక కృషి ద్వారా గానీ పర్యావరణం కోసం పని చేయడం చాలా అవసరం. ఉదాహరణకు, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పెట్రోల్ వాహనాల బదులుగా విద్యుత్ వాహనాలను ఉపయోగించడం వంటి చర్యలు మానవుల బాధ్యతను పెంపొందిస్తాయి.అంతర్జాతీయ పర్యావరణ విద్యా దినోత్సవం మనకు ప్రకృతి పరిరక్షణలో విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తు చేస్తుంది. మనం పర్యావరణం కోసం తీసుకునే ప్రతి చిన్న చర్య భవిష్యత్తు తరాలకు స్థిరమైన, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అందించగలదు. అందువల్ల, ప్రతి ఒక్కరూ పర్యావరణం కోసం సానుకూల చర్యలు తీసుకోవడంలో భాగస్వాములు కావాలి. "ప్రకృతి మానవులకు బహుమతి, దానిని కాపాడటం మన బాధ్యత."

## ఆర్థిక అవసరాలే ఆసరాగా అవయవమార్పిడి దందా

హైదరాబాద్ లోని సరూర్ నగర్ లో గల అలకానంద ఆస్పత్రిలో ఇటీవల 'కిడ్నీ రాకెట్' వెలుగు చూడడం రాష్ట్రంలో కలకలం రేపింది. ఇంకెన్ని ఆస్పత్రుల్లో ఇలాంటి దందా నడుస్తున్నదనే అనుమానం వ్యక్తమవుతున్నది. అనుమతి లేకుండా కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించిన ఆస్పత్రిపై కఠినంగానే వ్యవహరిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆస్పత్రిని సీజ్ చేసింది. కిడ్నీ మార్పిడి చేసుకున్న ఇద్దరు, కిడ్నీ దానం చేసిన ఇద్దరిని గాంధీకి తరలించి వైద్యం చేయిస్తున్నది. ఆర్థిక ఇబ్బందులతోనే తమిళనాడు, కర్ణాటకకు చెందిన ఇద్దరు వితంతువులు కిడ్నీ ఇచ్చేందుకు ఒప్పుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఇంకా ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి ఈ వ్యవహారంపై ప్రభుత్వం విచారణ జరుపుతున్నది. మరోవైపు అవసరమైతే వైద్యుల లైసెన్సులను శాశ్వతంగా తొలగిస్తామని మెడికల్ కౌన్సిల్ ప్రకటన చేసింది. అనేక సార్లు ఇలా అవయవమార్పిడి ఘటనలు బయటపడుతున్నా.. ఈ దందాకు అడ్డుకట్ట పడడం లేదు. అయితే ఈ దందాలో పేదలే సమిధలు అవుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో డబ్బుల ఆశకు కిడ్నీలు ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. అయితే పేదల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని ముఠాలు ఈ దందాను కొనసాగిస్తున్నాయి. అంతేకాకుండా కిడ్నీ తీసుకున్నాక.. వారిని మోసం చేస్తున్నాయి. డబ్బులు చెల్లించకపోవడంతోనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతోనే అనేక అవయవమార్పిడి ఘటనలు వెలుగుచూశాయి. ఇంకా వెలుగులోకి రాని ఘటనలు వేలల్లోనే ఉంటాయి.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీ.. ఇలా ప్రతి రాష్ట్రంలో ఇలాంటి శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయి. అనేక సార్లు ముఠాలు పట్టుబడుతున్నాయి. అంతేకాకుండా కిడ్నీ మార్పిళ్ల కోసం పలువురిని విదేశాలకు పంపిన ఘటనలు సైతం వెలుగుచూశాయి. అవయవాలు అవసరమున్న వారు, దానం చేయాలనుకునే వారు ముందుగా జీవన్ దాన్ వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ అవసరమైనవారు ఎక్కువ, దాతలు తక్కువగా ఉంటున్నారు. అవయవాలకు డిమాండ్ పెరగడంతో డబ్బుల ఆశ చూపి అక్రమ మార్గంలో వాటిని పొందేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో కొందరు ముఠాలుగా ఏర్పడి పేదల ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకొని.. వారికి డబ్బుల ఆశ చూపి అవయవదానానికి ఒప్పిస్తున్నారు. అయితే కిడ్నీ వ్యాధి గ్రస్తుడు కుటుంబ సభ్యులు, లేదా సమీప బంధువుల నుంచి కిడ్నీని పొందొచ్చు. అయితే ముఠాలు ఎలాంటి బంధుత్వం లేకున్నా వారిని బంధువులుగా చూపించేలా ఫోర్జరీ డాక్యుమెంట్లు తయారు చేసి కిడ్నీ మార్పిడీ సర్జరీలు చేయిస్తున్నాయి. గతంలో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స కోసం నకిలీ పత్రాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తుండగా.. విజయవాడలోని భవానీపురం తహశీల్దార్ గుర్తించి ఆ దరఖాస్తును తిరస్కరించి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫేక్ డాక్యుమెంట్స్ తో ఢిల్లీ, పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, గుజరాత్ లో కిడ్నీ మార్పిడి సర్జరీలు చేయిస్తున్న ముఠాను గతంలో ఢిల్లీ క్రైం బ్రాంచ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే అవయవ మార్పిడిల్లో కిడ్నీ సర్జరీలే ఎక్కువగా ఉండడం గమనార్హం. సోషల్ మీడియా ద్వారానూ కొన్ని ముఠాలు అక్రమ అవయవ వ్యాపారం చేస్తున్నట్లు తెలుస్తున్నది. మానవ అవయవాలను విక్రయించేందుకు ఓ ప్రముఖ ఆస్పత్రి వెబ్ సైట్ ను పోలి ఉన్న ఓ నకిలీ వెబ్సైట్ను కొందరు రూపొందించినట్లు 2023లో అధికారులు గుర్తించారు. ఈ ఘటనలో ఇద్దరు ఆఫ్రికన్ పౌరులతో సహా ఐదుగురిని చెన్నై పోలీసులు బెంగళూరులో అరెస్టు చేశారు. ఊపిరితిత్తులు, కిడ్నీలు వంటి మానవ అవయవాలను మార్పిడి చేయడానికి ఈ ముఠా రూ.5 కోట్ల వరకు ధర చెబుతున్నట్లు పోలీసులు తెలిపారు. అవయవదానం పేరుతో ఫేస్ బుక్ అడ్డాగా దందా సాగిస్తున్న గ్యాంగ్ ను గతంలో రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు.

అవయవమార్పిడి కోసం దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఎదురుచూస్తున్నారు. ఇందులో కిడ్నీ మార్పిడి కోసం ఎదురుచూస్తున్న వారే సుమారు పది లక్షల వరకు ఉంటారని అంచనా. అయితే ఎవరైనా బ్రెయిన్ డెడ్ అయితే... వారి బంధువుల అనుమతితో అవయవదానం చేయవచ్చు. రెండు కిడ్నీలు, రెండు కళ్లు, రెండు ఊపిరితిత్తులు, కాలేయం, గుండె ఇలా ఒక మనిషి అవయవదానం చేస్తే ఎనిమిది మందికి ప్రాణం పోయవచ్చు. దేశంలో వివిధ ప్రమాదాల్లో రెండు లక్షల నుంచి మూడు లక్షల మంది వరకు మరణిస్తున్నారు. అయితే అవయవదానంపై సరైన అవగాహన లేకపోవడంతో ప్రమాదాల్లో మరణించినవారు, బ్రెయిన్ డెడ్ అయిన వారి కుటుంబసభ్యులు ముందుకు రావడం లేదు. దీంతో వారి శరీరంలోని అవయవాలు ఎందుకూ పనికిరాకుండా పోతున్నాయి.

-మహమ్మద్ ఆరిఫ్, 7013147990

# పీఓకేలో హమాస్‌తో యుద్ధం చేయక తప్పదా?

బి.వి.రమణ
94407 40015

- పాకిస్తాన్ ఉగ్రసంస్థల కు మద్దతునిచ్చే హమాస్
- కాశ్మీరీల అంతిమ గమ్యస్థానం పాకిస్తాన్ అన్న పీఓకే "ప్రధాని"
- హమాస్ ను ఉగ్రవాద సంస్థ గా ప్రకటించాల్సిన సమయం
- పాకిస్తాన్ తో సాధారణ సంబంధాల కోసం భారత్ రెడీ
- పీఓకేను స్వాధీనం చేసుకుంటామన్న కేంద్ర హెూం మంత్రి షా
- పాక్ తమను సెకండ్ సిటిజన్లుగా పరిగణిస్తున్నారన్న పీఓకే ప్రజలు
- పాకిస్తాన్ ప్రభుత్వాని కి, సైన్యాని కి వ్యతిరేకంగా నిరసనలు

కశ్మీర్ వ్యవహారం ఫైనల్ స్టేజ్కు చేరుకోబోతుందా..? పరిస్థితులు చూస్తుంటే.. అలాగే కనిపిస్తోంది. ముఖ్యంగా, పాక్ ఆక్యుపైడ్ కశ్మీర్ కేంద్రంగా భారత్ను ఇబ్బందిపెట్టడానికి వ్యతిరేక గ్రూపులన్నీ పన్నాగం పనున్నతున్నాయా అనిపిస్తోంది. పీఓకేలో హమాస్ తీవ్రవాదుల ఎంట్రీ గురించి భారత్ అప్రమత్తం అవుతున్న తరుణంలో.. కశ్మీర్ అంశాన్ని శాంతి చర్చలతో పరిష్కారించాలని పాక్ ప్రధాని భారత్కు పిలుపునిస్తున్నారు. పీఓకేలో సోకాల్డ్ ప్రధాని కూడా దీనికి వంత పాడుతున్నారు. మరోవైపు, కశ్మీర్లో టెర్రరిస్టులను క్రూరంగా అణిచివేయాలంటూ తాజాగా భారత్ హెూం మంత్రి అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. అంటే, కశ్మీర్ అంశంలో ఫైనల్ స్టెప్ పడుతోందా..? గాజా నుంచి హమాస్ తీవ్రవాదులు వచ్చి, పీఓకేలో పాగా వేస్తున్నారా..? పీఓకేని భారత్ స్వాధీనం చేసుకోవడానికి ఇదే సరైన సమయమా..?

దశాబ్దాలుగా కొనసాగుతున్న కశ్మీర్ వివాదంలో చివరి అంకం మొదలైనట్లే కనిపిస్తోంది. త్వరలోనే పాక్ ఆక్రమిత కశ్మీర్తో సహా కశ్మీర్ అంశంలో పాకిస్తాన్కు భారత్ బుద్ధి చెప్పే తరుణం ఆసన్నమయ్యింది. స్వతంత్రం వచ్చిన కొన్నాళ్లకే పాకిస్తాన్ తీవ్రవాదం కశ్మీర్పై కన్నేయగా.. పాకిస్తాన్ దొంగ బుద్ధి కారణంగా కశ్మీర్లో కొంత భాగం తీవ్రవాద గ్రూపులకు అడ్డా అయ్యింది. ఆజాద్ కశ్మీర్ అనే పేరుతో పాక్ ఆక్రమిత కశ్మీర్ వివాదానికి కేంద్రంగా మారింది. ఇప్పుడు, అదే పీఓకే వేదికగా కశ్మీర్ చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్లే కనిపిస్తోంది. తాజా పరిణామాలు చూస్తుంటే కశ్మీర్ ఆపదలో పడుతుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఇటీవల కాలంలో జమ్మూ కశ్మీర్లో పెరుగుతున్న ఉగ్ర ఉనికి నేపథ్యంలో. తాజాగా సరికొత్త పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.

నిన్నటి వరకూ ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ వేదికలపై కశ్మీర్ విషయంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఘాటు వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు. అయితే, ఇప్పుడు షెహబాజ్ మాటల్లో ఏదో తేడా కనిపిస్తోంది. కశ్మీర్ అంశాన్ని శాంతి చర్చలతో పరిష్కరించాలని పాక్ ప్రధాని షెహబాజ్ భారత్కు పిలుపునిచ్చారు. మరోవైపు, పీఓకేలోకి హమాస్ తీవ్రవాదులు ఎంటర్ అవుతున్నట్లు భారత నిఘా వ్యవస్థ అంచనా వేసింది. ఈ తరుణంలోనే%ా% భారత్ అప్రమత్తం అవుతోంది. తాజాగా, జమ్మూ కశ్మీర్లో ఉగ్రవాదుల్ని అణిచివేయడానికి క్రూరంగా వ్యవహరించాలని భారత హెూం మంత్రి అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు.

జమ్మూ కశ్మీర్లో చొరబాట్లు, ఉగ్రవాద చర్యల పట్ల కఠినంగా వ్యవహరించాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా భారత భద్రతా దళాలకు వెల్లడించారు. భారత భూభాగంలోకి 'చొరబాట్లను పూర్తిగా తొలగించడం', 'ఉగ్రవాదుల ఉనికిని నిర్మూలించడం' అనే రెండు కీలక లక్ష్యాలను సాధించడంపై దృష్టి పెట్టాలని వారిని కోరారు. జమ్మూ కశ్మీర్లో భద్రతా పరిస్థితిపై ఫిబ్రవరి 5న న్యూ ఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించిన అమిత్ షా కీలక ఆదేశాలిచ్చారు.

ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడంలో, చొరబాటుదారులకు అవకాశం కల్పిస్తున్న మాదకద్రవ్యాల పాత్రను కూడా ఇక్కడ చర్చించారు. అందుకే, క్రూరంగా వాటిని అరికట్టాల్సిన అవసరాన్ని



నొక్కి చెప్పారు. దక్షిణ కశ్మీర్లోని కుల్గాం జిల్లాలో జరిగిన ఉగ్రవాద దాడిలో మాజీ సైనికుడు మంజూర్ అహ్మద్ వాగే మృతి చెందగా.. ఆయన భార్య, మరోబంధువు గాయపడిన నేపథ్యంలో అమిత్ షా వరుసగా సమావేశాలు నిర్వహించారు. జమ్మూ కశ్మీ ర్ నుండి ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టడానికి మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని హెూం మంత్రి పేర్కొన్నారు. అయితే, గత 10 సంవత్సరాలుగా ఉగ్రవాద పర్యావరణ వ్యవస్థను బలహీనపరచడానికి కేంద్ర బల గాలు పనిచేశాయి. చొరబాటుదారులు, ఉగ్రవాదులు, ఉగ్రవాదానికి నిధు లు సమకూరుస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంపై దృష్టి పెట్టారు. ఇకపై దీన్ని మరింత కఠినంగా అమలు చేయాలని భారత్ నిర్ణయిం చుకుంది. కశ్మీర్లో ఉగ్రవాదుల ఉనికిని నిర్మూలించడమే లక్ష్యంగా వ్యూహాలు రూపొందిస్తున్నారు. దీని దిశగా.. కొత్త క్రిమినల్ చట్టాలను సకాలంలో అమలు చేయాడానికి చర్య లు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా.. ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ పోస్టుల్లో కొత్త నియామకాలు కూడా చేయబడుతున్నారు.ఉగ్రవాద రహిత జమ్మూ కశ్మీర్ లక్ష్యాన్ని సాధించడానికి, 'ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ విధానం' మరింత పటిష్టంగా అమలు చేస్తు న్నారు. అలాగే, పీఓకేలో హమాస్ తీవ్రవాదుల ఉనికి విషయం లో కూడా అన్ని భద్రతా సంస్థలు అప్రమత్తంగా ఉంటున్నాయి. ఇజ్రాయెల్ దాడులతో తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్న హమాస్ ఇప్పుడు పీఓకేలో అడుగుపెట్టబోతోందనే ప్రచారం గట్టిగా సాగుతోంది. ఈ నేపథ్యంలో, భారత నిఘా వర్గాలు హమాస్ కదలికలను నిశి తంగా గమనిస్తున్నాయి. ఈ పరిణామం, భారత్ భద్రతకు పెనుముప్పుగా మారే అవకాశముందని ఆందోళన పెరుగుతోంది. కశ్మీర్ సంఘీభావ దినోత్సవంలో భాగంగా ఫిబ్రవరి 5న పాక్ ఆక్రమిత కశ్మీర్లో 'అల్ అక్సా ఫ్లడ్స్' పేరుతో ఓ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మిడిల్ ఈస్ట్ కేంద్రంగా పనిచేస్తున్న హమాస్ తీవ్రవాద గ్రూపు సీనియర్ నేత ప్రసంగించనున్నట్టు ప్రచారం జరిగింది. రావల్కోట్లోని సబీర్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో జైషే మొహమ్మద్, లష్కరే తోయిబా సంస్థల సీనియర్ నేతలు కూడా పాల్గొంటు న్నారని వార్తలు బయటకు పొక్కాయి. హమాస్ ప్రతినిధి ఖలీద్ కద్దామి ప్రసంగిస్తారంటూ కరపత్రాలు, ఇతర మాద్యమాల ద్వారా ప్రచారం చేశా రు. అయితే, 2024 ఆగస్టులో ఖతార్ రాజధాని దోహాలో హమాస్ నేతల తో లష్కరే తోయిబా ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ సమావేశం అయ్యారు.

2018 లోనే అమెరికా ఆయనను ఉగ్రవాదుల జాబితాలో చేర్చింది. లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్కు ఖలీద్ దగ్గరివాడు. కాగా.. పాలస్తీనాకు చెందిన మిలిటెంట్ సంస్థ హమాస్.. పాక్ ఆక్రమిత కశ్మీర్లో అడుగుపెడుతుందనే వార్తల నేపథ్యంలో భారత ఇంటెలిజెన్స్ వర్గాలు అప్రమత్తమయ్యాయి. కశ్మీర్లో పోరాటాన్ని పాలస్తీనాతో ముడిపెట్టి హమాస్ నేత ఖలీద్ మాట్లాడినట్లు కూడా అనుమానిస్తున్నారు. అంతేగాక, ఇటీవల కాలంలో హమాస్-పాకిస్థాన్ మధ్య సంబంధాలు మరింత పెరిగాయి. ఇది భవిష్యత్తులో పీఓకేలో ఉగ్రవాద కూటములకు దారితీయొచ్చని నిఘా వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్లో ఉన్న జిహాదీ సంస్థలు ఇన్నేళ్లుగా చేస్తున్న పోరాటాలకు బలం చేకూర్చేలా హమాస్ ఎంట్రీ మరింతగా ఉగ్రవాద చర్యలను పెంచే అవకాశం ఉంది. తాజాగా జరిగిన 'అల్ అక్సా ఫ్లడ్స్' కార్యక్రమాన్ని దీని కోసం ఉప యోగించుకుంటారనే అనుమానాలు కూడా వచ్చాయి. ఎందుకంటే, కరుడుగట్టిన తీవ్రవాది మసూద్ అజర్ సోదరుడు తల్హా సైఫ్, అస్గర్ ఖాన్, ఇలియాస్ మసూద్ వంటి ఉగ్రవాదులు కూడా ఈ సభకు హాజరయ్యారని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. హమాస్-లష్కరే తోయిబా మధ్య సంబంధాలు బలపడితే, భారత భద్రతకు పెనుముప్పుగామారొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

పాకిస్తాన్ ఉగ్రసంస్థలకు మద్దతునిచ్చే హమాస్.. కశ్మీర్లో తమ ప్రభావాన్ని విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తోందని కూడా నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఇదే అంశంపై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా జమ్మూకశ్మీర్ అంశంలో హైలెవెల్ మీటింగ్ నిర్వహించారు. కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్ల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. కశ్మీర్లో వాహన తనిఖీలను తీవ్రతరం చేయడం, ఇంటెలిజెన్స్ నెట్వర్క్ను బలోపేతం చేయ డం, సీమాంతర చొరబాట్లను అడ్డుకోవడంతో సహా పలు కీలక అంశాలపై దృష్టిసారించాలని అధికారులకు కేంద్రమంత్రి ఆదేశించారు.

దాయాది దేశానికి పీఓకే భయం పట్టుకుందన్నది స్పష్టంగా తెలుస్తోంది. ఇటీవల కాలంలో జమ్మూ కశ్మీర్లో తీవ్రవాదుల్ని భారత్ బలగాలు ఏరి పారే స్తుంటే.. మరోవైపు, పీఓకేని త్వరలోనే స్వాధీనం చేసుకుంటామని భారత ప్రభుత్వం పలు సందర్భాల్లో వెల్లడించింది. ఈ నేపథ్యంలో.. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గందరగోళంలో పడ్డారు. ఫిబ్రవరి 5న కశ్మీర్ సంఘీభావ దినోత్సవం సందర్భంగా షెహబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్తో సహా అన్ని సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని.. అదే సమయంలో కాశ్మీరీ ప్రజలకు పాకిస్తాన్ నుండి అచంచలమైన నైతిక, దౌత్య, రాజకీయ మద్దతును కొనసాగిస్తామని అన్నారు. ముజఫరాబాద్లో జరిగిన పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ శాసనసభ ప్రత్యేక సమావేశంలో షరీఫ్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాశ్మీర్తో సహ అన్ని సమస్యలను భారత్తో చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని కోరు కుంటున్నట్లు తెలిపారు.

(మిగతా రేపటి సంచికలో)

# డిజిటల్ కాలంలో యువ పోకడలు యమ డేంజరస్ !

- శాస్త్రసాంకేతిక మార్పులతో విపరీత పోకడలు
- 'సింగిల్ పేరెంట్' కల్చర్ పెరుగుతుండటం ఆందోళనకరం
- పెరిగిన "సహజీవన సంసారాలు", "డేటింగ్ సంబంధాలు
- ప్రముఖులు సహితం అనుసరిస్తున్న వింత బంధాలు
- వ్యక్తిగత స్వేచ్ఛ కల్పించబడిందని వ్యాఖ్యానాలు

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

నేటి భారత యువతలో కాలానుగుణంగా వస్తున్న శాస్త్రసాంకేతిక మార్పులతో పాటు యువతలో విపరీత పోకడలు పుట్టుకొస్తున్నాయి, భారత్ లాంటి దేశాల్లో కూడా వేగంగా విస్తరిస్తున్నాయి. కుటుంబం, పిల్లల పెంపక భారం వద్దంటూ పెళ్లంటేనే నేటి యువతలో విముఖత పెరుగుతున్నది. పెళ్లి చేసుకోకుండానే పిల్లల్ని కనాలనుకోవడం, విడాకులు తీసుకోవడం, దంపతుల్లో ఒకరు మరణించడం కారణంగా మారిన 'సింగిల్ పేరెంట్' కల్చర్ కూడా పెరుగుతూ, తాము సింగిల్ పేరెంట్ అని సగర్వంగా చెప్పుకునే రోజులు వచ్చాయి. శీలానికి లేదా కన్యత్వానికి విలువ లేకుండా పోతున్నది. శారీరక సుఖాలు ప్రధానం అంటూ బరితెగించిన యువత పోకడలు కూడా పెరుగుతున్నాయి. పెళ్లైన మహిళలు ఆఫీసులకు వెళ్లేటప్పుడు మంగళ సూత్రాలను కూడా ఇంట్లో భద్రంగా దాచి పెట్టి బయట పడుతున్న అకాలాన్ని చూస్తూ బాధ పడుతున్నాం.

వీటికి తోడుగా "సహజీవన సంసారాలు", "డేటింగ్ సంబంధాలు", "సిచ్యువేషన్షిప్ స్నేహాలు" క్రమంగా పెరుగుతున్నట్లు, యువతలో దాని పట్ల సానుకూల భావాలు చిగురిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇలాంటి డిజిటల్ కాలపు వింత బంధాలను ప్రముఖులు సహితం పాటించడంతో సాధారణ యువతలో కూడా వీటి పట్ల ఆకర్షణ పెరుగుతోంది.


విరాట్ కోహ్లీ-అనుష్క శర్మ, అమీర్ ఖాన్-కిరణ్ రావ్, సైఫ్ అలీ ఖాన్-కరీనా కపూర్, జాన్ అబ్రహమ్-బిపాసా బసు, బోనీ కపూర్-శ్రీదేవి లాంటి పలువురు బాలీవుడ్ జంటలు సహజీవనం చేసిన తర్వాతనే వివాహం చేసుకున్నారని మనకు తెలుసు. దినదినం సహజీవన సంబంధాలు పెరగడం, నేటి పౌర సమాజం కూడా నెమ్మదిగానైనా వాటిని అంగీకరించడం జరుగుతున్నది. సహజీవన విధానం భారత్లో చట్ట వ్యతిరేకం కానప్పటికీ, సామాజికంగా పూర్తి అంగీకారం లేకపోవడం, సహజీవన పద్ధతిని దురాచారంగా కూడా పరిగణించడం జరుగుతుంది. నేటి డిజిటల్ యువత పెళ్లికి ముందే ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాత ఇరువురి అభిరుచులు కలసిన తర్వాత పెళ్లి పీటల మీదికి చేరడం జరుగుతోంది. ఒకవేళ ఇద్దరి ఆలోచనలు, జీవనశైలి లో విభేదాలు పొడచూపినపుడు వారు ఏ క్షణంలోనైనా విడిపోయి తమ తమ వ్యక్తిగత జీవితాలను కొనసాగించే వెసులుబాటును తీసుకొంటున్నారు. సహజీవన సంసారాలకు మొగ్గు చూపడానికి ప్రధాన కారణాలుగా వారి మధ్య అభిరుచుల ఏకీకరణ స్పష్టత, ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతనే వివాహం చేసుకోవడానికి నిర్ణయం తీసుకోవడం, ఇద్దరి మనోభావాలను అర్థం చేసుకోవడం, ఆర్థిక వనరులను తెలుసుకుంటూ సమస్యలను అధిగమించడం, భావోద్వేగ సమతుల్యతల సాధన, గృహ సంబంధ పనులను ఇరువురు పంచుకోవడం, పెళ్లి చేసుకోకుండానే శారీరక మానసిక సుఖాలను స్వంతం చేసుకోవడం, వివాహం చేసుకోవడానికి ఇష్టపడని యువత సహితం సహజీవన పద్ధతులను ఆచరణలో పెట్టుకోవడం, పిల్లల్ని కనడం/పెంచడం భారం అనుకునే యువత, లైంగిక వాంఛలను మాత్రమే తీర్చుకోవడం, పెళ్లికి పూర్వం ఒకరినొకరు అర్థం చేసుకోవడం, ప్రేమతో సహజీవనం చేసి పెళ్లితో ముగింపు పలకడం లాంటి పలు అంశాలను పేర్కొనవచ్చు.

భారత్లో సహజీవనం చేస్తున్న జంటను చులకనగా చూడడం, వివక్ష చూపడం, సామాజిక వ్యతిరేకతను ఎదుర్కోవడం కొనసాగుతోంది.

18 ఏండ్లు దాటిన ఒక యువతి, ఒక యువకుడు పెళ్లికి ముందు ఒక అంగీకారానికి వచ్చి ఒకే ఇంట్లో కలిసి జీవించడం, ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి దీర్ఘకాలం పాటు జంటగా జీవించడాన్ని 'సహజీవనం లేదా లివ్-ఇన్ రిలేషన్షిప్' అని పిలుస్తాం. సహజీవనంలో ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకొని ఇష్టపడిన తర్వాత పెళ్లి కూడా చేసుకోవడం జరుగుతుంది లేదా ఇద్దరి అలవాట్లు/అభిరుచులు/ఆచారాలు/జీవనశైలి/ఆలోచనలుకలువవని నిర్ణయించుకున్నపుడు ఆ సహజీవన జంట విడిపోయి స్వేచ్ఛగా బతకడానికి నిర్ణయించుకుంటారు. సహజీవన సంసారాల్లో యువ జంట లైంగిక సంబంధాలను కూడా కొనసాగించవచ్చు. డేటింగ్ అనే ఆచారం 1 - 3 మాసాల స్వల్పకాలం పాటు ఇద్దరు కలిసి గాఢ స్నేహితులుగా కలిసి గడపడం, వేరు వేరు ఇండ్లల్లో జీవిస్తున్నప్పటికీ కలిసి తిరుగుతూ అన్ని రకాలుగా ఒకరినొకరు అర్థం చేసుకునే ప్రయత్నంగా డేటింగ్ బంధాలను భావించాలి. ఒక ఆహార పదార్థాన్ని ఎలా ఉందో రుచి చూసి, నచ్చితే తినడం నచ్చని యెడల వదిలేయడం జరుగుతున్నట్లుగా ఇద్దరి మధ్య సంబంధాన్న డేటింగ్ బంధంతో కొద్ది సమయంలోనే ఒకరినొకరు తెలుసుకోవడం జరుగుతుంది. డేటింగ్లో జంట లైంగిక సంబంధాలను తప్పనిసరిగా పెట్టుకోవాలనే నియమం లేకపోయినప్పటికీ అదే ప్రధాన అంశంగా కూడా తీసుకోబడుతున్నది. డేటింగ్ సంబంధాన్ని సీరియస్గా కూడా తీసుకోవలసిన పని లేదు. అది ఒక తేలికైన స్వల్పకాలిక సుఖాలను తీర్చే తాత్కాలిక సంబంధం కూడా అయి ఉండవచ్చు. ఇద్దరిలో ఒకరు యువతి, మరొకరు యువకుడు కావచ్చు లేదా ఒకే లింగానికి చెందిన జంట కూడా డేటింగ్ చేయవచ్చు. జంట ఒక మంచి స్నేహితులుగా కలిసి తిరగడాన్ని కూడా డేటింగ్గా భావించవచ్చు. డేటింగ్ చేసిన జంట కొంతకాలం తర్వాత సహజీవనం చేసి, తర్వాత వివాహ మండపానికి కూడా చేరవచ్చు.

సహజీవనం, డేటింగ్ బంధాలతో పాటు నేడు మరో విచిత్రమైన సంబంధాలను కూడా నేటి యువత ఆచరిస్తున్నారు. దానినే సిచ్యుయేషన్షిప్ (పరిస్థితులను బట్టి) బంధాలు అని పిలుస్తున్నారు. జంటలోని యువత ఒకరినొకరు ఎలాంటి హామీలకు కట్టుబడకుండా తాత్కాలిక సుఖం పొందడానికి ఏర్పరుచునే స్నేహ లాంటి బంధాన్ని "సిచ్యుయేషన్షిప్ బంధంగా వర్ణిస్తున్నారు. ఎలాంటి షరతులు లేకుండా ఇద్దరు సన్నిహితంగా, అనుబంధాలతో కలిసి సరదాగా తిరగడాన్ని సిచ్యువేషన్షిప్ రిలేషన్గా వర్ణిస్తున్నారు.

భారత రాజ్యాంగ ఆర్టికల్ 21 ప్రకారం పౌరులకు స్వేచ్ఛగా జీవించే హక్కుతో పాటు వ్యక్తిగత స్వేచ్ఛ కూడా కల్పించబడిందని, దీని ప్రకారం సహజీవనం నేరంగా పరిగణించబడదని సుప్రీమ్ కోర్టు కూడా పేర్కొనడం విశేషం. అదే విధంగా 2005 గృహ హింస చట్టం ప్రకారం కూడా సహజీవన సంబంధాలను "గృహ సంబంధాలుగానే (డొమెస్టిక్ రిలేషన్షిప్)" చూడాలని నిర్ణయించింది. చట్ట పరిధిలో సహజీవనం చేసిన యువతి కూడా కొన్ని ప్రత్యేక సందర్భాల్లో భరణం లేదా మెయిన్టెనెన్స్ పొందే హక్కు కూడా ఉంటుందని తెలుపుతున్నది. సహజీవనం చేసిన జంటకు జన్మించిన సంతానానికి ఆస్తి హక్కులు సంక్రమిస్తాయని తెలుస్తున్నది. సహజీవనం చేస్తున్న జంటను వారి తల్లితండ్రులు కూడా విడదీయలేరని చట్టం పేర్కొంటున్నది. సహజీవనం చేసిన జంటకు చట్టం ఎలాంటి రక్షణ కల్పించకపోవడంతో వివాహిత యువతులకు కల్పించిన చట్ట రక్షణలు వీరికి వర్తించవు. సహజీవన జంట మధ్య విభేదాలు వచ్చినపుడు వెంటనే వారు విడిపోయి తమ తమ జీవితాలను కొనసాగించే వెసులుబాటు మాత్రం ఉన్నది. దీర్ఘకాలం పాటు సహజీవనం చేయడం, పౌర సమాజంలో ఆ జంట కలిసి




తిరగడం, ఇద్దరికీ 18 ఏండ్లకు పైగా వయస్సు ఉండడం, పెళ్లి అయిన జంట వలె లైంగిక సంబంధాలను కలిగి ఉండడం, ఇద్దరి ఆదాయాలను కలిపి ఖర్చు చేయడం, గృహ సంబంధ పనుల్లో పరస్పరం సహాయం చేసుకోవడం, ఇద్దరు తమ హక్కులు బాధ్యతలను పంచుకోవడం, సంతానాన్ని కనడం లాంటి ప్రత్యేక సందర్భాల్లో సహజీవనాన్ని కూడా వివాహం జరిగినట్లుగానే భావించాలని పేర్కొనడం జరుగుతోంది.

'ఏక పత్ని వ్రతం'తో పాటు 'ఏక పతి వ్రతం' పునాదుల మీద పెరిగిన భారతీయ సనాతన హిందూ పౌర సమాజం సహజీవన సంసారాలు, డేటింగ్, సిచ్యుయేషన్షిప్ లాంటి వినూత్న యువ సంబంధాలను తీవ్రంగా వ్యతిరేకించడం చూస్తున్నాం. ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి శారీరక సంబంధాలు అవసరం లేదు. పెళ్లి చూపుల్లోనే ఒకరినొకరు అర్థమ చేసుకోవడం లేదా కొంత సమయం తీసుకొని పరస్పరం అర్థం చేసుకోవడం మంచి పద్ధతిగా నమ్మాలి. భారతదేశంలో దుర్యోధన దుశ్శాసనులు, రావణాసురులకు స్థానం లేదు. మన సనాతన ధర్మమే మనకు సన్మార్గాన్ని చూపిస్తున్నది. సీతారాములు మనకు జీవన మార్గాన్ని బోధిస్తున్నారు. అన్నింటి కన్న శీలం ముఖ్యం అంటున్నది భారత నాగరికత. ప్రేమలు మూన్నాళ్ల ముచ్చట అవుతున్నది. డిజిటల్ యుగపు భారత యువతలో కూడా రోజు రోజుకు, ముఖ్యంగా మహానగరాల్లో ఈ పోకడలు పెరుగుతున్నాయని, సగానికి పైగా యువత వీటిని అంగీరి స్తున్నాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. భారత్లోని ముంబాయి మహానగరం వీటికి కేంద్రంగా నిలుస్తున్నది. ఈ సంబంధాలను ఎలాంటి రిజిస్ట్రేషన్ లేదా అనుమతులు అవసరం లేదని, విడిపోవు సందర్భాల్లో కూడా విడాకులు తీసుకోవడం లాంటి ప్రస్తావన ఉండదని తెలుసుకోవాలి. సహజీవనం చేసిన యువ జంటలు అధిక శాతం వరకు వివాహాలు కూడా చేసుకున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. భారత మహానగరాల్లో 50 శాతం వరకు యువత వివాదాస్పద నూతన రిలేషన్షిప్ బాటన నడుస్తున్నారని తెలుస్తున్నది. ప్రేమ వివాహాలు అన్ని కొనసాగడం లేదని, పెద్దలు కుదుర్చిన వివాహాలు కూడా విడాకుల వరకు వస్తున్నాయని గమనించి, భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ, పెళ్లంటే ఒక జంట మాత్రమే ఒక్కటి కావడం కాదని, రెండు కుటుంబాల కలయికగా వివాహాన్ని చూస్తున్న పౌర సమాజంలో జీవిస్తున్నామని తెలుసుకుంటూ నేటి యువత పాశ్చాత్య పోకడలను గుడ్డిగా అనుకరించకుండా తమ జీవితాలకు పెళ్లితో చక్కటి పరిష్కారం వెతుక్కొని శాంతియుత కుటుంబ నిర్మాణం జరుపుకుంటారని కోరుకుందాం. ప్రేమించిన వ్యక్తిని నేరుగా వివాహం చేసుకోవడం ఉత్తమమని, సహజీవన సంసారాలు సదా చక్కటి పరిష్కారం కాదని తెలుసుకుందాం. నేటి యువత సీతారాములను ఆదర్శ జంటగా తీసుకోవాలని, అందమైన జీవిత భాగస్వామికి అందరి సమక్షంలో మూడు ముళ్ల వేసి, నూతన జంట పెద్దల దీవెనలు పొందాలని ఆశిద్దాం.

## మూడో రోజూ సూచీలకు నష్టాలే!

### సెన్సెక్స్ 197, నిఫ్టీ 43 పాయింట్లు చొప్పున నష్టం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్, ఐటీసీ, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ వంటి షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. అందరూ ఊహించినట్లుగా వృద్ధికి ఊతం ఇచ్చేందుకు ఆర్బీఐ రెపోరేటును 25 బేసిస్ పాయింట్లను తగ్గించినప్పటికీ.. తటస్థ వైఖరిని కొనసాగించడం, బ్యాంకుల్లో లిక్విడిటీని పెంచేందుకు ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం సెంటిమెంట్ను దెబ్బతీసింది. దీంతో వరుసగా మూడో రోజూ సూచీలు నష్టాల్లో కొనసాగాయి. నిఫ్టీ 23,600 దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 78,119.60 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,058.16) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఆరంభం నుంచి ఒడుదొడుకులు ఎదుర్కొంటూ వచ్చింది. ఇంట్రాడేలో 77,475.74 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 197.97 పాయింట్ల నష్టంతో 77,860.19 వద్ద ముగిసింది. నిఫ్టీ 43.40 పాయింట్ల నష్టంతో 23,559.95 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 15 పైసలు బలపడి 87.42 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఐటీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అదానీ పోర్ట్స్, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. టాటా స్టీల్, భారతీ ఎయిర్టెల్, జొమాటో, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభపడ్డాయి. బంగారం ఔన్సు 2,888 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### జెఈఈ అడ్వాన్స్డ్ 2024లో
## అల్లెన్ విద్యార్థులు టాపర్లు



హైదరాబాద్. దేశంలోని ప్రముఖ టెస్ట్ ప్రిపరేషన్ కంపెనీలలో ఒకటైన అలెన్ కెరీర్ ఇన్స్టిట్యూట్, ఇక్కడ హైదరాబాద్లోని జెఎన్టియుఆడిటోరియంలో జెఈఈ అడ్వాన్స్డ టాపర్స్ - టాపర్స్ టాక్ని నిర్వహించింది. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో అల్లెన్ నుండి టాపర్లు తమ విజయ మంత్రం మరియు తయారీ వ్యూహాన్ని పంచుకున్నారు.
వేద్ లహోటి, ఏఐఆర్ -1, రిథమ్ కేడియా, ఏఐఆర్ -4 రాజ్దీప్ మిశ్రా, ఏఐఆర్ -6, సాగర్ వెంకటేష్, ఏఐఆర్ 30 మరియు విదీప్, ఏఐఆర్ 36, మరియు అన్షుల్ గోయల్, ఏఐఆర్ 37తో సహా అల్లెన్నుండి అడ్వాన్స్డ 2024 టాపర్ల అనుభవాన్ని మరియు ఆలోచనలను పంచుకున్నారు. అల్లెన కెరీర్ ఇన్స్టిట్యూట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పంకజ్ బిర్లా సర్ మరియు అల్లెన్ కెరీర్ ఇన్స్టిట్యూట్ వైస్ ప్రెసిడెంట్ మరియు జోనల్ హెడ్ మహేష్ యాదవ్ సర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇక ఐ ఫోన్లో ట్రూకాలర్




బెంగళూరు - ప్రముఖ గ్లోబల్ కమ్యూనికేషన్ ప్లాట్ఫారమ్ ట్రూకాలర్ ఐ ఫోన్ కోసం అతిపెద్ద అప్డేట్ను ప్రకటించింది. కొత్త అప్డేట్ ఇప్పుడు ట్రూకాలర్ స్పామ్ మరియు స్కామ్ బ్లాకింగ్ సామర్థ్యాలను ప్రతిచోటాఐ ఫోన్ వినియోగదారులకు అందిస్తుంది! ఇది ఇప్పుడు అన్ని రకాల కాల్లను దాని ఆండ్రాయిడ్ కౌంటర్పార్ట్తో సమానంగా గుర్తించే సామర్థ్యాన్ని కలిగి ఉంది.ఇది ఆపిల్ లైవ్ కాలర్ ఐడి లుక్అప్ ఫ్రేమ్వర్క్ ద్వారా సాధ్యమైంది, ప్రత్యేకించి ట్రూకాలర్ ప్ల కోసం లైవ్ కాలర్ని ఐడి గోప్యతను కాపాడే విధంగా అందించడానికి అభివృద్ధి చేయబడింది. ఈ ఏపిఐ అత్యాధునిక హోమోమోర్ఫిక్ ఎన్క్రిప్షన్ని ఉపయోగిస్తుంది మరియు కాలర్ ఐడి కోసం దీన్ని స్కేల్లో అమలు చేయడంలో ప్రపంచంలోనే మొదటిది ట్రూకాలర్.


## సైబర్ సెక్యూరిటీపై ఫెడెక్స్ అవగాహన

ముంబై, భారత్: భారత దేశంలో పెరుగుతున్న కొరియర్ మోసాలకు ప్రతిస్పందనగా, ప్రపంచంలోనే అతి పెద్ద ఎక్స్ప్రెస్ రవాణా సంస్థ అయిన ఫెడరల్ ఎక్స్ప్రెస్ కార్పొరేషన్ (ఫెడెక్స్) స్థానిక పోలీసు విభాగాలు, సైబర్ సెక్యూరిటీ సెల్లు, యునైటెడ్ వే ముంబైతో కలిసి దేశవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. 2024లో, భారత్లో సైబర్ మోసాల కారణంగా రూ.1.7 బిలియన్లకు పైగా నష్టం సంభవించింది. సైబర్ క్రైమ్ పెరుగుతున్న ఈ పరిస్థితిలో, అవగాహన కలిగి ఉండడం అత్యుత్తమ రక్షణ మార్గం అని ఫెడెక్స్ మెయిసా మార్కెటింగ్, కస్టమర్ ఎక్స్పీరియన్స్ ఎయిర్ నెట్వర్క్ వైస్ ప్రెసిడెంట్ నితిన్ నవనీత్ టాటీవాలా తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా, మన సమాజాన్ని సైబర్ మోసాల నుండి రక్షించేందుకు అవసరమైన జ్ఞానం మరియు సాధనాలను అందించడమే మా లక్ష్యం. అన్నారు.

### టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ స్మార్ట్ పెన్షన్ సెక్యూర్ ప్లాన్

ముంబై : భారతదేశ శ్రామిక శక్తి సాంప్రదాయ పదవీ విరమణ ప్రణాళికకు మించిన పరిష్కారాల కోసం వెతుకుతోంది ఫైనాన్షియల్ ఇండిపెండెన్స్ రిటైర్ ఎర్లీ) తరం అయినా, ఆశావహ వ్యవస్థాపకులు అయినా లేదా కెరీర్ మార్పులను కోరుకుంటున్న వ్యక్తులు అయినా, పదవీ విరమణ ప్రణాళికదారులు బలమైన పదవీ విరమణ కార్పస్ను పొందేందుకు తెలివైన మార్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి, టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ (టాటా ఏఐఏ) స్మార్ట్ పెన్షన్ సెక్యూర్ ప్లాన్ను ప్రారంభించింది, ఇది నేటి పదవీ విరమణ అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన వినూత్న యూనిట్-లింక్డ్ పెన్షన్ ప్లాన్ . ఈ పథకం ఆర్థిక భద్రత మరియు స్వాతంత్ర్యం కోరుకునే డిజిటల్ ప్రేమికులు మరియు ఆధునిక నిపుణుల ఆకాంక్షలను తీరుస్తుంది. ఈ ఆవిష్కరణ గురించి టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రెసిడెంట్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ జీలాని బాషా మాట్లాడుతూ, మిలీనియల్స్ మరియు ఫైర్ ఆశావహులు ముందస్తు పదవీ విరమణ మరియు గరిష్ట సంపద సృష్టికి ప్రాధాన్యతనిస్తూ నూతన యుగ ఆర్థిక ప్రణాళిక కోసం ఆకాంక్షిస్తున్నారు. టాటా ఏఐఏ వెబ్సైట్ మరియు పాలసీబజార్, టాటా న్యూ మరియు ఫోన్పే వంటి ప్రముఖ ప్లాట్ఫామ్లలో లభించే టాటా ఏఐఏ స్మార్ట్ పెన్షన్ సెక్యూర్ ప్లాన్, తమ ఆర్థిక భవిష్యత్తును సులభంగా నియంత్రించుకోవడానికి వినియోగదారులకు వీలు కల్పిస్తుంది.. అని అన్నారు.

### రోల్స్ రాయిస్తో త్రివేణి ఇంజినీరింగ్ ఇంక్ ఎంఓయూ



రోల్స్ రాయిస్ మెరైన్ నార్త్ అమెరికా ఇంక్. మరియు త్రివేణి ఇంజినీరింగ్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ భారతదేశంలోని వినియోగదారుల కోసం 4 మెగా వాట్స్ మెరైన్ గ్యాస్ టర్బైన్ జనరేటర్ల కార్యక్రమాలపై సహకరించడానికి అవకాశాలను అన్వేషించడానికి అవగాహన ఒప్పందం పై సంతకం చేశాయి. ఇందులో మెరైన్ గ్యాస్ టర్బైన్ జనరేటర్ల ల రూపకల్పన, అభివృద్ధి మరియు తయారీ, అలాగే సమగ్ర విక్రయాలు మరియు మద్దతు కార్యకలాపాలు వంటి అనేక కీలక రంగాలు ఉంటాయి. రోల్స్ రాయిస్ డిఫెన్స్ యుఎస్ బిజినెస్ డెవలప్మెంట్ మరియు ఫ్యూచర్ ప్రోగ్రామ్ల ఈవిపి జాన్ షేడ్ మాట్లాడుతూ యుఎస్. నేవీ డిడిజి -51 డిస్ట్రాయర్తో సహా ప్రపంచంలోని అత్యంత అధునాతన నౌకాదళ ప్లాట్ఫారమ్లను శక్తివంతం చేయడంలో రోల్స్ రాయిస్ నిరూపితమైన ట్రాక్ రికార్డ్ను కలిగి ఉంది. రోల్స్ రాయిస్కు భారతదేశం కీలకమైన వ్యూహాత్మక వృద్ధి మార్కెట్ మరియు మా పరిశ్రమ-ప్రముఖ సముద్ర గ్యాస్ టర్బైన్ జనరేటర్లు భారత నౌకాదళం యొక్క భవిష్యత్తు నౌకాదళాన్ని శక్తివంతం చేయడానికి ఆదర్శవంతమైన ఎంపిక అని మేము విశ్వసిస్తున్నామన్నారు.

### సీనియర్ సిటిజన్ల కోసం ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ ప్రత్యేక ప్యాకేజీ

ముంబై సమాజంలోని వయోధికుల వినూత్న ఆర్థిక అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన ప్రత్యేకమైన బ్యాంకింగ్ ఉత్పత్తులు మరియు సేవలను ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ ఆవిష్కరించింది.ఈ ఆఫర్లలో సీనియర్ సిటిజన్ సేవింగ్స్ ఖాతా మరియు సీనియర్ సిటిజన్ ఫిక్స్డ డిపాజిట్లు ఉన్నాయి. ఈ ముఖ్యమైన కస్టమర్ విభాగానికి ఉన్నతమైన, సురక్షితమైన మరియు అనుకూలీకరించిన ఆర్థిక పరిష్కారాలను అందించడానికి బ్యాంక్ నిబద్ధతను ఇది పునరుద్ఘాటిస్తుంది.ఈ కార్యక్రమం కింద, బ్యాంక్ తమ మొబైల్ బ్యాంకింగ్ యాప్లో 'సీనియర్ సిటిజన్ స్పెషల్స్' అనే ప్రత్యేక ఫీచర్ను ప్రవేశపెట్టింది. ఈ ఫీచర్ సీనియర్ సిటిజన్లకు ఈ దిగువ ప్రయోజనాలను అందిస్తుంది.సీనియర్ సిటిజన్ల కోసం బ్యాంక్ ఆఫర్లపై రిటైల్ లయబిలిటీస్ బ్రాంచ్ బ్యాంకింగ్ కంట్రీ హెడ్ - చిన్మయ్ ధోబ్లే మాట్లాడుతూ, మేము మా సీనియర్ సిటిజన్లను ప్రత్యేకంగా పరిగణించాలనుకుంటున్నాము.

## ఎజాక్స్ ఇంజినీరింగ్ లిమిటెడ్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్





ఎజాక్స్ ఇంజినీరింగ్ లిమిటెడ్ సంస్థ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) 2025 ఫిబ్రవరి 10 (సోమవారం) ప్రారంభమై ఫిబ్రవరి 12న (బుధవారం) ముగియనుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు బిడ్డింగ్ తేదీ 2025 ఫిబ్రవరి 7గా (శుక్రవారం) ఉంటుంది. ఇందుకోసం ఒక్కో షేరు ధర శ్రేణి రూ. 599 నుంచి రూ. 629గా ఉంటుంది. కనీసం 23 ఈక్విటీ షేర్లకు, ఆ తర్వాత 23 గుణిజాల్లో బిడ్లు దాఖలు చేయొచ్చు. ఒక్కో షేరు ముఖవిలువ రూ. 1గా ఉంటుంది. ఎంప్లాయీ రిజర్వేషన్ పోర్షన్ కింద దరఖాస్తు చేసుకునే అర్హత గల ఉద్యోగులకు తగు నిష్పత్తిలో షేర్లు కేటాయించబడతాయి.ఐపీవోలో భాగంగా 2,01,80,446 వరకు షేర్లు ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో విక్రయించబడనున్నాయి. కృష్ణస్వామి విజయ్ 17,16,102 వరకు షేర్లను, కల్యాణి విజయ్ 17,16,102 వరకు షేర్లను, జేకబ్ జితెన్ జాన్ 22,88,136 వరకు షేర్లను, జేకబ్ హాన్సెన్ ఫ్యామిలీ ట్రస్ట్ 55,93,221 వరకు షేర్లను, సూసీ జాన్ 14,30,085 వరకు షేర్లను, కేదారా క్యాపిటల్ ఫండ్ ఎల్ఎల్పీ 74,36,800 వరకు షేర్లను విక్రయించనున్నారు.




## హైదరాబాద్లో బిగ్ బౌల్ ,క్లౌడ్ కిచెన్

హైదరాబాద్ : రుచికరమైన భారతీయ మరియు చైనీస్ బౌల్స్కు ఆకర్షణీయమైన గమ్యస్థానం అయిన బిగ్ బౌల్, హైదరాబాద్లోని అత్తాపూర్లో తమ 200వ క్లౌడ్ కిచెన్ క్యూబ్ మాల్ను ప్రారంభించినట్లు వెల్లడించింది. లెనెక్సిస్ ఫుడ్వర్క్స్లో భాగమైన ఈ మైలురాయి, క్లౌడ్ కిచెన్ పరిశ్రమలో దాని వేగవంతమైన విస్తరణను వెల్లడిస్తూ భారతీయ మరియు చైనీస్ బౌల్ రంగంలో బిగ్ బౌల్ నాయకత్వాన్ని బలపరుస్తుంది. విస్తృత శ్రేణి అనుకూలీకరించదగిన భారతీయ మరియు చైనీస్ బౌల్స్కు ప్రసిద్ధి చెందిన బిగ్ బౌల్, రుచికరమైన, అనుకూలమైన భోజన ఎంపికలను కోరుకునే ఆధునిక వినియోగదారుల అవసరాలను తీరుస్తుంది. 35 నగరాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తుండటంతో, బ్రాండ్ రాబోయే మూడు సంవత్సరాల్లో 500 వంటశాలలకు విస్తరించడం ద్వారా నెట్వర్క్ను రెట్టింపు చేయాలని యోచిస్తోంది, సౌకర్యవంతమైన, రుచికరమైన భోజన ఎంపికల కోసం పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లో విస్తరించడంపై ఎక్కువగా దృష్టి సారించింది.
లెనెక్సిస్ ఫుడ్వర్క్స్ వ్యవస్థాపకుడు డైరెక్టర్ ఆయుష్ మధుసూదన్ అగర్వాల్ మాట్లాడుతూ , 200వ క్లౌడ్ కిచెన్ మార్కును చేరుకోవడం మాకు గర్వకారణం మరియు భారతదేశం అంతటా అధిక-నాణ్యత, రుచికరమైన బౌల్స్ను అందుబాటులోకి తీసుకురావాలనే మా నిబద్ధతకు నిదర్శనం. ఒకే వంటగది నుండి బౌల్ ఆధారిత లో కేటగిరీ లీడర్గా ఎదగడానికి చేసిన మా ప్రయాణం అద్భుతమైనది, మరియు ఇది ప్రారంభం మాత్రమే. దూకుడుగా విస్తరించే ప్రణాళికతో, సౌకర్యవంతమైన, రుచికరమైన మరియు అనుకూలీ కరించదగిన భోజనాల కోసం పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి బిగ్ బౌల్స్ను మరిన్ని నగరాలకు తీసుకు రావాలని మేము నిశ్చయించుకున్నాము అని అన్నారు.

## అమెజాన్ కొత్త పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు




అమెజాన్ ఈరోజు భారతదేశంలో మూడు కొత్త పవన ప్రాజెక్టులలో పెట్టుబడులు పెట్టినట్లు ప్రకటించింది, తమ కార్యకలాపాలలో వినియోగించే విద్యుత్తును పునరుత్పాదక శక్తితో సరిపోల్చడానికి మరియు దాని వాతావరణ ప్రతిజ్ఞ లక్ష్యాల దిశగా పురోగతిని సాధించడానికి కంపెనీ యొక్క విస్తృత నిబద్ధతను ఇది నొక్కి చెబుతుంది.
భారతదేశ వ్యాప్తంగా , అమెజాన్ ఇప్పుడు మొత్తం 53 సౌర మరియు పవన ప్రాజెక్టులను ప్రారంభించింది, ఇవి సమిష్టిగా దేశంలో 4 మిలియన్ మెగావాట్ గంటల కంటే ఎక్కువ నూతన కార్బన్ రహిత శక్తిని అందిస్తాయి, 1.3 మిలియన్లకు పైగా భారతీయ గృహాలలో వినియోగించే విద్యుత్కు సమానమైన శక్తిని అందించడానికి తగినంత శక్తి సామర్థ్యాన్ని అందిస్థాయి. ఈ ప్రాజెక్టులలో దేశవ్యాప్తంగా 9 యుటిలిటీ-స్కేల్ సౌర మరియు పవన విద్యుత్ కేంద్రాలు, అలాగే అమెజాన్ కార్యకలాపాలను నిర్వహించే 44 స్థానిక భవనాలపై ఆన్సైట్ సోలార్ శ్రేణులు ఉన్నాయి.
విద్యుత్ మరియు నూతన మరియు పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద యెస్సో నాయక్ మాట్లాడుతూ, భారతదేశం యొక్క పునరుత్పాదక ఇంధన పరివర్తనకు అమెజాన్ యొక్క నిరంతర నిబద్ధతను నేను స్వాగతిస్తున్నాను.
మన పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను సాధించడానికి మరియు ఇంధన భద్రతను నిర్ధారించడానికి పవన మరియు సౌర ప్రాజెక్టులలో పెట్టుబడులు చాలా ముఖ్యమైనవి. ఈ ప్రాజెక్టులు పరిశుభ్రమైన వాతావరణానికి దోహదం చేయడమే కాకుండా, ఉపాధిని సృష్టిస్తాయి మరియు స్థానిక సమాజాలలో ఆర్థిక వృద్ధిని పెంపొందిస్తాయి. అటువంటి కార్యక్రమాలకు మద్దతు ఇచ్చేందుకు భారత ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇతర ప్రపంచ సంస్థలు మన గ్రీన్ ఎనర్జీ భవిష్యత్తులో పెట్టుబడి పెట్టాలని నేను ప్రోత్సహిస్తున్నాను అని అన్నారు.

## హోమ్ జోన్ రబ్బర్ సొల్యూషన్స్ ఫైల్స్ డిఆర్హెచ్పి

హైదరాబాద్ : రబ్బరు పరిశ్రమకు సేవలందిస్తున్న సర్క్యులర్ ఎకానమీ ఒకటైన హోమ్ జోన్ రబ్బర్ సొల్యూషన్స్ లిమిటెడ్ బిఎస్ఈ ఎంస్ఎంఈ తో తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ని దాఖలు చేస్తున్నట్లు ప్రకటించింది. సంస్థ యొక్క ప్రారంభ పబ్లిక్ ఆఫర్లో 99,03,846 ఈక్విటీ షేర్ల తాజా జారీ మరియు ఛ2 ముఖ విలువతో ఒక్కొక్కటి 9,93,590 వరకు అమ్మకానికి ఆఫర్ ఉన్నాయి. ఆఫర్ ఫర్ సేల్ ప్రమోటర్ జితేంద్ర రమేష్ అగర్వాల్ ద్వారా అందించబడింది. హారిజన్ మేనేజ్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఇష్యూకు ఏకైక బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్, మరియు మాషిట్లా సెక్యూరిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ రిజిస్ట్రార్. పాల్గొన్నారు.
ముంబై ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న సంస్థ రబ్బరు పరిశ్రమకు సేవలందించే వృత్తాకార ఆర్థిక వ్యవస్థలో ఉంది మరియు దాని కోసం ని రూపొందించడంలో సులభతరం చేస్తుంది. కంపెనీ 5, 8 10 మెష్ పరిమాణంలో చిన్న రబ్బరు గ్రాన్యూల్స్ మరియు 20 మెష్ పరిమాణంలో చక్కటి రబ్బరును తయారు చేస్తుంది. హోమ్ జోన్ రీసైక్లింగ్ ద్వారా విలువైన సహజ వనరులను ఆదా చేయడంపై దృష్టి పెడుతుంది మరియు రీసైకిల్ చేయబడిన రబ్బరు ఉత్పత్తులను ఉపయోగించడం ద్వారా దాని కస్టమర్లు వారి సర్క్యులారిటీ ఆకాంక్షలను నెరవేర్చుకోవడంలో సహాయ పడుతుంది. కంపెనీ టైర్ మరియు ట్యూబ్ తయారీ దారుల నుండి ఆటోమొబైల్ విడిభాగాల తయారీ దారులు మరియు కన్వేయర్ బెల్ట్ తయారీదారుల వరకు విభిన్నమైన కస్టమర్ బేస్ను అందిస్తుంది.

## కమ్మిన్స్ ఇండియా లిమిటెడ్ మూడో త్రైమాసిక ఫలితాలు




పూణే, : కమ్మిన్స్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డ్, డిసెంబర్ 31, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు కాలవ్యవధిలో ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను సమీక్షించి, ఆమోదించింది. త్రైమాసికంలో మొత్తం అమ్మకాలు రూ 3,041 కోట్లు. గత ఏడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 22% ఎక్కువ మరియు అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే 24% ఎక్కువ. దేశీయ విక్రయాలు రూ 2,577 కోట్లు. గత ఏడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 18% ఎక్కువ మరియు అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే 28% ఎక్కువ. ఎగుమతి అమ్మకాలు రూ 464 కోట్లకు. గత ఏడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 43% ఎక్కువ మరియు అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే 5% ఎక్కువ. పన్నుకు ముందు లాభం రూ ఛ 670 కోట్లు. గత ఏడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 11% ఎక్కువ మరియు అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే 13% ఎక్కువ. ఛ 514 కోట్ల పన్ను తర్వాత లాభం. గత ఏడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 13% ఎక్కువ మరియు అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే 14% ఎక్కువ. కమ్మిన్స్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్వేతా ఆర్య మాట్లాడుతూ: చాలా దేశాల్లో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతుండగా, ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఇప్పటికీ అనిశ్చితి నెలకొని ఉంది, ఇది మొత్తం మీద అణచివేతకు దారితీసింది. యుఎస్ విధానం రాబోయే సంవత్సరాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని భావిస్తున్నామన్నారు.



## శోభితం బ్రాండ్ అంబాసిడర్గా విద్యా బాలన్

డైరెక్ట్-టు-కన్స్యూమర్ అనే విధానం ద్వారా వినియోగదారులకు తమ అద్భుతమైన ఉత్పత్తులను అందిస్తూ ఫ్యాషన్ ప్రపంచంలో దూసుకుపోతున్న సంస్థ శోభితం. వస్త్ర పరిశ్రమలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న శోభితం బ్రాండ్ ఇప్పుడు స్టోర్ ని ఏర్పాటు చేసి కార్యకలాపాలు నిర్వహించేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా ఫిబ్రవరి 5, 2025న తన మొట్టమొదటి ఎక్స్ పీరియన్సల్ స్టోర్ ని గ్రాండ్ గా లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. తద్వారా వస్త్ర ప్రపంచంలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికింది శోభితం. ఈ ఈవెంట్ కు ప్రముఖ నటి, శోభితంకు బ్రాండ్ అంబాసిడర్ శ్రీమతి విద్యాబాలన్ హాజరయ్యారు. సినిమాల్లో రాణిస్తున్నా కూడా భారతీయ సంప్రదాయమైన చీర కట్టులో ఎక్కువగా కన్పిస్తూ, భారతీయ చేనేత వస్త్రాల గొప్పదనాన్ని చాటిచెప్తున్నారు ప్రముఖ నటి విద్యాబాలన్.
ఈ సందర్భంగా శోభితం సహ వ్యవస్థాపకురాలు అపర్ణా త్యాగరాజన్ గారు మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ... విజయవంతమైన ఆన్లైన్ ప్లాట్ఫామ్ నుండి భౌతిక ఉనికికి మారుతున్న శోభితంకు మా మొదటి రిటైల్ స్టోర్ ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది. ఈ విస్తరణ మా ప్రియమైన కస్టమర్లు మరియు ఎత్నిక్ దుస్తులను ఇష్టపడే వారు మా బ్రాండ్లో పూర్తిగా మునిగిపోవడానికి, మా ప్రయాణాన్ని తెలుసుకోవడానికి, మన దేశ కాలాతీత వారసత్వం యొక్క నైతికతను రూపొందించే ఉత్పత్తుల తయారీ గురించి తెలుసుకోవడానికి వీలు కల్పిస్తుంది. మేము నిజంగా చాలా ఉత్సాహంగా ఉన్నాము. బెంగళూరు మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు ఇదే మా ఆహ్వానం. మీరంతా శోబితం కు రావాలని మేము స్వాగతిస్తున్నాము. ఇక్కడ ప్రతి చీర ఒక కథను చెబుతుంది. సంక్లిష్టమైన డిజైన్ పనితో నిండిన మా వస్త్ర వారసత్వం యొక్క కాలాతీతతను హైలైట్ చేస్తుంది అని అన్నారు ఆమె.

## న్యూరోబియాన్ సబ్సే బడా బి ప్రచారం




ముంబై, : దాదాపు సగం మంది భారతీయ పెద్దలు జలదరింపు, తిమ్మిరి మరియు బలహీనత వంటి విటమిన్-బి లోపం యొక్క లక్షణాలతో బాధపడుతున్నారు. ఇది పేలవమైన నరాల ఆరోగ్యం కారణంగా సంభవించవచ్చు, ఈ పరిస్థితిని పెరిఫెరల్ న్యూరోపతి అని పిలుస్తారు. ముఖ్యంగా, ఈ సూక్ష్మ లక్షణాలు తరచుగా గుర్తించబడవు, ఫలితంగా మిలియన్ల మంది నరాల దెబ్బతినే అవకాశం ఉంది. అడ్రస్ చేయకుండా వదిలేస్తే, విటమిన్-బి లోపం తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది, రోజువారీ జీవితం, శారీరక సామర్థ్యాలు మరియు నిద్ర నాణ్యతను గణనీయంగా ప్రభావితం చేస్తుంది, చివరికి నరాల దెబ్బతినడం మరియు చలనశీలత బలహీనపడుతుంది.
ఆరోగ్యకరమైన నరాలను నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో, భారతదేశం యొక్క 1 నరాల సంరక్షణ బ్రాండ్ అయిన న్యూరోబియాన్ తన కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది - సబ్సే బడా బి. ఈ ప్రచారం విటమిన్ బి యొక్క ప్రయోజనాలు మరియు నరాల నష్టం యొక్క ప్రారంభ లక్షణాల చుట్టూ ఉన్న జ్ఞాన అంతరాన్ని తగ్గించడానికి కొనసాగుతున్న ప్రయత్నాలకు ఒక అడుగు ముందుకు వేసింది. దిగ్గజ నటుడు, మిస్టర్ అమితాబ్ బచ్చన్ను 'బిగ్-బి' అని ముద్దుగా పిలుస్తారు, ఈ ప్రచారం న్యూరోబియన్ యొక్క విటమిన్-బి యొక్క 3 బలాన్ని సాధారణ విటమిన్-బి టాబ్లెట్లకు వ్యతిరేకంగా హైలైట్ చేస్తుంది.
హెల్త్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మిలింద్ థాట్ మాట్లాడుతూ, భారతదేశంలో, చాలా మంది వ్యక్తులు నరాల సంబంధిత అసౌకర్యాలను మరియు దాని సంబంధిత లక్షణాలైన జలదరింపు, తిమ్మిరి మరియు బలహీనతలను భరించలేనంత వరకు ఆలస్యం చేస్తారు. ఇది లెక్కలేనన్ని సందర్భాలలో విటమిన్ బి లోపం-లింక్డ్ పెరిఫెరల్ న్యూరోపతికి దారి తీస్తుంది, ఇది రోగనిర్ధారణ చేయబడదు మరియు చికిత్స చేయబడదన్నారు.

## అమెజాన్ ఇన్లో వాలెంటైన్స్ డే స్టోర్




బెంగళూరు , 2025: అమెజాన్.ఇన్లో ప్రత్యేకంగా క్యూరేటెడ్ వాలెంటైన్స్ డే స్టోర్తో ప్రేమను అన్ని రూపాల్లో జరుపుకోండి. విభిన్నమైన తాజా పువ్వుల కలగలువు నుండి టైంలెస్ చాక్లెట్లు, స్టైలిష్ యాక్సెసరీలు, విలాసవంతమైన ట్రీట్లు మరియు ప్రత్యేక క్షణాలను స్మరించుకోవడానికి హృదయపూర్వకమైన జ్ఞాపకాల వరకు విస్తృత ఎంపికలు ఉన్నాయి. ఇవన్నీ మీ ప్రియమైనవారి డోర్ స్టెప్కు పంపిణీ చేయబడతాయి.

### 12న హెక్సావేర్ టెక్నాలజీస్ లిమిటెడ్
## ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్

హెక్సావేర్ టెక్నాలజీస్ లిమిటెడ్ షేర్లకు సంబంధించి ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ 2025 ఫిబ్రవరి 12న (బుధవారం) ప్రారంభమై 2025 ఫిబ్రవరి 14న (శుక్రవారం) ముగుస్తుంది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ 2025 ఫిబ్రవరి 11గా (మంగళవారం) ఉంటుంది. ఒక్కో షేరు ధర శ్రేణి రూ. 674 నుంచి రూ. 708గా ఉంటుంది. కనీసం 21 ఈక్విటీ షేర్లకు, ఆ తర్వాత 21 షేర్ల గుణిజాల్లో దరఖాస్తు చేయొచ్చు. ఐపీవోలో భాగంగా ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రమోటర్ సెల్లింగ్ షేర్హోల్డరు సీఏ మ్యాగ్నం హోల్డింగ్స్ రూ. 8,750 కోట్ల వరకు విలువ చేసే షేర్లను విక్రయించనుంది. కంపెనీ షేర్లు బీఎస్ఈ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియాలో (ఎన్ఎస్ఈ) లిస్ట్ చేయబడతాయి.
కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ లిమిటెడ్, సిటీగ్రూప్, గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, జేపీ మోర్గాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హెచ్ఎస్బీసీ సెక్యూరిటీస్ అండ్ క్యాపిటల్ మార్కెట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్ (గతంలో ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్) ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

### తృతీయ త్రైమాసికంలో ఎన్ఎండిసి నికర లాభం రూ. 1944 కోట్లు



హైదరాబాద్ : భారతదేశవు అతిపెద్ద ఇనుప ఖనిజం ఉత్పత్తిదారు,ఎన్ఎండిసి తృతీయ త్రైమాసికం ఆర్థిక పనితీరును నివేదించింది. నికర లాభం మరియు రాబడిలో గణనీయమైన పెరుగుదలతో కొత్త మైలురాళ్లను నెలకొల్పడం. కంపెనీ లాభం తర్వాత పన్ను 30% పెరిగి రూ. 1,944 కోట్లు, రూ. గత ఏడాది ఇదే త్రైమాసికంలో రూ. 1,492 కోట్లు రాగా, ఆదాయం రూ. 6,531 కోట్లతో పోలిస్తే రూ. గతేడాది రూ.5,410 కోట్లు. తొమ్మిది నెలల కంపెనీ నికర లాభం 25% పెరిగి రూ. 5,196 కోట్లకు చేరుకోగా, టర్నోవర్ 13 శాతం పెరిగి రూ. పిసిఎల్వై కంటే 16,715 కోట్లు. ఎన్ఎండిసి ఆదనవు బాద్యతల సిఎండి అమితవ ముఖర్జీ మాట్లాడుతూ , భారతదేశంలో ఇనుప ఖనిజం మరియు ఉక్కు కోసం డిమాండ్ వేగంగా పెరుగుతోంది మరియు ఎన్ఎండిసి దేశం దజిడిపి వృద్ధికి తోడ్పడేందుకు మంచి స్థానంలో ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, ఎన్ఎండిసి ఫలితాలు సీక్వెన్షియల్ ప్రాతిపదికన సానుకూలంగా ఉన్నాయి, తదుపరి త్రైమాసికంలో వృద్ధి పథాన్ని బలోపేతం చేస్తాయి మరియు ఈ సంవత్సరం భౌతిక మరియు ఆర్థిక పనితీరులో కొత్త రికార్డులను బద్దలు కొట్టేలా ఉన్నాయన్నారు.

### హైదరాబాద్లో ప్రియా లివింగ్ ఆవిష్కారం




(హైదరాబాద్ సిలికాన్ వ్యాలీ ఆంత్రప్రెన్యూయర్ అరుణ్ పాల్ స్థాపించిన ప్రియా లివింగ్ భారతదేశంలో అడుగుపెట్టింది. వృద్ధాప్యం కోసం ధైర్యంతో కూడిన కొత్త దృక్పథాన్ని తీసుకువస్తోం ది - ఇక్కడ వృద్ధాప్యం తిరోగమన సమయం కాదు, అన్వేషణ, ఆనందం, లక్ష్యం నెరవేర్చుకునే సమయం. హైదరాబాద్లో ఆవిష్కరించబడిన ప్రియా లివింగ్ డైనమిక్ కమ్యూనిటీలు రాబోయే కాలాన్ని అవకాశం, అను సంధానం, జీవితకాల వృద్ధి దశగా మారుస్తాయి. ప్రియా లివింగ్ వ్యవస్థాపకులు అరుణ్ పాల్గా మాట్లాడుతూ, ఇది నా తల్లిదండ్రుల గురించి మాత్రమే కాదు, దశాబ్దాల క్రితం భారతదేశాన్ని విడిచిపెట్టి, దానిని వారి హృదయాలలో పెనవేసుకున్న లక్షలాది మంది 'ఆంటీలు మరియు అంకుల్స్' గురించి. వారి త్యాగాలు, పరిస్థితులను తట్టుకునే శక్తి, మాతృభూమి పట్ల వారికి గల శాశ్వతమైన ప్రేమ నన్ను ప్రియా లివింగ్ను సృష్టించడానికి ప్రేరేపించాయి ఇది వారు శారీరకంగా మాత్రమే కాకుండా, భావోద్వేగపరంగా కూడా తిరిగి రాగల ప్రదేశం. వారు జీవించాలనుకునే విధంగా రూపొందించబడిన జీవనశైలితో వారిని స్వాగతించే ఇల్లు అని అన్నారు.

## మేబెల్లైన్ న్యూయార్క్ 2-ఇన్-1




మీ కొత్త గ్లో-టు ఎసెన్షియల్ను తీర్చడానికి సిద్ధంగా ఉండండి: మేబెల్లైన్ న్యూయార్క్ యొక్క సన్కిస్సర్ హైలైటర్ బ్లష్. ఈ వినూత్న 2-ఇన్-1 అద్భుతం హైలైటర్ యొక్క ప్రకాశాన్ని మరియు బ్లష్ యొక్క వెచ్చదనాన్ని కలిపిస్తుంది, ఇది మల్టీ టాస్కింగ్ను సులభంగా చేయడానికి రూపొందించబడింది. 12 గంటల వరకు ఉండే బంగారు, లోపలి నుండి వెలిగే మెరుపును అందించే సామర్థ్యంతో, సన్కిస్సర్ మీ పగలు (లేదా రాత్రి) మిమ్మల్ని ఎక్కడికి తీసుకెళ్లినా, ప్రకాశవంతమైన లుక్కు అంతిమ సహచరుడు. ఒక్క స్వైప్ చేస్తే, మీరు మెరుస్తూ ఉంటారు.ప్రయాణంలో మెరుపు కోసం రూపొందించబడిన సన్కిస్సర్, అతి తక్కువ శ్రమతో అద్భుతమైన వెచ్చని ప్రకాశాన్ని అందిస్తుంది. దీని ఫ్లష్ డాట్ అప్లికేటర్ ఖచ్చితమైన అప్లికేషన్ మరియు దోషరహిత ముగింపును నిర్ధారిస్తుంది, అయితే కాంతిని ప్రతిబింబించే ముత్యాలతో నింపబడిన మెల్ట్-టు-స్కిన్ పిగ్మెంట్లు, రోజంతా ప్రకాశించే ప్రభావం కోసం సజావుగా మిళితం అవుతాయి. విటమిన్ తో సమృద్ధిగా ఉన్న సన్కిస్సర్, తేలికైన, హైడ్రేటింగ్ అనుభూతిని అందిస్తుంది, ఇది తేమను అందించే సౌకర్యాన్ని అందిస్తుంది. విలాసవంతమైన-ప్రేరేపిత ప్యాకేజింగ్లో ఉంచబడింది, ఇది ప్రభావవంతంగా ఉన్నంత సొగసైనది మరియు ఆచరణాత్మకమైనది.మీ వ్యానిటీ మరియు మీ బ్యాగ్ రెండింటికీ సరైనది.

# రెపో రేటును తగ్గించిన ఆర్బీఐ




న్యూఢిల్లీ: ఎప్పుడో కరోనా టైమ్లో, 2020లో ఆర్బీఐ 40 బేసిక్ పాయింట్లు తగ్గించింది. ఆ తర్వాత ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం వున్యమా అని వడ్డీ రేట్లు పెరగడం ప్రారంభమైంది. అప్పటి నుంచి పెంచడే తప్ప ఏనాడూ తగ్గించింది లేదు. ఇక 2023 మే నుంచి మాత్రం ఆర్బీఐ రెపో రేటులో ఎలాంటి మార్పులేకుండా 6.50 దగ్గరే ఉంచేసింది. మొత్తంగా చూస్తే ఐదేళ్ల తర్వాత ఓ గుడ్న్యూస్ ఇది. 25 బేసిక్ పాయింట్లు అంటే పావలా మందం వడ్డీ తగ్గించింది అన్నమాట.. దీంతో గుడ్ న్యూస్ చెప్పినట్లయింది.. తాజాగా రెపోరేట్లో 25 బేసిక్ పాయింట్లు తగ్గింపుతో ప్రోత్సాహం అందించినట్లయింది.. దాదావు ఐదేళ్ల తర్వాత తొలిసారి 25 పాయింట్లు ఆర్బీఐ తగ్గించడంతో.. వడ్డీ రేట్ల నుంచి కాస్త ఊరట లభించనట్లయింది.
ఇంతకీ రెపోరేటు అంటే ఏంటి..! సింపుల్ వడ్డీ రేటు కింద చూడొచ్చు. ఇది తగ్గితే బ్యాంక్లు ఇచ్చే లోన్లకు వడ్డీరేటు తగ్గుతుంది. పెంచితే పెరుగుతుంది. సో.. ఇప్పుడు తగ్గింది కాబట్టి లోన్లకు వడ్డీలు స్వల్పంగా తగ్గుతాయి. ఆల్రెడీ లోన్లు ఉన్నవాళ్లకు ఈఐఎం భారం కొంత మేర తగ్గుతుంది.
ఉదాహరణకు మీరు 20ఏళ్ల కాలానికి 50లక్షల హోమ్ లోన్ తీసుకుని ఉంటే.. 9శాతం వడ్డీకి ఇప్పుడు మీరు కడుతున్న ఈఎంఐ దాదావు 45వేలు ఉంటుంది. తాజాగా 25 పాయింట్లు తగ్గింది కాబట్టి.. ఇప్పుడు మీకు పడే వడ్డీ 8.75%. అంటే నెల ఈఎంఐ మీద దాదావు 800రూపాయల భారం తగ్గుతుంది. అంటే 20ఏళ్ల కాలాలనికి దాదావు 96వేలు. ఇక ఇప్పుడు బ్యాంక్ మీ ముందు బ్యాంక్ రెండు ఆప్షన్లు పెడుతుంది. ఈఎంఐ అలాగే ఉంచి.. ఈఎంఐ ల సంఖ్య తగ్గించాలా.. లేదంటేఈఎంఐ ల సంఖ్య అలాగే ఉంచి ఈఎంఐ ని తగ్గించాలా అని. మీకు బెటర్ ఆప్షన్ ఏంటంటే ఈఎంఐ ల సంఖ్య తగ్గించుకోవడం. దీని వల్ల 20ఏళ్ల కాలవ్యవధిలో 10నెలలు ఈఎంఐ కట్టే బాధ తప్పినా దాదావు 4 నుంచి 5లక్షలు సేవ్ అవుతాయి.



# ఏఐ సమ్మిట్‌కు ప్రధాని మోడీ

- 11న మోడీ ఫ్రాన్స్ పర్యటన
- ద్వైపాక్షిక సమావేశం కూడా జరగవచ్చని సమాచారం
- ఇరు దేశాల మధ్య కొన్ని కీలక ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం
- అమెరికా ఉపాధ్యక్షుడు - చైనా ఉప ప్రధాన మంత్రిలు సైతం రాక

న్యూఢిల్లీః ప్రధాని మోడీ మరో విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. ఈ నెల 11, 12 తేదీల్లో ఫ్రాన్స్లో ప్రధాని మోడీ పర్యటించనున్నారు. ఫిబ్రవరి 11న పారిస్లో జరిగే ఏఐ సమ్మిట్కు మోడీ అధ్యక్షత వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అమెరికా ఉపాధ్యక్షుడు, చైనా ఉప ప్రధానమంత్రి పాల్గొననున్నారు. ఫ్రెంచ్ కంపెనీల అగ్రశేణి సీఈవోలతో కూడా ప్రధాని మోడీ చర్చలు జరపనున్నారు. ఫిబ్రవరి 12న మార్సెయిల్లో అధ్యక్షుడు మాక్రాన్తో ప్రధాని మోడీ ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ఏఐ సమ్మిట్కు అధ్యక్షత వహించాలని భారత్ను ఫ్రాన్స్ ఆహ్వానించింది. వారం రోజుల పాటు ఈ సమావేశాలు జరగనున్నాయి.తప్పుడు సమాచారం, సాంకేతిక దుర్వినియోగంతో సహా ప్రధాన ఏఐఅంశాలు ఈ సమ్మిట్లో చర్చించనున్నారు. ప్రెసిడెంట్ మాక్రాన్ సమ్మిట్ లక్ష్యాలకు భారతదేశం సంభావ్య ప్రభావాన్ని, సహకారాన్ని అందించనుంది. ఏఐ సమ్మిట్కు హాజరయ్యేందుకు ప్రధాని మోదీ పారిస్కు వెళతారని, ఈ సమయంలో ద్వైపాక్షిక సమావేశం కూడా జరగవచ్చని భావిస్తున్నారు. దీంతో రెండు దేశాల మధ్య కొన్ని కీలక ఒప్పందాలు కుదుర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని పీఎంవో వర్గాలు తెలిపాయి. ఇప్పటికే రెండు దేశాల మధ్య రక్షణ పరంగా సహాయ, సహకారాలు అందించుకోవాలని నిర్ణయించాయి. ఈ క్రమంలోనే ఖరారైన రక్షణ ఒప్పందం మొత్తం వ్యయం దాదావు 10 బిలియన్ డాలర్లు. ఇందులో 26 రాఫెల్ ఎం ఫైటర్ జెట్లు, మూడు అదనవు స్కార్పెన్ కేటగిరీ సాంప్రదాయ జలాంతర్గాములు ఉన్నాయి. ఈ ఒప్పందాలు రాబోయే కొద్ది వారాల్లో కేబినెట్ సెక్యూరిటీ కమిటీ ఆమోదం కోసం సమర్పించిన విషయం విదితమే .
ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, స్టార్టప్లు, ప్రధాన వాటాదారులతో పాటు అమెరికా ఉపాధ్యక్షుడు మరియు చైనా ఉప ప్రధాన మంత్రి ప్రాతినిధ్యం వహించనున్నారు. ఫ్రాన్స్లో మోడీ పర్యటించడం మోడీకి ఇది ఆరో పర్యటన కావడం విశేషం. ఇదిలా ఉంటే పర్యటనలో భాగంగా ఫిబ్రవరి 12న ఫ్రెంచ్ ప్రభుత్వం నిర్వహించే వీవీఐసీ విందుకు కూడా ప్రధాని మోడీ హాజరవుతారు.

# మహా ఎన్నికల్లో అవకతవకలు


- 39 లక్షల కొత్త ఓటర్లు ఎలా చేరారు?
- కాంగ్రెస్ కూటమి ఓటమిపై కొత్త ప్రశ్నలు
- అదనంగా వచ్చి చేరిన ఓట్లుఓనే ఎన్డిఏ సర్కారు
- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపణలు



ఢిల్లీః కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ముమ్మాటికీ అవకతవకలు జరిగాయని కుండ బద్దలు కొట్టారు. దీనికి సంబంధించి కీలక విషయాలు బయటపెట్టారు. 39 లక్షల ఓటర్లు ఎలా చేరారంటూ ప్రశ్నలు లేవనెత్తారు.
మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి ఓటమిపై కొత్త ప్రశ్నలు లేవనెత్తారు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్గాంధీ. మహారాష్ట్రలో లోక్సభ అసెంబ్లీ ఎన్నికల మధ్య సమయంలో దాదావు 39 లక్షల కొత్త ఓటర్లు ఎలా చేశారంటూ ఆ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించారు. కొత్తగా చేరిన ఆ 39 లక్షల మంది ఓటర్లు ఎవరు? ఈ సంఖ్య హిమాచల్ ప్రదేశ్ లాంటి రాష్ట్రం మొత్తం ఓటర్ల సంఖ్యతో సమానమన్నారు. లోక్సభ ఎన్నికల్లో మాకు వచ్చిన ఓట్లకు, అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్లకు తేడా లేదన్నారు రాహుల్గాంధీ. కానీ ఎన్డీఏ కూటమి పార్టీలకు అదనంగా ఓట్లు వచ్చి చేరాయన్నారు. ఆ ఓట్లే ఎన్డీయే పార్టీలకు విజయాన్ని అందించాయని ఎక్స్ వేదికగా ప్రస్తావించారు.
లోక్సభ ఎన్నికల తర్వాత ఆ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని ఎందుకు మార్చారంటూ ప్రశ్నల మీద ప్రశ్నలు లేవనెత్తారు. పార్లమెంట్లో ఈ అంశాన్ని తాను లేవనెత్తినప్పటికీ ఈసీ నుంచి ఎలాంటి సమాధానం రాలేదని రాసుకొచ్చారు. ఈ విషయంలో తాను ఎలాంటి ఆరోపణలు చేయలేదని, గణాంకాలు, డేటా ముందు పెట్టి సందేహాలను నివృఎత్తి చేయాలని కోరుతున్నానని మనసులోని మాట బయటపెట్టారు.
ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానికి ఉందని గుర్తు చేశారు లోక్సభలో ప్రతిపక్ష నేత. మాకు ఓటర్ల జాబితా, వారి ఫొటోలు, చిరునామాలు అందించాలని ఎన్నికల కమిషన్ను డిమాండ్ చేశారు. ఇదంతా ఒకెత్తయితే చాలా చోట్ల దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు చెందిన ఓటర్ల పేర్లను తొలగించారని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ లేవనెత్తిన ఆయా అంశాలపై మహారాష్ట్ర ఎన్నికల సంఘం ఏ విధంగా రియాక్ట్ అవుతుందో చూడాలి.

# ఎస్సీ వర్గీకరణ కూడా బెడిసి కొట్టిందా?

- వర్గీకరణ పోరాటానికి ఇప్పటికైనా న్యాయం జరిగేనా?
- శాసనసభ,శాసన మండలిలో నివేదికకు ఆమోదం
- అయినా అమలుపై ప్రభుత్వం మీన మేషాలు
- సామాజిక వెలివేతకు, వివక్షకు గురైన కులాలకు రక్షణ ఎప్పటికి?
- రాజకీయ రంగంలో, సీట్ల విషయంలో వివక్ష తొలగేది ఎన్నటికి?




(తేజస్వి)

హైదరాబాద్ః దేశంలో అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ను నియమించింది.ఏకసభ్య కమిషన్ క్యాబినెట్ సబ్ కమిటీకి ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ నివేదికను తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. శాసనసభ,శాసన మండలిలో కూడా ఈ నివేదికకు ఆమోదం లభించింది. దాదావు ఎన్నో దశాబ్దాల నుండి కొనసాగుతున్న ఈ వర్గీకరణ పోరాటానికి ఇప్పటికైనా న్యాయం జరిగిందా? ఈ వర్గీకరణ నిజంగానే ప్రజల సానుకులతను సాధించగలదా..?ఈ నివేదిక ప్రకారం ఎస్సీలను మూడు రకాలుగా విభజన చేశారు. మొదటి రకంలో 15 కులాలు ఉంటాయి, వీరి జనాభా ఎస్సీలలో 3.2 శాతం కాగా, వీరికి ఒక శాతం రిజర్వేషన్ కల్పిస్తారు. వీరు అత్యంత వెనుకబడిన కులాలకు చెందినవారు. రెండవ రకంలో ఓ మేరకు లబ్ది పొందిన కులాల వారు ఉంటారు. వీరు మొత్తం మీద 18 కులాలు, ఎస్సీలలో వీరి జనాభా 62.74 శాతం, వీరికి తొమ్మిది శాతం రిజర్వేషన్ లభిస్తుంది. మూడవ రకంలో ఎక్కువ లబ్ది పొందిన కులాల వారు ఉంటారు. ఎస్సీ జనాభాలో వీరి శాతం 33.96 కాగా, వీరికి 5 శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరుగుతుంది. ఈ మొత్తం రిజర్వేషన్ శాతం 15. ఏదైనా ఉద్యోగ ప్రకటన వెలువడితే ఈ మూడు రకలకు చెందిన వారు పరిగణన లో ఉంటారు. మొదటి రకం కులానికి చెందిన అభ్యర్థి లేకపోతే రెండవ రకం కులానికి చెందిన అభ్యర్థికి , అతను లేకపోతే మూడవ రకం కులానికి చెందిన అభ్యర్థికి బదలాయింవు జరుగుతుంది. ఒకవేళ ఈ మూడు రకాల కులాల అభ్యర్థులు లేకపోతే అప్పుడు క్యారీ ఫార్వార్డ్ చేస్తారు.
ఇప్పటికే బిసి కులగణన విషయంలో కొంత విమర్శలు ఎదుర్కున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ ఎస్సి వర్గీకరణతో కొంత సాధించించినా ,విమర్శలు కూడా ఎదుర్కొంటున్నదనే చెప్పుకోవచ్చు. దీని గురించి కాంగ్రెస్ నేత ఉత్తమ్కుమార్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ కులగణనపై అవాస్తవాలు మాట్లాడి.. వాకౌట్ అంటే ఎలా? బీఆర్ఎస్ పాలనలో బీసీలకు చేసిందేమీ లేదు. వారు చేసిన సమగ్ర సర్వేలో ఓసీ జనాభా 21.55 శాతమని చెప్పారు. తాజా కులగణనలో 15.79 శాతంగా తేలింది. బీఆర్ఎస్ వాళ్లు సభలో అబద్దాలు మాట్లాడుతున్నారు. రాజకీయ రిజర్వేషన్లే కాకుండా ఉపాధి, ఉద్యోగాల్లో బీసీలకు న్యాయం చేయడానికే మా ప్రభుత్వం ఈ సర్వే చేపట్టింది,అన్నారు.
ఎస్సీ అంటే ఒకటే కులమని చాలామంది అనుకుంటారు. ఈ కులంలో అనేక ఉపకులాలు ఉన్నాయి. గతంలో సామాజిక వెలివేతకు, వివక్షకు గురైన కులాలకు రక్షణ ఇవ్వడానికి రాజ్యాంగం వాటిని ప్రత్యేకంగా గుర్తించి వాటిని షెడ్యూల్డ్ కాస్ట్స్ అనే విభాగంలో చేర్చింది. ఎస్సిల్లో కూడా ఎక్కువ ,తక్కువ కులాల వారున్నారు. ఎస్సిలకు మొత్తం మీద 15 శాతం రిజర్వేషన్ అందుబాటులో ఉంటె, అందులో ఎక్కువ శాతం మాలలే ప్రయోజనం పొందుతున్నారన్న వాదన ఎన్నో దశాబ్దాల నుండే ఉంది .అలాగే రాజకీయ రంగంలో సీట్ల విషయంలో కూడా ఈ వివక్ష ఉందన్న వాదన కూడా ఉంది. ఎందరో మాదిగనేతలు ఈ పరిస్థితుల్లో మార్పు కోసం ప్రయత్నం చేసినా, గట్టిగా ఈ విషయంపై పోరాటం చేసింది మాత్రం మందకృష్ణ మాదిగ. ఈ పరిస్థితుల్లో మార్పు తీసుకురావడానికి ఎస్సి కులాలను నాలుగు వర్గాలుగా విభజించి, వారి జనాభా నిష్పత్తిలో ఈ 15 శాతం ఇవ్వాలనే డిమాండ్ ముందుకు వచ్చింది. ఈ వర్గీకరణ ప్రతిపాదనను మొదటి నుండి మాలలు వ్యతిరేకిస్తూనే ఉన్నారు. దీని వల్ల ఎస్సీల ఐక్యమత్యత దెబ్బతింటుందని కూడా విమర్శించారు. మొత్తం మీద దీని మీద ఎన్నో అభ్యంతరాలు, కేసులు వాదనలు, పోరాటాలు అన్ని జరిగాక ఇప్పటికి ఎస్సి వర్గీకరణ న్యాయబద్ధంగా తెలంగాణలో ఆమోదం పొందింది.
కాని ఈ ఎస్సి వర్గీకరణను మాలలు మాత్రం వ్యతిరేకిస్తున్నారు. నిన్న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు కూడా నిర్వహించారు. ఈ వర్గీకరణ వల్ల మాలలు నష్టపోతారని, అలాగే దీనిని వెనక్కి తీసుకోవాలని కూడా మాల సంఘాల జేఏ సి కూడా డిమాండ్ చేసింది. అలాగే ఇంకో పక్క మందకృష్ణ మాదిగ ఈ రిజర్వేషన్ల కేటాయింవు వెనుక కుట్ర జరిగిందని ఆరోపించారు. ఇంకా మాదిగలకు దక్కాల్సిన స్థాయి రిజర్వేషన్లు దక్కలేదని అన్నారు. మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ రావాలని ,9 శాతం రావడం అన్యాయమని అన్నారు.
మొత్తం మీద కాంగ్రెస్ సర్కార్ చేసిన కుల గణన ఒక వైవు భారి విమర్శలకు గురవుతూ ఉంది. ఇంకో వైవు ఈ ఎస్సి వర్గీకరణకు కొంత సానుకూలత ఉన్నా,పూర్తి స్థాయి అనుకూలత అయితే లేదు. ఈ ప్రభుత్వ విధానాలు ఇక రాబోయే స్థానిక ఎన్నికలను, ప్రభుత్వ భవిష్యత్తును ఎలా ప్రభావితం చేస్తాయో తెలుసుకోవాలంటే వేచి చూడాల్సిందే.

### కోల్‌కతా హత్యాచార కేసులో సర్కారుకు నో,

# సీబీఐకి ఎస్ చెప్పిన ధర్మాసనం



### కోల్‌కత్తా హైకోర్టు స్పష్టం

కోల్కతా: దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఆర్జీ కార్ అత్యాచారం, హత్య కేసులో దోషిగా తేలిన సంజయ్ రాయ్కు.. ట్రయల్ కోర్టు కొన్నాళ్ల క్రితమే జీవిత ఖైదు విధించగా దానిపై పెద్ద ఎత్తున రచ్చ సాగుతోంది. దోషికి జీవిత ఖైదుకు బదులుగా మరణ శిక్ష విధించాలని కోరుతూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇప్పటికే కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. అలాగే సీబీఐ కూడా ఇదే తీర్పును సవాల్ చేస్తూ పిటిషన్ వేసింది. అయితే ఈ రెండింటిపై స్పందించిన న్యాయస్థానం.. సర్కారు చేసిన అప్పీల్ను స్వీకరించేందుకు నిరాకరించింది. అలాగే సీబీఐ వేసిన పిటిషన్ను స్వీకరించేందుకు అంగీకరించింది. ముఖ్యంగా ఈ కేసులో దోషి అయిన సంజయ్ రాయ్కు మరణ శిక్ష విధించాలని కోరే హక్కు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి లేదని తేల్చి చెప్పింది. కేవలం ఈ కేసును దర్యాప్తు చేసిన సీబీఐకి మాత్రమే దోషికి మరణ శిక్ష విధించాలని కోరే హక్కు ఉంటుందని దేవాంగ్సు బసక్ నేతృఎత్వంలోని డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. మరోవైపు ఈ కేసును వునర్విచారణ జరపాలని కోరుతూ.. బాధితురాలు తల్లిదండ్రులు తాజాగా సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అయితే దీనిపై స్పందించిన అత్యున్నత న్యాయస్థానం ఈ పిటిషన్ను విచారించేందుకు అంగీకరించ లేదు. దీనిపై మార్చి 17వ తేదీన విచారణ జరపనున్నట్లు వెల్లడించింది. నార్త్ కోల్కతాలోని ఆర్జీ ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న ఓ ట్రైనీ వైద్యురాలిపై గతేడాది ఆగస్టు 9వ తేదీన హత్యాచారం జరిగింది. వైద్యురాలు ఆస్పత్రిలో ఉండగానే.. ఇంత దారుణానికి పాల్పడడంతో ఈ కేసు దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ముఖ్యంగా సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు డిసెంబర్ 10వ తేదీనే దోషి సంజయ్ రాయ్ను అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఈ కేసును సీబీఐకి బదిలీ చేశారు. ఈక్రమంలోనే విచారణ జరిపిన సీబీఐ.. బాధితురాలి మృతదేహంపై అనేక మంది డీఎన్ఏ దొరికినా.. ఛార్జిషీట్లో మాత్రం సంజయ్ రాయ్ పేరును మాత్రమే నమోదు చేసింది. దీనిపై విచారణ జరిపిన ట్రయల్ కోర్టు.. డిసెంబర్ 19వ తేదీన సంజయ్ రాయ్ను దోషిగా తేలచ్చింది. ఆ మురసటి రోజే జీవితఖైదు విధిస్తూ తీర్పునిచ్చింది. ఈ తీర్పుపై సంతృప్తి చెందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ.. కలకత్తా హైకోర్టును ఆశ్రయించారు.



# యూఎస్ఎయిడ్ సంస్థలో 9700 మందిపై వేటు?

- అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు పైనా ఆంక్షలు
- ఇజ్రాయెల్ లక్ష్యంగా నిరాధార దర్యాప్తులు చేయటమే కారణం

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఇప్పటికే ఇతర దేశాలపై టారిఫ్లు, ఆంక్షలతో విరుచుకుపడుతున్న ఆయన .. స్వదేశంలోనూ కొన్ని సంస్థల్లో సమూల ప్రక్షాళన చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రపంచంలో అతిపెద్ద సహాయ సంస్థ అయిన అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థలో ఏకంగా 9,700లకు పైగా ఉద్యోగాలు తొలగించేందుకు ట్రంప్ యంత్రాంగం ప్రణాళికలు రచిస్తోంది. ఈ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా 10వేల మందికి పైగా ఉద్యోగులున్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని చూస్తున్నారు. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వీరిలో 12 మంది ఆఫ్రికా బ్యూరో, ఎనిమిది మంది ఆసియా బ్యూరోలో ఉండనున్నారట..! మిగతా 9700 మందికి త్వరలోనే ఉద్వాసన పలకనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. అయితే, దీనిపై అమెరికా విదేశాంగ శాఖ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.
దేరియన్ గ్యాప్.. నరకాన్ని దాటి అక్రమంగా అమెరికాకు!
ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడువుతున్నారని, వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అటు డోజ్ విభాగ సారథి, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా దీనిపై మాట్లాడుతూ.. యూఎస్ఎయిడ్ నేరగాళ్ల సంస్థ అని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఇటీవల ఈ సంస్థలో వందలాది మంది ఉద్యోగులను సెలవుపై పంపించారు. దాదావు 120 దేశాలకు మానవతా దృఎక్పథంతో సహాయం చేయడానికీ, ఆ దేశాల అభివృఎద్ధికీ, భద్రతకూ నిధులు సమకూర్చడానికీ యూఎస్ఎయిడ్ను నెలకొల్పారు. ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది.
**ఐసీసీపైనా ఆంక్షలు.. :** మరోవైవు, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుపైనా ట్రంప్ ఆంక్షలు విధించారు. ఇందుకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్పై తాజాగా ఆయన సంతకం చేశారు. అమెరికా, దాని మిత్రదేశం ఇజ్రాయెల్ లక్ష్యంగా నిరాధార దర్యాప్తులు చేపడుతోందని ఈ సందర్భంగా అధ్యక్షుడు దుయ్యబట్టారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూపై అరెస్టు వారెంట్ జారీ చేసి అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు తన అధికారాలను దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. ఆంక్షల నేపథ్యంలో ఐసీసీ అధికారులు అమెరికాలో ప్రవేశించకుండా వారిపై నిషేధాజ్ఞలు అమలవుతాయి.

# నేడు ఢిల్లీ అసెంబ్లీ ఫలితాలు

- బీజేపీ, ఆప్ మధ్యే ప్రధాన పోటీ
- బీజేపీ వైపు మొగ్గు చూపిన మెజార్టీ ఎగ్జిట్ పోల్స్
- గెలుస్తామని ఆప్ ధీమా
- కాంగ్రెస్ ఖాతా తెరిచేనా?
- 699 మంది అభ్యర్థుల భవితవ్యం తేలేది నేడే
- ఉదయం 8 గంటలకే ప్రారంభం కానున్న ఓట్ల లెక్కింపు





న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింవు ఇవ్వాళ జరగనుంది. ఉదయం 8 గంటలకే కౌంటింగ్ ప్రారంభమవుతుందని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ, కాంగ్రెస్ సహా పలు రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు కలిపి 699 మంది ఎన్నికల బరిలో దిగారు. ఢిల్లీలోని 70 స్థానాలకు ఫిబ్రవరి 5న జరిగిన పోలింగ్లో 60.42 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఈసీ ప్రకటించింది. ఢిల్లీలో ప్రధానంగా ఆప్, బీజేపీ మధ్యే పోటీ నడిచిందని పలు సర్వేలు వెల్లడించాయి. వరుసగా నాలుగో సారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ఆప్ నాయకులు చెబుతున్నారు. ఇక 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికారం చేపట్టనున్నామని బీజేపీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాగా, గత రెండు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలుచుకోలేక పోయిన కాంగ్రెస్ మాత్రం.. ఈ సారి ఖాతా తెరుస్తామని చెబుతోంది. ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఎగ్జిట్ పోల్స్ వెలువరించారు. మెజార్టీ సర్వే సంస్థలు బీజేపీకే పట్టం కట్టాయి. ఢిల్లీలో తాము దాదావు 50 సీట్లు గెలుస్తామని ఆ రాష్ట్ర బీజేపీ ప్రెసిడెంట్ వీరేంద్ర సచ్దేవ్ అంచనా వేశారు. ఢిల్లీ ప్రజలను ఆప్ నుంచి విముక్తి చేయబోతున్నామని ఆయన చెప్పారు. అయితే ఎగ్జిట్ పోల్స్ను తాము నమ్మడం లేదని, మరోసారి ఆప్ అధికారంలోకి వస్తుందని అర్వింద్ కేజ్రీవాల్ చెబుతున్నారు.
కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఢిల్లీ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) అలిస్ వాజ్ తెలిపారు. సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు, సహాయక సిబ్బంది మొత్తం కలిపి 5 వేల మందిని నియమించామని తెలిపారు. కౌంటింగ్ సమయంలో ప్రతీ నియోజకవర్గం నుంచి ర్యాండమ్గా ఐదు వీవీ పాట్లను లెక్కించి, ఈవీఎం ఓట్లతో కంపేర్ చేస్తామని అలిస్ వాజ్ పేర్కొన్నారు. సాయంత్రం 6 గంటల లోవు అన్ని నియోజకవర్గాల్లో కౌంటింగ్ ప్రక్రియ పూర్తవుతుందని ఆయన తెలిపారు. న్యూఢిల్లీ నుంచి మాజీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తున్నారు. బీజేపీ నుంచి పర్వేష్ వర్మ, కాంగ్రెస్ నుంచి సందీప్ దీక్షిత్ బరిలో ఉన్నారు. 2013 నుంచి కేజ్రీవాల్కు ఇక్కడ ఓటమే లేదు. అయితే బీజేపీ, కాంగ్రెస్ తరవున బలమైన అభ్యర్థులు ఉండటంతో ఫలితంపై ఆసక్తి నెలకొంది. ఇక కాల్కాజీ నుంచి ముఖ్యమంత్రి ఆతిషి బరిలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆల్కా లాంబాను బరిలో దించింది. రెండు పార్టీలు మహిళా అభ్యర్థులనే పోటీలో నిలబెట్టింది. అయితే బీజేపీ మాత్రం వివాదాస్పద నేత రమేశ్ బిదూరికి టికెట్ ఇచ్చింది. ఇక జంగ్పురా నుంచి మనీశ్ సిసోడియా బరిలో ఉన్నారు. ఆప్కు ఈ నియోజకవర్గంలో బలమైన మద్దతుదారులు ఉన్నారు. దీంతో సిసోడియా తొలి సారి ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. బీజేపీ తరవున తార్విందర్ సింగ్, కాంగ్రెస్ నుంచి ఫర్హాద్ సూరి పోటీ చేశారు. మరి ఈ సారి ఇక్కడి ఓటర్లు సిసోడియాను గెలిపిస్తారా లేదా అనేది చూడాలి. ఓక్లా నియోజకవర్గం నుంచి ఆప్ తరవున అమానుతుల్లా ఖాన్ వరుసగా మూడో సారి బరిలోకి దిగారు. కాంగ్రెస్ తరవున అరీబా ఖాన్, బీజేపీ నుంచి ఫిర్దౌస్ ఆలమ్, మజ్లిస్ పార్టీ నుంచి షిఫా ఉర్ రెహ్మాన్ పోటీలో ఉన్నారు. కాగా, ముస్లిం ఓటర్లు అధికంగా ఉండే ఓక్లాలో మజ్లిస్ కూడా పోటీ చేయడంతో ఫలితంపై ఆసక్తి నెలకొంది. ఆప్ సీనియర్ నేత సోమనాథ్ భారతి పోటీ చేస్తున్న మాల్వియా నగర్ రిజల్ట్పై కూడా అందరి దృఎష్టి ఉంది. గతంలో రెండు సార్లు సోమనాథ్ ఇక్కడి నుంచి గెలిచారు. ఆప్కు ఇక్కడ బలం ఎక్కువగా ఉంది. అయితే బీజేపీ నుంచి సతీశ్ ఉపాధ్యాయ ఈ సారి గట్టి పోటీ ఇచ్చినట్లు తెలిసింది. కాంగ్రెస్ తరవున జితేంద్ర కుమార్ పోటీలో ఉన్నారు.

# త్వరలో బీసీ కుల గణన రణభేరి

- కులగణన రిపోర్టును పునః సమీక్షిస్తామంటే ప్రభుత్వంతో చర్చించేందుకు సిద్ధం
- బీసీ కులగణన రిపోర్ట్ సరిదిద్దే వరకు ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తాం
- బీసీ లెక్కల తగ్గింపుపై రాహుల్ గాంధీకి లేఖ రాస్తాం
- తొమ్మిదిన హైదరాబాదులో ఏది నిజం పేరుతో బీసీ ప్రజాప్రతినిదుల సమావేశం
- ఈ వారంలో బీసీ కులగణన రణభేరి పేరుతో చలో హైదరాబాద్‌లో నిర్వహిస్తాం
- భవిష్యత్ కార్యాచరణ ప్రకటించిన బీసీ సంఘాల నేతలు, బీసీ మేధావులు





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సమగ్ర కులగలను రిపోర్ట్ పై బీసీ సంఘాలతో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈరోజు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించడాన్ని తాము స్వాగతిస్తున్నామని, ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కులగణన రిపోర్టును వున:సమీక్షిస్తామంటే ప్రభుత్వంతో చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని బీసీ సంఘాల నేతలు, బీసీ మేధావులు సంయుక్తంగా ప్రకటించారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సమగ్ర కులగణన రిపోర్టును వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టిన బీసీ సంఘాలు ఈరోజు బీసీ ఉద్యమాన్ని ఇంకా ఉధృఎతం చేయడానికి క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లి బౌవిష్యత్ కార్యాచరణ రూపొందించడానికి హైదరాబాదులోని బేగంపేటలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో బీసీ మేధావుల పోరం చైర్మన్, రిటైర్డ్ ఏఐఎస్ అధికారి టి చిరంజీవులు ,బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కృఎష్ణమోహన్రావు, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి తోపాటు పలువురు బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు. బీసీ ఉద్యమాన్ని విస్తృఎత పరచడానికి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించిన బీసీ నేతలు భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ లో బీసీల జనాభాను తక్కువగా చూపించి బీసీలకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీకి రేవు 7 తేదీన సమగ్రంగా లేఖ రాయాలని నిర్ణయించారు. ఈనెల తొమ్మిదవ తేదీన ఆదివారం రోజున హైదరాబాదులో సమగ్ర కులగణన రిపోర్టుపై రాష్ట్ర ప్రభుత్వం చెవ్తున్నా లెక్కలు అదేవిధంగా బీసీ సంఘాలు చెవ్తున్న లెక్కలపై ఏది నిజం పేరుతో బీసీ ప్రజా ప్రతినిధుల విస్తృఎతస్థాయి సమావేశాన్ని నిర్వహించాలని ఈ సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పిపిటి) ద్వారా సమావేశంలో వివరాలను వెల్లడించాలని నిర్ణయించారు.
ఈనెల రెండో వారంలో బీసీ బీసీ కులాల లెక్కలను తక్కువగా చేసి చూపించినందుకు నిరసనగా వేలాదిమందితో బిసి కులగనన రణభేరి పేరుతో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఫిబ్రవరి మూడో వారం నుండి రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలలో పర్యటించి బీసీలలో సంఘటితం చేసి ఉద్యమాన్ని ఇంకా ఉధృఎతం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సింగం నగేష్ భాస్కర్ బాలవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గణనపై యుద్ధానికి సిద్ధమవుతున్న బీసీ నేతలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ గణన విషయంలో ప్రభుత్వం బీసీలకు మోసం చేసే విధంగా వ్యవహరించిందని బీసీ మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీసీలకు అన్యాయం జరుగుతే సహించే ప్రసక్తే లేదని బీసీ మేధావుల నుండి మొదలుకొని, కుల సంఘాల తోపాటు పలు రాజకీయ పార్టీల నేతలు రాష్ట్ర ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన బీసీ గణన పై నిరసనలు వెలుగుతున్నాయి. బీసీల జనాభా తగ్గించి ఓసిల జనాభా పెంచి చూపించారని బీసీ సంఘాలు, మేధావులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వంలో సమగ్ర కుటుంబ సర్వేలో 61 శాతం తేలగా పదేళ్ల తర్వాత. 46.3 శాతమే చూపడం ఏమిటి అని బీసీ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఒకవైవు రాష్ట్రంలో బీసీ ఉద్యమం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం బీసీల లెక్క తక్కువ చూపి ఒడిల లెక్క ఎక్కువగా చూసి బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బిసి గణనలో బీసీలకు లెక్క తక్కువగా చూపి అన్యాయం చేస్తున్నారని బీసీ గణన ప్రతులను తగలబెట్టారు. అసెంబ్లీ సమావేశాల్లో సైతం బిజెపి ప్రభుత్వ తీరును బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ తప్పు పట్టగా ఆయనకు మద్దతు పలికారు బిఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్. చర్చ జరుగుతున్న సమయంలోనే టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే నెల రోజులకు పైగా చేసి తప్పుడు లెక్కలు చెప్పారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఒకేరోజు సమగ్ర కుటుంబ సర్వే చేసి 61 శాతం బీసీలను గుర్తించిందని గుర్తుచేస్తూ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ వాకౌట్ చేసింది. మరోవైవు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృఎష్ణయ్య, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ లు బీసీ గణన తగ్గించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ గణన తప్పులు తడుకగా ఉందని తెలంగాణ బీసీ ఇంటలెక్షన్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు ఆరోపించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ లెక్కలను తక్కువగా చూపారనీ, అగ్ర కులాల జనాభాను ఎక్కువ చూపారనీ అన్నారు. 2014 లో అప్పటి ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేస్తే బీసీ లు 51 శాతం ఉంటే 2024 లో 46 శాతం ఎలా ఉంటారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్ లలో భాగంగా బీసీ కులగలను చేపడితే తాము సంతోషించామని అయితే కుల గణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలను మోసం చేసిందని, బీసీ గణన ప్రభుత్వం వునర్ సమీక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



# జగన్ 2.0 వద్దంటూ ప్రజల ఎదురు దండాలు పెడుతున్నారు

- రూ.77 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశాం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

అమరావతి, అద్దంకి: బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అద్దంకిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో 56 మంది లబ్ధిదారులకు రూ.77 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి ఐసీయూలో పెట్టిన ఆరోగ్యశ్రీకి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఊపిరి పోసిందని చెప్పారు. జగన్ 1.0కే ప్రజలు బెంబేలెత్తి 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. జగన్ 2.0 ఎంత దారుణంగా ఉంటుందో అని ప్రజలు ఆయనకు ఎదురు దండాలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు ఇచ్చిన 11 సీట్లతో అయినా జగన్ రెడ్డి యుద్ధం చేయాలని చెప్పారు. పిరికి వాడిలా అసెంబ్లీలో మైకు ఇవ్వడం లేదని... సమయం ఇవ్వడం లేదని, ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని జగన్ కుంటి సాకులు చెబుతున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. 30 ఏళ్లు అధికారం అంటూ కలలు కనడం మానాలని హితవు పలికారు. జగన్ చేసిన ఆర్థిక నేరాలకు 30 సంవత్సరాల జైలు శిక్ష మాత్రం ఖాయమని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. రక్త సంబంధికులు, ఆత్మ బంధువులే జగన్ క్యారక్టర్, క్యాపబులిటీని వేలెత్తి చూపుతున్నారని గుర్తు చేశారు. ఎవరెన్ని కుట్రలు చేసినా... అడ్డంకులు సృష్టించినా... ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వేగవంతమైన పనితీరుతో
# సత్వర ఫలితాలు

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి: ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్ తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారు. వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు శాయశక్తులా కష్టపడుతున్నాం. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే...మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాం. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం. అయితే ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలి. టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప...విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్ తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్ లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ



చేయడానికి కాదు.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది. 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి... సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం.

## సీఎం రేవంత్ రెడ్డికి మూటలు పంపడంపై ఉన్న శ్రద్ధ
# పాలనపై లేదు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం నాచారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం అందించడం లేదంటూ పలు వార్తపత్రికలు ప్రచురించాయి. ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికలకు వివాదం తలెత్తడంతో పిల్లలకు అన్నం పెద్దలేదన్న వార్తలు వెలువడ్డాయి. దీనిపై స్పందిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం సరిగా అందడం లేదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ మండిపడ్డారు. నాణ్యమైన భోజనం అందించడం లేదని, పిల్లలను పస్తులు ఉంచుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోనే విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారంటే, ఇక మంత్రుల నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదని ధ్వజమెత్తారు. ఢిల్లీకి మూటలు పంపడంపై ఉన్న శ్రద్ధ చిన్నపిల్లలకు భోజనం అందించడంలో సీఎంకు లేదంటూ విమర్శించారు. ఇదేనా ప్రజాపాలన అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాగా మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం నాచారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం అందించడం లేదంటూ పలు వార్తపత్రికలు ప్రచురించాయి. ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికలకు వివాదం తలెత్తడంతో పిల్లలకు అన్నం పెద్దలేదన్న వార్తలు వెలువడ్డాయి. కొన్ని నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో విద్యార్థులకు కార్మికులు అరకొరగా భోజనం అందిస్తున్నారు. కొన్ని రోజులుగా ఆహారం నాణ్యతా లోపించడంతో వారి పస్తులు ఉంటూ తిరిగి ఇంటికి వెళ్లి భోజనం చేస్తున్నారు. మరోవైపు నిన్న(శుక్రవారం) పాఠశాల ప్రిన్సిపల్, మధ్యాహ్న భోజన కార్మికులకు మధ్య వివాదం నెలకొంది. దీంతో విద్యార్థులకు నిన్న భోజనం అందించలేదు. దీనిపై చిన్నారులు తమ తల్లిదండ్రులకు విషయం చెప్పగా ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న డీఈవో నేరుగా పాఠశాల వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. ప్రిన్సిపల్, వంట ఏజెన్సీ కార్మికలపై సీరియస్ అయ్యారు. దీనికి సంబంధించిన వార్తా పత్రికల క్లిపింగులను కేటీఆర్ తన ట్వీట్‌కు జత చేశారు. పేదల గూళ్లపై బుల్డోజర్లు పంపడంలో ఉన్న ప్రేమ.. బడిపిల్లలకు బుక్కెడు బువ్వపెట్టడంలో లేదా?. అమృత్ స్కీమ్‌ను అప్పనంగా బామ్మర్దికి కట్టబెట్టడంలో ఉన్న తెలివి, బుక్కెడు బువ్వకు అలమటిస్తున్న పసిపిల్లల కడుపు నింపడంలో లేదా?. పారిశ్రామికవేత్త అదానీకి తెలంగాణ వనరులు దోచిపెట్టడంలో ఉన్న శ్రద్ధ.. ప్రభుత్వ పాఠశాలల దీనస్థితిపై లేదా?. మూసీ ప్రక్షాళన పేరుతో మూటలు కట్టి ఢిల్లీకి కట్టలు పంపడంలో ఉన్న ప్రేమ.. భవిష్యత్ భారతావని వారసులైన పసిపిల్లల ఆకలి కేకలపై లేదా?. మంత్రుల సంగతి దేవుడెరుగు, ముఖ్యమంత్రి ఇలాకాలోనే పిల్లల పస్తులు ఉంటున్నారు. మీ ఢిల్లీ బాసులు.. మీ గల్లీ దోస్తుల ఆకలి తీర్చడం కాదు రేవంత్.. ముందు మధ్యాహ్న భోజన పథకంపై దృష్టి పెట్టు. ఒక్కపూట ఫొటోలకు ఫోజులిచ్చి గప్పాలు కొట్టడం కాదు. నిత్యం గుప్పెడు అన్నం అందుతుందో లేదో సమీక్ష చేసి చూడు. ఇది ప్రజాపాలన కాదు.. ప్రజలను వేధించే పాలన" అంటూ ట్వీట్ చేశారు.

# జగన్ మానసిక పరిస్థితికి జాలిపడాలి

- విజయమ్మ, షర్మిల ఆయుష్షు గట్టిది కాబట్టే జగన్‌కు దూరంగా ఉంటున్నారు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: సీపీ అధినేత, మాజీ సీఎం జగన్ పై గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి నిప్పులు చెరిగారు. పిచ్చి జగన్మోహన్ రెడ్డి.. సైకో జగన్మోహన్ రెడ్డిగా మారటమే జగన్ 2.0 అని ఫైర్ అయ్యారు. శవం లెగిస్తే కానీ బయటకు రాని దుర్మార్గుడు జగన్ అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విజయమ్మ, షర్మిల ఆయుష్షు గట్టిది కాబట్టే జగన్ కు దూరంగా ఉంటున్నారని ఆమె వ్యాఖ్యానించారు. జగన్ తీరు మారకుంటే... గతసారి 11 సీట్లు ఇచ్చిన ప్రజలు ఈసారి చొక్కా పట్టుకుని రాష్ట్రం బయటకు గెంటుతారన్నారు. ప్రజలు తాడేపల్లి ప్యాలెస్ ముట్టడించటం ఒక్కటే ఇక మిగిలి ఉన్నందున.. ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని మంత్రి సంధ్యారాణి జగన్ ను హెచ్చరించారు. ఆత్మలతో మాట్లాడే జగన్ మానసిక పరిస్థితి అందరికీ తెలిసిందేనని.. లండన్‌లో తెచ్చుకున్న మందులు పని చేయట్లేదని జగన్ మానసిక పరిస్థితి చూస్తే అర్థమవుతోంది సెటైర్లు వేశారు. జగన్ మానసిక పరిస్థితికి జాలిపడి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యానికి నేను సిఫార్సు చేస్తానని ఘాటుగా కామెంట్స్ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ సాయంతోనైనా జగన్ ఓ మంచి డాక్టర్ కు చూపించుకోవాలన్నారు మంత్రి. ఇక అసెంబ్లీకి వెళ్లి మాట్లాడమని ప్రజలు ఎన్నుకుంటే.. స్పీకర్ చెప్పాలి అనడం చూస్తుంటే జగన్ కు పిచ్చి ఏ స్థాయిలో ముదిరిందో అర్థమవుతోందని మండిపడ్డారు. 5ఏళ్ళు బూతులు మాట్లాడిన జగన్ నోట.. ఇప్పుడు నీతులు విని ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు.

జగన్ కు విశ్వసనీయత అనే పదం తెలుగులో రాయటం రాదు.. ఇంగ్లీషులో అర్థం తెలీదని ఫైర్ అయ్యారు. అబద్ధాల్లో సైతం ఆస్కార్ పొందే వ్యక్తి సైకో జగన్మోహన్ రెడ్డి అని మంత్రి సంధ్యారాణి ఎద్దేవా చేశారు. పెద్దవాళ్లంటే జగన్‌కు ఏమాత్రం గౌరవం లేదని మంత్రి విమర్శించారు. రూ.20 వేల కోట్లు



అప్పు చేసిన పెద్ద మనిషి ఆ డబ్బులతో ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ కంచె వేసుకునేందుకు ఖర్చు పెట్టారా? అని ప్రశ్నించారు. వైసీపీ నేతలు నిధులన్నీ దారి మళ్లించి వాడేసుకున్న తిమింగలాలని.. ఆఖరికి సర్పంచుల నిధులు కూడా దారి మళ్లించిన ఘనత జగన్‌ది అని సంధ్యారాణి విమర్శలు గుప్పించారు.

## ఆర్.ఎం.పి డాక్టర్ల సమస్యలు పరిష్కరించండి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో వేలాదిమంది ఉన్న ఆర్ఎంపీ డాక్టర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఆర్.ఎం.పి డాక్టర్ల సంఘం ఆధ్వర్యంలో ప్రజాభవన్ లో వినతిపత్రం సమర్పించారు. ఎన్నో యేళ్ల నుండి ఉన్న ఆర్.ఎం.పి వ్యవస్థను నిర్మూలించడం కొరకై ప్రయత్నిస్తూ ఎస్ టి టి జి ఎం సి డి ఎం అండ్ హెచ్ ఓ అధికారుల దాడులను అరికట్టేందుకు కొరకై, పెట్టిన కేసులను నెత్తివేయాలని ప్రజాభవన్‌లో ఉన్న ప్రజావాణి వేదిక వద్దకు మేమందరం వెళ్లి మా జీవనోపాధి కోసం, మా ఉనికి కొరకై ప్రజావాణి ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి. చిన్నారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ముఖ్యమంత్రి తో మా వ్యవస్థ పై చర్చలు జరుపుతానని హామీ ఇవ్వడం జరిగింది.

తెలంగాణ మెడికల్ కౌన్సిల్ యొక్క చైర్మన్ మహేష్ కుమార్ తో కూడా మాట్లాడి ఇకపై దాడులను జరగకుండా చూడాలని కోరారు. ధన్వంతరి అనుభవ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు వంగరి విష్ణు నేతృత్వంలో శుక్రవారం ఉదయం ప్రజా భవన్, ప్రజావాణి వేదిక వద్దకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపీ వైద్యుల సమస్యలు విన్నవించారు.

ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొమ్ము రాము, కోశాధికారి డాక్టర్ ఉప్పల రవి కుమార్, సంఘం కన్వీనర్ హరికృష్ణ, కో కన్వీనర్ నరేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు శోభన్ బాబు, మెడికల్ అడ్వైజర్ ఆంజనేయ చారి, అడ్వైజర్ నిరంజన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎఎస్ రెడ్డి, సుప్పాల ఆంజనేయులు, జిల్లా సుధాకర్, కే.ఆర్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి ఉద్యోగులు, అధికారులతో
# టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వర్చ్‌వల్ సమావేశాలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తమ క్షేత్రస్థాయి ఉద్యోగులు, అధికారులతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) ఎండీ వీసీ సజ్జనర్ వర్చ్ వల్ సమావేశాలు నిర్వహించారు. హైదరాబాద్ బస్ భవన్ నుంచి శుక్రవారం ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా ఈ సమావేశాలు జరిగాయి. సంస్థ పనితీరు, సంక్రాంతి ఆపరేషన్స్, ఉద్యోగుల సంక్షేమం, మహాలక్ష్మి-మహిళలకు ఉచిత రవాణా సౌకర్య పథక అమలు, తదితర అంశాలపై ఈ సమావేశాల్లో ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశాల్లో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ సంక్రాంతికి సిబ్బంది అద్భుతంగా పనిచేశారని కొనియాడారు. కుటుంబాలకు దూరంగా ఉండి, పండుగను త్యాగం చేసి మరి.. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చిన ప్రతి ఒక్క సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ఎలక్ట్రిక్ బస్సులను అన్ని రూట్లలో తిప్పడం సాధ్యపడదని, ప్రైవేట్ అద్దె బస్సుల మాదిరిగానే ఎలక్ట్రిక్ బస్సులన్నీ టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలోనే నడుస్తాయని, ఆ బస్సుల ద్వారా వచ్చే టికెట్ ఆదాయం నేరుగా సంస్థకే వస్తోందని వివరించారు. ఆర్టీసీ సిబ్బంది ఆరోగ్య సంరక్షణను దృష్టిలో ఉంచుకుని 'గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్' అనే మహోత్తర కార్యక్రమానికి సంస్థ శ్రీకారం చుట్టామని అన్నారు. గ్రాండ్ హెల్త్ చాలెంజ్ పరీక్షల వల్ల తీవ్రమైన గుండె జబ్బులతో బాధపడుతున్న దాదాపు 800 మంది సిబ్బందికి ప్రాణాపాయం తప్పిందని గుర్తుచేశారు. జీవిత భాగస్వాములు బాగుంటే ఉద్యోగులు మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని భావించి.. జీవిత భాగస్వాములకు వైద్య పరీక్షలు నిర్వహించామని చెప్పారు. సిబ్బందికి మెరుగైన వైద్యం అందించేందుకు తార్నాక ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా మార్చామని వివరించారు. ఈ సమావేశాల్లో సీవోవో డాక్టర్ రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప, వివిధ విభాగాల హెచ్‌వోడీలు శ్రీదేవి, శ్రీధర్, వెంకన్న, విజయభాస్కర్ లతో పాట వర్చ్‌వల్‌గా కరీంనగర్ జోన్ ఈడీ ఖుస్రోషా ఖాన్, గ్రేటర్ హైదరాబాద్ అండ్ హైదరాబాద్ జోన్ ఇన్ చార్జీ ఈడీ రాజశేఖర్, ఆర్ఎంలు, డిప్యూటీ ఆర్ఎంలు, డీఎంలు హాజరయ్యారు.

# పర్యావరణంతోనే మనుగడ

- పర్యావరణ పరిరక్షణ దైవ సంరక్షణతో సమానం
- కాలుష్య నియంత్రణతోనే పర్యావరణ పరిరక్షణ
- పర్యావరణంతో ప్రజలకు మేలు
- చిన్నపిల్లలకు పర్యావరణపై పట్ల అవగాహన కల్పించాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ప్రధాన కార్యదర్శి కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి మరియు ప్రపంచ పర్యావరణ సంస్థ ఉపాధ్యక్షులు కార్యక్రమ నిర్వాహకులు మిట్టపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో హెచ్ ఎండ్ ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సి ఎస్ ఆర్ నిధులతో యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖ్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల చేత పర్యావరణ ప్రతిజ్ఞ చేపించి వారితో మొక్కలు నాటించి ఈ సందర్భంగా జరిగిన సదస్సుల అమెరికా నుంచి వచ్చిన ప్రపంచ పర్యావరణ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి మాట్లాడుతూ భారత మాజీ రాష్ట్రపతి ప్రముఖ పర్యావరణ తత్వవేత్త భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను విద్యార్థుల్లోకానికి ప్రపంచానికి చాటి చెప్పాలన్న ఏకైక లక్ష్యంతో ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ కోసం పని చేస్తూ ఉందన్నారు.ప్రతి ఒక్కరం మన దైనందిన జీవితంలో ప్రకృతి కోసం జీవించాలి ప్రకృతిలోనే జీవించాలి ప్రకృతిని సంరక్షించుకోవాలి అని పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ సంస్థ స్కూల్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ ఏ జోష్ణ రావు మాట్లాడుతూ... దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యం మీద విద్యార్థి లోకం గళం విప్పాలి భవిష్యత్తు తరాలకి మంచి ఆహారాన్ని మంచి ఆరోగ్యాన్ని విద్యను అందించాలంటే పర్యావరణాన్ని పరిరక్షించినప్పుడే సాధ్యమవుతుందన్నారు. గత 12 సంవత్సరాలుగా ప్రపంచ పర్యావరణ సంస్థ ఏ కార్యక్రమం నిర్వహించిన నేను పాల్గొంటూ యువతకు విద్యార్థులకు నిజమైన దేశభక్తి దైవభక్తి పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలోనే ఉందని పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా హెచ్ ఎండ్ ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సంస్థ ప్రతినిధులు హరీష్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వివిధ పాఠశాలల్లో వివిధ కళాశాలలో వివిధ గ్రామాలలో సి ఎస్ ఆర్ నిధులతో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది కానీ వాటి అన్నిటికీ భిన్నంగా ప్రపంచ పర్యావరణ సంస్థ కేవలం ఒక్కరోజు కార్యక్రమం నిర్వహించడం ప్రతిరోజు ప్రతి విద్యార్థికి పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడం చాలా గొప్ప కార్యక్రమంగా మా సంస్థ భావిస్తుంది మా సంస్థ ఉద్యోగులు మా సమస్య డైరెక్టర్లు తప్పకుండా ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న అన్ని కార్యక్రమాలకు మా వంతు తోడ్పాటు ఎప్పటికీ ఉంటుందని ఇది కేవలం ప్రారంభం మాత్రమే అని ముందు ముందు మరింత పెద్ద ఎత్తున పర్యావరణ పరిరక్షణ కోసం యువత విద్యార్థులు అందరం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ భద్ర మాట్లాడుతూ రోజుకు సగటున దేశంలో ఆరు నుంచి 20వేల మంది వివిధ రకాల కాలుష్యం వాయు కాలుష్యం జల కాలుష్యం భూమి కాలుష్యం ధ్వని కాలుష్యం మూలంగా చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలు తెలుపుతున్నాయి, ముఖ్యంగా భారతదేశం లాంటి మన అత్యధిక జనాభా ఉన్న దేశంలో ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం మూలంగా అనేక రకాల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. నేడు ప్రతి ఇంటిలో ప్రతి వీధిలో ఎవరో ఒకరు ఏదో ఒక సందర్భంలో హాస్పటల్లో చేరి మందులతో జీవితాన్ని వెళ్ళగాల్సిన పరిస్థితి ఏర్పడింది దీని నుంచి మనందరం బయటపడాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది ముఖ్యంగా విద్యార్థులపై ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ సంస్థ ఈచ్ వన్ టీచ్ వన్ ప్లాంట్ వన్ కార్యక్రమాన్ని 12 సంవత్సరాల క్రితం ప్రారంభించడం జరిగిందన్నారు నేడు ఢిల్లీ మహానగరం ప్రపంచంలోనే అత్యంత కాలుష్యభరితమైన నగరంగా ఉండడం భారత పౌరులమైన మనందరికీ ఎంతో బాధాకరమైనది ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు మనకు తెలిసి తెలియక అనేక రకాల ప్లాస్టిక్ వ్యర్థాలను వివిధ రకాల ఆహార పదార్థాల ద్వారా తీసుకోవడం మూలంగా అనేక రకాల ఆరోగ్య సమస్యలు మనందరికీ వస్తున్నాయి ముఖ్యంగా చిన్నపిల్లలలో గర్భిణీ మహిళలలో అనేక మానసిక శారీరక వైకల్యాలు మనం చూస్తున్నాం దేశంలో రోజురోజుకీ ఆరోగ్య సమస్యలు విపరీతంగా పెరిగిపోతుంది వీటన్నిటికీ మూల కారణం మనమందరం ప్రకృతికి దూరంగా వికృతికి దగ్గరగా జీవించడం మూలంగా అవుతుంది భవిష్యత్తు తలుచుకుంటేనే భయం వేస్తుంది .అందుకోసం భవిష్యత్తు తరాల కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ బడులను గుడులను పర్యావరణ పరిరక్షణ సంరక్షణ కేంద్రాలుగా భావిస్తుందన్నారు. ప్రపంచ పర్యావరణ సంస్థ కోశాధికారి భారత ప్రభుత్వం ఆహార పంపిణీ సలహా మండలి సభ్యులు రిజ్వాన్ అహ్మద్ మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యం భూతం నుంచి జీవజాతిని మానవజాతిని సంరక్షించుకోకపోతే మన జీవితాన్ని ప్రతిరోజు కూడా మనం డబ్బులు ఇచ్చి జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది ఇప్పటికి అనేక రకాల కార్పొరేట్ హాస్పిటల్స్ విచ్చలవిడిగా మందుల మాఫియా దేశంలో పెరిగి పోతుంది అన్ని దేశాలు అన్ని ప్రాంతాలు ప్రజలందరూ కలిసికట్టుగా ఈ కాలుష్య భూతం నుంచి ఎవరికి వారు స్వచ్ఛందంగా కాపాడుకుంటూ ప్రకృతిని సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్ ఉపాధ్యక్షుడు ఆర్ వినోద్ రెడ్డి రామకృష్ణ శంకర్ ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల హెచ్ఎం నాగభూషణం చారి పాఠశాల కళాశాల లెక్చరర్లు ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణాన్ని పరిరక్షిస్తామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ సందర్భంగా విద్యార్థులు వారి హృదయం మీద చేయి వేసి పవిత్ర హృదయంతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈరోజు నుంచి ప్రతిరోజు పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ప్రపంచ పర్యావరణ సంస్థ ఉద్యమంలో భాగస్వామ్యం అవుతామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతుల ప్రధాన మహోత్సవం నిర్వహించారు విజేతలకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మెమోరియల్ అవార్డుతో సర్టిఫికెట్ తో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులు పెద్ద మొత్తంలో పాల్గొని పర్యావరణ పరిరక్షణ స్లొగన్స్ ఇవ్వడం జరిగింది.

## ఆపరేషన్ 'అరణ్య'పై
# పవన్ కళ్యాణ్ ప్రశంసలు

- ఎర్రచందనం సంరక్షణపై డిప్యూటీ సీఎం కీలక నిర్ణయాలు
- ఎక్స్ ట్వీట్ ద్వారా అటవీశాఖ ఉన్నతాధికారులకు అభినందనలు

గుంటూరు జిల్లా, సూర్య బ్యూరో: ఎర్రచందనం స్మగ్లర్ల భరతం పట్టిన 'ఆపరేషన్ అరణ్య' విజయవంతం పట్ల ఆటవీశాఖ పనితీరును ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ మెచ్చుకున్నారు. ఎర్రచందనం ఒక అరుదైన జాతి, దాని పరిరక్షణ చాలా ముఖ్యమని ఆయన తెలిపారు. ఎర్రచందనం సంరక్షణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పవన్ కళ్యాణ్ శుక్రవారం ట్వీట్ చేశారు. 195 ఎర్రచందనం దుంగలను గుర్తించి స్వాధీనం చేసుకోవడంలో ఏపీ అటవీ శాఖ, రెడ్ శాండల్స్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషించారని అన్నారు.

# వైసీపీతో సంబంధం లేదు

- సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ప్రముఖ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మను ఒంగోలు పోలీసులు ఐదు గంటలుగా విచారణ చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ప్రతిపక్షనేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ ఫొటోలు మార్ఫింగ్ చేసిన కేసు లో ఆర్జీవీని శుక్రవారం మధ్యాహ్నం నుంచీ పోలీసులు విచారిస్తున్నారు. కూటమి నేతల ఫొటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్‌లో పోస్టు చేయడంపై పోలీసులు ప్రశ్నలు సంధిస్తున్నారు. ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో న్యాయవాది సమక్షంలో విచారణ జరుగుతోంది. అయితే మార్ఫింగ్ ఫొటోలను తన ఎక్స్ ఖాతా నుంచే పోస్టు చేసినట్లు విచారణలో ఆర్జీవీ ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. వ్యూహం సినిమా ప్రమోషన్‌లో భాగంగానే అలా చేశానని వర్మ అంగీకరించినట్లు సమాచారం. మార్ఫింగ్‌కు, వైసీపీ నేతలకూ ఎలాంటి సంబంధం లేదని ఒంగోలు పోలీసులకు వర్మ చెప్పినట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్ నుంచి రూ.2 కోట్లు ఆర్జీవీకి కేటాయించడంపైనా ఒంగోలు పోలీసులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. రూ.2 కోట్ల కేటాయింపుపై మాత్రం ఆయన నోరు విప్పనట్లు తెలుస్తోంది. వైసీపీ నేతలతో ఉన్న సంబంధాలపైనా ఆరా తీస్తున్నారు. అయితే వైసీపీ నేతలతో వ్యక్తిగత పరిచయాలు మాత్రమే ఉన్నాయని ఆర్జీవీ సమాధానం చెప్పినట్లు సమాచారం అందుతోంది. ఈరోజు విచారణకు వచ్చే ముందు వైసీపీ నాయకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని కలవడంపైనా ప్రశ్నలు సంధించారు. కాగా, మరో నాలుగైదు గంటలపాటు ఆర్జీవీని పోలీసులు విచారించనున్నట్లు తెలుస్తోంది.

## ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

అమరావతి: ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తేదీ వచ్చేసింది. ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. 24న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. దాదాపు మూడు వారాల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. సెలవులతో కలుపుకుని 20 రోజుల పాటు సభ నిర్వహించే యోచనలో ఉన్నట్లు సమాచారం. మొదటి రోజు బీఏసీ తర్వాత సభ ఎన్ని రోజులు నిర్వహించాలనే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఈనెల 28న శుక్రవారం 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి గాను సభలో ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాలకు మంత్రులు తమ శాఖల్లో అడిగిన ప్రశ్నలకు పూర్తిస్థాయి సబ్జెక్టుతో హాజరుకావాలంటూ ఆదేశాలు జారీ అయ్యాయి.

**ఎమ్మెల్యేలకు అవగాహన తరగతులు...**

అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఈ నెల 22, 23 తేదీల్లో ఎమ్మెల్యేలకు ఓరియంటేషన్ (అవగాహన) తరగతులు జరుగనున్నాయి. రెండు రోజుల పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వర్క్ షాప్ జరుగనుంది. కొత్తగా వచ్చిన వారికి సభా నియమాలు, సభలో సభ్యుల పనితీరు, వ్యవహార శైలి, సభా మర్యాదలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. మొదటి రోజు ఎమ్మెల్యేల అవగాహనా తరగతుల కార్యక్రమానికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హాజరయ్యే అవకాశం ఉంది. అయితే అమరావతికి ఓం బిర్లా వస్తారా.. లేదా వర్చువల్‌గా పాల్గొంటారా అనే అంశంపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ ఓరియంటేషన్ కార్యక్రమానికి భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు హాజరయ్యే అవకాశం ఉంది.

# మీ మనసు చెప్పింది వినండి

- హీరో, డైరక్టర్, స్క్రీన్ రైటర్ విశ్వక్ సేన్
- విజ్ఞాన్స్ మహోత్సవ్‌లో 'లైలా' సినిమా యూనిట్ సందడి



గుంటూరు జిల్లా, సూర్య బ్యూరో : విద్యార్థులందరూ మీ మనసు చెప్పింది మాత్రమే వినండని హీరో, డైరక్టర్, స్క్రీన్ రైటర్ విశ్వక్ సేన్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరుగుతున్న జాతీయ స్థాయి విజ్ఞాన్స్ మహోత్సవ్ 2కె25లో భాగంగా రెండో రోజు " లైలా " సినిమా యూనిట్ సందడి చేసింది. సినిమా ప్రమో షన్స్‌లో భాగంగా హీరో, డైరక్టర్, స్క్రీన్ రైటర్ విశ్వక్ సేన్ విజ్ఞాన్స్ మహోత్సవ్‌కు విచ్చేసి స్టెప్పులతో అలరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సినిమా హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ ఈ నెల 14న సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందన్నారు. విద్యార్థులందరూ లైలా సినిమాను ఆదరించి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పణలో షైన్ స్క్రీన్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో సాహు గారపాటి నిర్మించారని వెల్లడించారు. ఈ చిత్రాన్ని కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించామన్నారు. ఈ సినిమాలో యాక్షన్ ఎపిసోడ్స్, ఎమోషన్స్, డ్రామా ప్రేక్షకులందరికీ నచ్చుతాయన్నారు. ఈ సినిమా తన మనసుకు బాగా దగ్గరైన సినిమానని తెలియజేసారు. ఈ సినిమాలో తన పాత్ర ఇప్పటివరకు చేసిన పాత్రల కంటే వైవిధ్యభరితమైనదని తెలియజేసారు. మొట్టమొదటి సారిగా లైలా అనే అమ్మాయి పాత్రధారణలో నటించానని పేర్కొన్నారు. ఈ సినిమాకి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించగా, మ్యూజిక్ డైరెక్టర్‌గా లియోన్ జేమ్స్, సినిమాటోగ్రఫీ రిచర్డ్ ప్రసాద్, ఎడిటర్‌గా సాగర్, రైటర్‌గా వాసుదేవ మూర్తి పనిచేశారని వెల్లడించారు. అనంతరం లైలా సినిమా యూనిట్ విద్యార్థులతో సెల్ఫీలు దిగారు.

# ఆర్టీజీఎస్ పనితీరు ఆదర్శనీయం

- బోత్సావానా ప్రభుత్వ సలహాదారు అర్బన్ బసిమా దబుత




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆర్టీజీఎస్ పనితీరు ఆదర్శనీయమని ఆఫ్రికా దేశాల్లో ఒకటైన బోత్సవానా దేశ ప్రతినిధులు ప్రశంసించారు. బోత్సావాన దేశ ప్రభుత్వ సలహాదారు అర్బన్ బసిమా దబుతా శుక్రవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రాన్ని సందర్శించారు. ఆర్టీజీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె. దినేష్ కుమార్ ఆయనకు స్వాగతం పలికి, ఆర్టీజీఎస్ పనితీరు గురించి వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల నుంచి ఆర్టీజీఎస్ వ్యవస్థ రూపుదిద్దుకుందని, అటు ప్రభుత్వానికి, ఇటు పౌరులకు మధ్య ఈ సంస్థ ఒక వారధిగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న మెరుగైన సేవలు అందించడంలో ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారాన్ని అందిస్తుందని చెప్పారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల మధ్య ఉన్న డేటా అనుసంధానం చేసి ఒక డేటా లేక్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ సేవలను మరింత సరళతరం చేయడంలో ఈ సంస్థ దోహదపడుతోందని వివరించారు. డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డ్రోన్స్ తదితర సాంకేతి సదుపాయలన్నీ ఉపయోగించుకోవడానికి ప్రత్యేక హబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఒకే చోట అన్ని సేవలు సులభంగా పొందేలా ప్రభుత్వం ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్‌ను అందిస్తోందని చెప్పారు. ఇందులో ప్రస్తుతం 161 సేవలు అందిస్తున్నామని, తదుపరి అన్ని రకాల సేవలు ఇందులోనే పౌరులు పొందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. బోత్సవానా ప్రభుత్వ సలహాదారు బసిమా దబుతా మాట్లాడుతూ ఆర్టీజీఎస్ పనితీరు గురించి విని తాము ఈ కేంద్రాన్ని సందర్శించి స్వయంగా దీని పని తీరు తెలుసుకోవాలని వచ్చామన్నారు. ఈ సంస్థ పనితీరు అద్భుతంగా, ఆదర్శనీయంగా ఉందని చెప్పారు. తమ దేశంలో కూడా పౌరులకు మెరుగైన సేవలందించేలా ఈ తరహా వ్యవస్థ ఏర్పాటు చేసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఆర్టీజీఎస్ డిప్యూటీ సీఈఓ మాధురి తదితరులు పాల్గొన్నారు.



# పెద్దన్న నిర్ణయంతో

# వలసల సలసల

**అక్రమంగా దేశంలో ఉన్న వారిని తిప్పిపంపాలన్న అమెరికా నిర్ణయం**

**ప్రత్యేక ఆర్మీ విమానాల్లో భారత్ కు పంపుతున్న ట్రంప్ సర్కార్**

**ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా 7.25 లక్షల మంది భారతీయులు**

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేస్తున్నారు. అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. సరైన పత్రాల్లేకుండా దేశంలోకి దొడ్డిదారిన ప్రవేశించి నివాసముంటున్న వారిని పెద్దఎత్తున స్వదేశాలకు తిప్పి పంపుతున్నారు (డిపోర్టేషన్). ఇందుకోసం సైనిక విమానాల్ని వినియోగిస్తున్నారు. ఈ విమానాల్ని తమ భూభాగంలోకి అనుమతించేది లేదని బెదిరిస్తున్న దేశాలపై ఆంక్షల కొరడా ఝళిపించి దారికి తెచ్చుకుంటున్నారు. దీంతో మధ్య దక్షిణ అమెరికా దేశాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. సరిహద్దున ఉన్న మెక్సికోతోపాటు బ్రెజిల్, కొలంబియా, గ్వాటెమాలా, హొండూరస్, ఎల్సాల్వడార్ వంటి దేశాలు అమెరికా చర్యలపై ఆక్రోశం వెళ్లగక్కుతున్నాయి. తమ దేశ వాసుల్ని గొలుసులతో బంధించి.. అమానవీయంగా సైనిక విమానాల్లో తరలిస్తున్నారంటూ మండిపడుతున్నాయి.**

**ఇప్పటికే పలు సమస్యలతో సతమతమవుతున్న ఈ దేశాలు ఇలా వెనక్కి వచ్చిన వారికి సౌకర్యాలను కల్పించలేక తలలు పట్టుకుంటున్నాయి. డిపోర్టేషన్కు సైన్యాన్ని వినియోగించడంపై దేశీయంగా నిరసనలు వ్యక్తమవుతున్నా.. వలసదారుల్ని పంపేస్తే అమెరికాలో వివిధ పనులు చేసేవారు లేకుండా పోతారని, వారిని వెనక్కి పంపడంలో సున్నితంగా వ్యవహరించాల్సి ఉందని పలువురు సూచిస్తున్నా.. ట్రంప్ సర్కారు వెనక్కి తగ్గడం లేదు. దీంతో సరైన పత్రాల్లేకుండా అమెరికాలో ఉంటున్న లక్షల మంది వణికిపోతున్నారు.**

అమెరికా ఎంతో అభివృద్ధి చెందిన దేశం. దీంతో అనేక ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. ఈ క్రమంలోనే ప్రపంచ దేశాల్లోని ప్రజలు అమెరికాలో ఉద్యోగం చేసేందుకు.. అక్కడే స్థిరపడేందుకు ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అయితే అమెరికాలోకి ఏటా ఎంత మందిని అనుమతించాలి అనేది అక్కడి ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఒక్కో దేశానికి సంవత్సరానికి కొన్ని వర్కింగ్ వీసాలు మంజూరు చేస్తుంది. అయితే చాలా మంది వీసాలు దొరక్క.. అక్రమ మార్గాల్లో సరిహద్దులు దాటి అమెరికాలోకి ప్రవేశిస్తూ ఉంటారు. ఇలాంటి వారు అధికారులకు దొరికిపోయి.. జైలు జీవితం అనుభవించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే అమెరికాలో నివసిస్తున్న అక్రమ వలస దారుల్లో భారతీయులు మూడో స్థానంలో ఉన్నట్లు తాజాగా సర్వే తెలిపింది. అయితే అమెరికాలో మెరుగైన జీవనోపాధి, విస్తృత అవకాశాల కారణంగానే వివిధ దేశాల నుంచి ఎలాగైనా ఆ దేశంలోకి వెళ్లాలని ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా ప్యూ రీసెర్చ్ సెంటర్ నిర్వహించిన ఓ అధ్యయనంలో అమెరికాలో నివసిస్తున్న అక్రమ వలసదారుల జనాభాలో భారతీయులు మూడో స్థానంలో ఉన్నట్లు తేలింది. వాషింగ్టన్కు చెందిన థింక్ ట్యాంక్ నిర్వహించిన అధ్యయనం ప్రకారం.. అమెరికాలో ప్రస్తుతం 7.25 లక్షల మంది భారతీయులు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నివసిస్తున్నారని తేలింది.

**అణచివేత ప్రారంభం**


అమెరికాలో అక్రమ వలసదారులపై అణచివేత ప్రారంభమైంది. డాలర్ల మోజులో అభద్రత, భయంతో జీవిస్తూ వచ్చిన అక్రమ వలసదారులు ఇక ఇండియాకు వచ్చేస్తున్నారు. చరిత్రలో తొలిసారిగా మిలిటరీ విమానాల్లో అక్రమ వలసదారుల్ని స్వదేశాలకు తరలించే ప్రక్రియ ప్రారంభించింది. అమెరికా సీ 17 యుద్ధ విమానంలో 205 మంది వలసదారుల్ని ఇండియాకు తరలించారు. శాన్ ఆంటోనియో నుంచి బయలుదేరిన తొలి విమానం అమృత్సర్లో ల్యాండ్ అయింది. తొలి దశలో 20 వేలమంది భారతీయుల్ని తరలించేందుకు అమెరికా సిద్ధమైంది. తొలి విమానం అమృతసర్కే ఎందుకంటే ఆ దేశంలో అక్రమంగా వలస ఉంటున్నవారిలో అగ్రస్థానం పంజాబీలు కాగా రెండో స్థానంలో గుజరాతీలున్నారు. వీళ్ళంతా వేర్వేరు సమయాల్లో డంకీ రూట్లో అక్కడికి వలసవెళ్లినవాళ్లే. అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్ఫోర్స్మెంట్ మొత్తం 20 వేల మంది డాక్యుమెంట్లు లేని భారతీయుల జాబితాను రూపొందించింది. ముందుగా టెక్సాస్లోని ఎల్ పాసూ, కాలిఫోర్నియాలోని శాన్ డియాగో నుంచి 5 వేలమందిని బహిష్కరించాలని పెంటగాన్ నిర్ణయించింది

## గుర్తించే పనిలో ట్రంప్ యంత్రాంగం

అక్రమ వలసదారుల్ని గుర్తించే పనిలో ట్రంప్ యంత్రాంగం పెద్ద ఎత్తున నిమగ్నమై ఉంది. ఇందుకోసం ప్రత్యేక బృందాలు పని చేస్తున్నాయి. వలస సేవలు, హోంలాండ్ భద్రత, ఎఫ్బీఐ, డ్రగ్ ఎన్ఫోర్స్మెంట్, బ్యూరో ఆఫ్ ఆల్కహాల్, పొగాకు, ఆయుధాలు, పేలుడు పదార్థాల అధికారులు ఈ గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారు. అక్రమ వలసదారులు పనిచేసే చోట్ల నిఘా వేసి మరీ పట్టుకుంటున్నారు. వారిని ప్రత్యేక విమానాల్లో తిప్పి పంపుతున్నారు. ఇందుకోసం సీ-17 సైనిక కార్గో విమానాలను వినియోగిస్తున్నారు. ట్రంప్ బాధ్యతలు చేపట్టిన వెంటనే దేశ దక్షిణ సరిహద్దు ప్రాంతంలో జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించారు. అక్రమ వలసదారులకు అడ్డుకట్ట వేయడానికి శాండియాగో, ఎల్పాసోల్లో 1,500 మంది సైనికులను అమెరికా మోహరించింది.

**విద్యార్థుల్లో భయం..**

వివిధ దేశాలకు చెందిన లక్షల మంది విద్యార్థులు ఎఫ్-1 వీసాలపై అమెరికాకు వచ్చి.. చదువు ఖర్చుల కోసం కళాశాలల బయట పార్ట్టైం ఉద్యోగాలు చేసుకుంటున్నారు. ప్రభుత్వ యంత్రాంగం తీసుకుంటున్న తాజా చర్యలతో ఈ విద్యార్థులూ హడలిపోతున్నారు. ప్రభుత్వం తమను ఎక్కడ లక్ష్యంగా చేసుకుంటుందోనని ఆందోళన చెందుతున్నారు.




**డంకీ రూట్?**

విదేశాలకు అక్రమంగా వెళ్లేందుకు అనుసరించే మార్గాన్నే 'డంకీ' రూట్గా వ్యవహరిస్తుంటారు. ఇది పంజాబీ వాడుక భాష నుంచి వచ్చింది. అంటే ఎటువంటి ప్రణాళిక లేకుండా ఒకచోట నుంచి మరోచోటకు వెళ్లడం. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, షిప్ కంటైనర్లు, వాహనాల్లో రహస్య కంపార్టుమెంట్లలో దేశ సరిహద్దులు దాటిస్తారు. ఇందుకోసం భారీ మొత్తంలో ఏజెంట్లు డబ్బులు వసూలు చేస్తారు. ప్రమాదకర పరిస్థితుల్లో అంతర్జాతీయ సరిహద్దులు దాటించుకుంటూ చట్టవిరుద్ధంగా ఓ దేశంలోకి పంపించేందుకు ప్రయత్నాలు చేస్తారు యూరోపియన్ యూనియన్ ఇచ్చే షెంజెన్ టూరిస్టు వీసాతో ఈ పద్ధతి మొదలవుతుంది. దీనివల్ల 26 దేశాల్లో తిరిగేందుకు వీలుంటుంది. నకిలీ దస్త్రాలు లేదా వాహనాల్లో రహస్యంగా యూకే లేదా అమెరికా దేశాలకు వెళ్లేందుకు అక్కడ కన్సల్టెంట్ల సాయం తీసుకుంటారు. ఏ దేశంలోకి అక్రమంగా ప్రవేశించాలన్నా ఈ తరహా పద్ధతిని ఉపయోగిస్తారు.

**ఛార్టర్ ఫ్లైట్స్లో**

అమెరికా లో అక్రమంగా నివసిస్తున్న భారతీయ వలసదారులను ఛార్టర్ ఫ్లైట్స్లో తిరిగి భారత్కు పంపిస్తున్నట్లు అమెరికా హోం ల్యాండ్ సెక్యూరిటీ విభాగం తెలిపింది. దీనికి భారత ప్రభుత్వం సహకరిస్తుందని, అక్టోబర్ 22న ఒక ఛార్టర్డ్ విమానాన్ని భారత్కు పంపినట్లు చెప్పింది. చట్టవిరుద్ధంగా ఉంటున్న భారతీయులను వేగంగా వారి స్వదేశానికి తరలిస్తామని అమెరికా హోం ల్యాండ్ సెక్యూరిటీ విభాగం ఉన్నతాధికారి క్రిస్టీ ఒక ప్రకటనలో తెలిపారు. వలస



వచ్చిన ప్రజలు స్మగ్లర్ల చేతిలో బందీలు కాకుండా ఉండేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. 2024 ఆర్థిక సంవత్సరంలో భారత్ సహా 145 దేశాలకు చెందిన 1లక్షా 60 వేల మందిని 495 అంతర్జాతీయ విమానాల్లో వారి స్వదేశానికి పంపినట్లు అమెరికా హోం ల్యాండ్ సెక్యూరిటీ విభాగం ప్రకటించింది. వారిలో భారత్ తో పాటు కొలంబియా, ఈక్వెడార్, పెరూ, ఈజిప్ట్, మారిటానియా, సెనెగల్, ఉజ్బెకిస్థాన్, చైనా దేశాల పౌరులు ఉన్నారు.

**ఖర్చు తడిపిమోపెడు**

ఎన్నడూ లేనంత ఖర్చు పెట్టి వలసదారుల్ని ఆయా దేశాలకు యుద్ధ విమానాల్లో తరలింపు ప్రారంభించింది. పౌర విమానాల్లో కాకుండా వలసదారులను అమెరికా ప్రత్యేక సైనిక విమానాల్లో తరలిస్తుండటంతోనే ఎక్కువగా ఖర్చవుతోందన్న వాదన వినిపిస్తోంది. తాజాగా 205 మంది భారతీయులతో కూడిన మిలిటరీ విమానం బయల్దేరింది. ఈ విమాన ఖర్చు గంటకు కొన్ని వేల డాలర్లని అమెరికా అధికారులు చెబుతున్నారు. అమెరికా నుంచి ఇండియాకు తరలించేందుకు ఒక్కొక్కరిపై 4 వేల 675 డాలర్లు అంటే 4 లక్షల 6 వేల రూపాయలు ఖర్చు చేస్తోంది. తొలి దశలో వచ్చిన 205 మందిపై అప్పుడే 8 కోట్ల 33 లక్షల రూపాయలు వెచ్చించింది. మొత్తం 7.25 లక్షల మందిని తరలించేందుకు వేల కోట్లు ఖర్చు పెట్టేందుకు సిద్ధమైంది.


**సత్య ఎంవిఎస్**
**హైదరాబాద్**

## డేరియన్ గ్యాప్?



కొలంబియా-పనామాల మధ్య ఉన్న దట్టమైన అడవి ప్రాంతమే డేరియన్ గ్యాప్ 60 మైళ్లు (97కి.మీ) ఉండే ఈ అభయారణ్యంలో నిటారైన కొండలు, లోయలు, వేగంగా ప్రవహించే నదులు ఉంటాయి. విషపూరిత సర్పాలు, క్రూరమృగాలు, ఎల్లప్పుడూ ప్రతికూల వాతావరణం, చిత్తడి నేలలతో కూడిన ఈ ప్రాంతంలో రోడ్డు అనే మాటే ఉండదు. అందుకే ఈ దుర్భేద్యమైన ప్రాంతంలో మకాం వేసిన నేర ముఠాలు.. మాదకద్రవ్యాల వ్యాపారం, మానవ అక్రమ రవాణాతోపాటు వలసదారుల దోపిడీకి కేంద్రాలుగా మార్చుకున్నాయి.

అమెరికాలోకి అక్రమంగా తరలించే మానవ అక్రమ రవాణా ముఠాలు డేరియన్ గ్యాప్ను ప్రధాన మార్గంగా ఎంచుకుంటాయి. దీన్ని దాటేందుకు ఏడు నుంచి 15రోజుల సమయం పడుతుంది. వీసా తేలికగా వచ్చే పనామా, కోస్టారికా, ఎల్ సాల్వడార్, గ్వాటెమాల వంటి మధ్య అమెరికా దేశాలకు తొలుత తీసుకెళ్తాయి. మానవ అక్రమ రవాణా ముఠాల సాయంతో అక్కడి నుంచి మెక్సికో, అటునుంచి అమెరికాలోకి పంపించే ప్రయత్నం చేస్తాయి. అనారోగ్యం, దాడులు కారణంగా మార్గమధ్యంలో అనేకమంది ప్రాణాలు కోల్పోతుంటారు. మహిళలపై డ్రగ్స్ ముఠాల అఘాయిత్యాలు అనేకం. ఎదిరిస్తే ప్రాణాలు పోయినట్లే.



## శ్రేయస్ కాన్ఫిడెన్స్ అదుర్స్.. పక్కన పెట్టొద్దు: జహీర్ ఖాన్



ఇంగ్లండ్తో తొలి వన్డే మ్యాచ్లో భారత్ ఘన విజయం సాధించింది. శుభ్మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ హాఫ్ సెంచరీలు సాధించారు. విరాట్ కోహ్లీ కి మోకాలి వాపు కారణంగా తుది జట్టులోకి శ్రేయస్ వచ్చాడు. ఈ విషయాన్ని అతడే మ్యాచ్ అనంతరం వెల్లడించాడు. అద్భుతమైన హాఫ్ సెంచరీతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. శ్రేయస్ ఆత్మవిశ్వాసం అద్భుతమని.. తదుపరి మ్యాచుల్లోనూ ఇలాగే కొనసాగిస్తే బాగుంటుందని భారత మాజీ పేసర్ జహీర్ ఖాన్ వ్యాఖ్యానించాడు. రెండో వన్డే నాటికి విరాట్ సిద్ధమవుతాడని ఇప్పటికే వైస్ కెప్టెన్ గిల్ వెల్లడించిన సంగతి తెలిసిందే. "ప్రతిఒక్కరూ శ్రేయస్ ఇన్నింగ్స్ గురించి మాట్లాడుతున్నారు. కానీ, అతడు ఎదురుదాడి చేసిన తీరు అద్భుతం. అప్పటికే భారత్ రెండు వికెట్లను కోల్పోయి ఉంది. ఆ సమయంలో ఎవరైనా సరే కాస్త నెమ్మదిగా ఆడేందుకు ప్రయత్నిస్తారు. కానీ, శ్రేయస్ కాన్ఫిడెన్స్ స్థాయి అద్భుతంగా ఉండటంతో ప్రత్యర్థిపై దూకుడు ప్రదర్శించాడు. పిచ్ నుంచి బౌలర్లకు కాస్త సహకారం లభిస్తోంది. అలాంటప్పుడు లక్ష్య ఛేదన విషయంలో మేం వెనకడుగు వేసేదే లేదంటూ శ్రేయస్ ముందుకుసాగాడు. శుభ్మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ పార్టనర్షిప్ జట్టు విజయంలో కీలకం. అందుకే, మంచి ఫామ్లో ఉన్న బ్యాటర్ను పక్కనపెట్టడం సరైంది కాదు" అని జహీర్ వెల్లడించాడు.

**ఎలా పక్కన పెడతారు?: చోప్రా**

"శ్రేయస్ అయ్యర్ తన స్థానంపై చేసిన వ్యాఖ్యలను తలకెక్కించుకోవడానికి ప్రయత్నిస్తున్నా. కోహ్లీ ఫిట్గా లేకపోవడంతో శ్రేయస్కు అవకాశం వచ్చింది. అయితే, వన్డే ప్రపంచకప్లో నాలుగో స్థానంలో వచ్చి 500ం పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్ శ్రేయస్. అలాంటి ప్లేయర్ను ఎలా బెంచ్కే పరిమితం చేస్తారు? అతడు లేకపోతే ఎవరు సెకండ్ డౌన్లో వస్తారు? విరాట్ కోహ్లీ ఆడతాడా? లేకపోతే గిల్ను నాలుగో ప్లేస్లోకి పంపిస్తారా?" అని భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా పోస్టు చేశాడు.

## కోహ్లీ కారణంగా అయ్యర్, జైస్వాల్ కెరీర్ నాశనం ?



టీమిండియా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య వన్డే సిరీస్ ప్రస్తుతం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ టోర్నమెంట్ లో మొదటి వన్డే గెలిచిన టీమిండియా రెండో వన్డేలో గెలిచి సిరీస్ కైవసం చేసుకోవాలని ప్రయత్నాలు చేస్తోంది. టీమిండియా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య రెండవ వన్డే మ్యాచ్ ఎల్లుండి జరగనుంది. అంటే ఫిబ్రవరి 9వ తేదీన కటక్ లోని భారామతి స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. ఇప్పటివరకు కటక్ లో ఆడిన వన్డేలలో టీమిండియా కు మంచి రికార్డే ఉంది. అయితే కటక్ వేదికగా.. జరగబోయే రెండో వన్డే మ్యాచ్లో టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ రీసెంట్ ఇవ్వబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మోకాలి గాయంతో మొదటి వండేకు దూరమైన విరాట్ కోహ్లీ ఫిట్ అయ్యాడని తెలుస్తోంది. ఒకవేళ విరాట్ కోహ్లీ రెండో వన్డే ఆడితే%ొ% మొదటి వన్డేలో ఆడిన ఏ ప్లేయర్ ను తీసివేయాల్సి వస్తుంది అనే దానిపై కొత్తగా చర్చ జరుగుతోంది. విరాట్ కోహ్లీ గాయంతో మొదటి వన్డేకు దూరం కావడంతో శ్రేయస్ అయ్యర్ ను చివరి క్షణంలో రంగంలోకి తీసుకువచ్చాడు కెప్టెన్ రోహిత్ శర్మ. అయితే చివరి క్షణంలో టీమిండియాలోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్%ొ% 50 పరుగులు చేసి అద్భుతంగా రాణించాడు. ఇంగ్లాండ్ బౌలర్లకు చుక్కలు చూపించి%ొ% టీమిండియాను గెలిపించాడు శ్రేయస్ అయ్యర్. ఒకానొక సమయంలో విరాట్ కోహ్లీ కంటే శ్రేయస్ అయ్యర్ బాగా ఆడాడని%ొ% అందరూ అనుకునేలా చేశాడు.కాబట్టి రెండవ వన్డేలో విరాట్ కోహ్లీ జట్టులోకి వచ్చినప్పటికీ కూడా శ్రేయస్ అయ్యర్ జట్టులో ఉంటాడని అందరూ అంటున్నారు. అయితే మొదటి వన్డే మ్యాచ్లో ఓపెనర్ గా వచ్చిన యశస్వి జైస్వాల్ ను రెండో వన్డేలో దూరం పెట్టబోతున్నారట. ఓపెనర్ గా గిల్ కు అవకాశం ఇచ్చే ఛాన్సులు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అప్పుడు విరాట్ కోహ్లీ మళ్లీ మొదటి వికెట్ కు బ్యాటింగ్ చేయవచ్చు. ఇక విరాట్ కోహ్లీ తర్వాత శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ చేసే ఛాన్సులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొత్తానికి విరాట్ కోహ్లీ%ొ% రీ ఎంట్రీ తో%ొ% ఈ ఇద్దరు యంగ్ క్రికెటర్ల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. చివరి క్షణంలో శ్రేయస్ అయ్యర్ ఆడతాడా లేదా జైస్వాల్ ఆడతాడా..? అనే టెన్షన్ కూడా ఉంది. ఇక ఈ విషయంపై కొంతమంది సీనియర్ క్రికెటర్లు భిన్నంగా స్పందిస్తున్నారు. సీనియర్ క్రికెటర్ అయిన విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ తీసుకుంటే%ొ% యంగ్ క్రికెటర్లకు మంచి అవకాశాలు వస్తాయని కూడా అంటున్నారు. ఇది ఇలా ఉండగా.. టీమిండియా ప్లేయర్ విరాట్ కోహ్లీ మొదటి వన్డే ఆడకపోవడంతో%ొ% శ్రేయస్ అయ్యర్ ప్రతాపం ఏంటో అందరూ చూశారు. దీంతో.. ఇప్పుడు అందరూ శ్రేయస్ అయ్యర్ జపం చేస్తున్నారు.

## సౌతాఫ్రికా టీ20 ఫైనల్స్లో సన్ రైజర్స్.. వరుసగా మూడోసారి!




సౌతాఫ్రికా టీ20 లీగ్లో సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టు వరుసగా మూడోసారి ఫైనల్స్లో అడుగుపెట్టింది. సెంచూరియన్ వేదికగా పార్ల్ రాయల్స్తో గురువారం జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్లో ఘన విజయం సాధించి ఫైనల్స్లో అడుగుపెట్టిం ది. SA20 హిస్టరీలో మూడు సీజన్లలోనూ సన్రైజర్స్ ఫైనల్స్‌బరిలో నిలవడం విశేషం. సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్-పార్ల్ రాయల్స్ మధ్య జరిగిన ఎలిమినేటర్స్ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన రాయల్స్ జట్టు 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. ఆ జట్టు ఓపెనర్ లువాన్-డ్రే ప్రిటోరియస్ 41 బంతుల్లో 8 ఫోర్లు, ఒక సిక్సర్తో 59 పరుగులు చేయగా, రూబిన్ హెర్మాన్ కేవలం 53 బంతుల్లో 8 ఫోర్లు, మూడు సిక్సర్లతో 81 పరుగులతో నాటౌట్గా నిలిచాడు. కెప్టెన్ డేవిడ్ మిల్లర్ (6), దినేష్ కార్తిక్ (2) తక్కువ పరుగులకే పెవిలియన్ బాట పట్టారు.పార్ల్ రాయల్స్ అందించిన 176 పరుగుల లక్ష్యాన్ని సన్రైజర్స్ జట్టు కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. ఓపెనర్ టోనీ డి జోర్జి బౌండరీలతో పార్ల్ రాయల్స్ బౌలర్లకు చుక్కలు చూయించాడు. టోనీ 49 బంతుల్లో 11 ఫోర్లు, రెండు సిక్సర్లతో 78 పరుగులు చేసి అవుటయ్యాడు. టోనీతో పాటు జోర్డాన్ హెర్మాన్ 48 బంతుల్లో నాలుగు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 69 పరుగులు బాదాడు. దాంతో సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టు 19.2 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసి ఫైనల్స్లో అడుగుపెట్టింది. సౌతాఫ్రికా టీ20 లీగ్ 2023లో ప్రారంభం కాగా వరుసగా మూడు సీజన్లలోనూ సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ ఫైనల్స్లో నిలిచింది. 2023లో ప్రిటోరియా క్యాపిటల్స్పై, 2024లో డర్బన్ సూపర్ జెయింట్స్పై విజయం సాధించి వరుసగా రెండుసార్లు టైటిల్ విజేతగా నిలిచింది. ఫిబ్రవరి 8న ఎంఐ కేప్టౌన్తో సన్రైజర్స్ 2025 ఫైనల్ పోరులో తలపడనుంది. ఈ మ్యాచ్లోనూ గెలిచి మూడోసారి టైటిల్ను ముద్దాడాలని సన్రైజర్స్ ఉవ్విళ్లూరుతోంది.

### ఐపీఎల్ ప్రారంభం కంటే ముందే
## ప్రమాదంలో ఆర్‌సిబి, ఎస్ఆర్‌హెచ్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంటుకు సమయం దగ్గర పడుతున్న సంగతి మనందరికీ తెలిసిందే. అయితే ఈ నేపథ్యంలో అన్ని జట్లు ఇప్పటినుంచే కసరత్తులు ప్రారంభించాయి. తమ జట్ల ప్లేయలను సంసిద్ధం చేసుకుంటున్నాయి అన్ని జట్లు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంటు మార్చి 21వ తేదీ నుంచి ప్రారంభమవుతుంది. అంటే మార్చి 25వ తేదీన ఫైనల్ జరగబోతుంది అన్నమాట. దాదాపు 75 మ్యాచ్లు ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంటులో జరుగుతాయి. ఈ మేరకు బిసిసిఐ కూడా అన్ని ఏర్పాట్లు చేస్తుంది. అయితే.. ఐపీఎల్ ప్రారంభానికి సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలోనే రాయల్ చాలెంజర్స్ బెంగళూరు , హైదరాబాద్ కు కొత్త సమస్య తెరపైకి వచ్చి పడింది. ఇంగ్లాండ్ సిరీస్ సిరీస్ తర్వాత చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభమవుతుంది ఈ టోర్నీ ముగిసిన వెంటనే ఐపిఎల్ ప్రారంభమవుతుంది. ఇందుకోసం ఫ్రాంచైజీలు జట్లను సిద్ధం చేస్తున్నాయి. అంతర్జాతీయ టోర్నీలలో ఆటగాళ్ల ప్రదర్శనపై కూడా జట్ల ఓనర్లు ఓ కన్నేసి ఉంచుతున్నారు. కొందరు రాణిస్తుండగా మరి కొంతమంది బ్యాడ్ ఫామ్ తో సతమతమవుతున్నారు. మరోవైపు ఆటగాళ్లకు అయిన గాయాల బెడద పట్టుకుంది. 17 సీజన్లు గడిచినా ఒక్క టైటిల్ కూడా గెలుచుకోలేని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రతి సీజన్ లో హాట్ ఫేవరెట్ గానే బరిలోకి దిగుతోంది. గడిచిన సీజన్ లో అద్భుతంగా రాణించి టైటిల్ వేటులో పోటీ పడింది. కానీ అదృష్టం కలిసి రాక చివర్లో టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇప్పుడు ఆ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ జోష్ హజెల్ వుడ్ ఆ జట్టుకు తలనొప్పిగా మారాడు. మెగా వేలంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఈ ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ ను రూ. 12.50 కోట్లకు కొనుగోలు చేసింది. దీనికి ముందు కూడా అతను ఐపీఎల్ లో ఆర్సిబి తరపున ఆడాడు. కానీ వచ్చే సీజన్లో జోష్ హజెల్ వుడ్ ఆడడం కష్టంగానే కనిపిస్తోంది.ఇదే జరిగితే ఆర్సిబికి ఎదురు దెబ్బ తగిలినట్లేనని అవుతుంది. ఇటీవలే జరిగిన బోర్డర్ %-% గవాస్కర్ ట్రోఫీలో జోష్ హజెల్ వుడ్ గాయపడ్డాడు. జోష్ హజెల్ వుడ్ ఇప్పుడు ఇంకా ఫిట్ గా లేదు. దీంతో ఈసారి ఛాంపియన్ ట్రోఫీ నుంచి నిష్క్రమించే అవకాశాలు ఉన్నాయి. జోష్ హజెల్ వుడ్ 2020 నుంచి 2023 వరకు ఆర్సిబి తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మరోవైపు ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కామిన్స్ కూడా గాయపడ్డాడు. అతను కూడా ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి వైదొలిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కామెంట్లు వినిపిస్తున్నాయి. కామిన్స్ కాలి గాయంతో బాధపడుతున్నాడని దీంతో ఐసీసీ టోర్నమెంట్ లో ఆడే అవకాశాలు లేవని ఆస్ట్రేలియా ప్రధాన కోచ్ ఆండ్రూ మెక్ డోనాల్డ్ ధ్రువీకరించారు. ఇదే జరిగితే ఆస్ట్రేలియాపై భారీ ఎఫెక్ట్ పడే అవకాశం ఉంది. మరి ఇలాంటి బాధల నేపథ్యంలో.. బెంగళూరు జట్టు, హైదరాబాద్ ఎలా ముందుకు వెళుతుందో చూడాలి.

# కోహ్లీ రికార్డు బద్దలు కొట్టిన అభిషేక్..



భారత విధ్వంసక ఓపెనర్ అభిషేక్ శర్మ.. ఇంగ్లాండ్ తో ముంబై వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్ లో స్టన్నింగ్ సెంచరీ చేసిన సంగతి తెలిసిందే. కేవలం 54 బంతుల్లోనే 135 పరుగులు చేసి, టీ20ల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరును నమోదు చేసిన ఇండియన్ గా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్ లో 7 ఫోర్లు, 13 భారీ సిక్సర్లు ఉండటం విశేషంగా. ఇక ఈ సిరీస్ ద్వారా భారత స్టార్ విరాట్ కోహ్లీ నెలకొల్పిన ఒక రికార్డును బద్దలు కొట్టాడు. ఇంగ్లాండ్ తో ఒక ద్వైపాక్షిక టీ20 సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్ గా నిలిచాడు. ఈ సిరీస్ లో 279 పరుగులతో అభిషేక్ టాప్ లో నిలిచాడు. దీంతో 2021లో 231 పరుగులతో కోహ్లీ నెలకొల్పిన రికార్డు తెరమరుగైంది. ఇది కూడా 5 టీ20ల సిరీసే కావడం విశేషం. ఓవరగాల్ గా ఒక ద్వైపాక్షిక సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన భారత ప్లేయర్ రికార్డు తెలుగు కుర్రాడు తిలక్ వర్మ పేరిట ఉంది. గతేడాది సౌతాఫ్రికాతో జరిగిన సిరీస్ లో తను 280 పరుగులతో ఈ రికార్డును నెలకొల్పాడు. కేవలం ఒక్క పరుగు తేడాతో అభిషేక్ ఈ రికార్డు చేజార్చుకోవడం గమనార్హం.

**తన దైన రోజున..**

ఇక ఆదివారం మ్యాచ్ ముగిశాక తన ఇన్నింగ్స్ గురించి అభిషేక్ తన మనసులోని మాటను బయట పెట్టాడు. తను చాలా హార్డ్ గా ప్రాక్టీస్ చేస్తున్నానని, తనదైన రోజున ఇలాంటి ఇన్నింగ్స్ మరెన్నో ఆడగలనని విశ్వాసం వ్యక్తం చేశాడు. ఇక కష్టకాలంలో తన వెంట నిలిచిన టీమ్ మేనేజ్మెంట్, కోచ్ లకు, సహాయక సిబ్బందికి థాంక్స్ చెప్పాడు. గతంలో తన విఫలమైనా తనపై నమ్మకుంచినందుకు కృతజ్ఞతలు తెలిపాడు. ఇక అభిషేక్.. భారత మాజీ స్టార్ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ మెంటార్ షిప్ లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది ఐపీఎల్లో మెరుపు ఇన్నింగ్స్ లతో అందరి దృష్టిని ఆకర్షించి, టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పటికే రెండు సెంచరీలు బాది, జట్టులో తన ప్లేసును సుస్థిరం చేసుకున్నాడు. తాజా రికార్డులతో తన పేరు చరిత్ర పుటల్లో నిలిచిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

**సెంటర్ ఆఫ్ అట్రాక్షన్..**

వెటరన్ ఓపెనర్ రోహిత్ శర్మ, రిటైర్ అయ్యాక ఆ స్థానాన్ని భర్తీ చేసే ఆటగాళ్లపై ఎంత ఒత్తిడి ఉంటుందో చెప్పనక్కర్లేదు. అయినా కూడా ఒక ఓపెనర్ గా అభిషేక్ శర్మ సత్తా చాటుతున్నాడు. ఇప్పటి వురకు 17 టీ20లు ఆడిన అభిషేక్.. 33.43 సగటుతో 535 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, 2 అర్ధ సెంచరీలు ఉన్నాయి. తన స్ట్రైక్ రేట్ ఏకంగా 193.84 ఉండటం విశేషం. అతని అంతర్జాతీయ కెరీర్లో ఫోర్లతో దాదాపుగా సమానంగా సిక్సర్లు ఉండటం విశేషం. ఓవరాల్ గా 46 ఫోర్లు కొట్టిన శర్మ.. 41 సిక్సర్లు బాదడం విశేషం. ఇందులో13 సిక్సర్లు గత మ్యాచ్ లోనే సాధించాడు. ఇక లెఫ్టార్మ్ స్పిన్నర్ గా కూడా పార్ట్ టైమ్ బౌలింగ్ చేసే అభిషేక్.. ఇప్పటివరకు ఆరు వికెట్లు కూడా సాధించాడు. 2026లో సొంతగడ్డపై జరిగే టీ20 ప్రపంచకప్ కోసం సిద్ధమవుతున్న భారత జట్టులో తను కచ్చితంగా చోటు సాధించాలనే లక్ష్యంతో తను ముందడగు వేస్తున్నాడు. ఇక టీ20 సిరీస్ ముగియడంతో భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య 3 వన్డేల సిరీస్ ప్రారంభమవుతుంది. ఈనెల 6న నాగపూర్ లో ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఈ సిరీస్ లో వెటరన్లు రోహిత్, కోహ్లీ, రవీంద్ర జడేజా, బుమ్రా బరిలోకి దిగే అవకావముంది. ఈనెల 19 నుంచి ప్రారంభమయ్యే ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి సన్నాహకంగా ఈ సిరీస్ నిర్వహిస్తున్నారు.

# గంభీర్‌తో రోహిత్‌తో మంతనాలు



ఇంగ్లాండ్ తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్ లో తొలి మ్యాచ్ లో గెలిచి భారత్ శుభారంభం చేసిన సంగతి తెలిసిందే. నాగపూర్లో జరిగిన ఈ మ్యాచ్లో నాలుగు వికెట్లతో గెలిచింది. శుభమాన్ గిల్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ అర్ధ సెంచరీలతో సత్తా చాటడంతో సునాయాసంగా ఇండియా విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో గెలవడంతో ఈనెల 19 నుంచి జరిగే ఐసీసీ చాంపియన్స్ టోర్నీ సన్నాహకాలను మెరుగ్గా ప్రారంభించినట్లు అయింది. ఇక మ్యాచ్ ముగిశాక భారత కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్ కోచ్ గౌతం గంభీర్ ఏదో దీర్ఘంగా మాట్లాడుకుంటూ కనిపించారు. గంభీర్ ఏదో అడుగుతూ సీరియస్ గా హిట్ మ్యాన్ వైపు చూస్తుంటే, రోహిత్ అతనికి వివరణ ఇస్తున్నట్లు కనిపిస్తోంది. సోషల్ మీడియాలో ఈ సంఘటనకు సంబంధించిన క్లిప్పింగ్ వైరలైంది. ఈ వీడియోపై తమదైన శైలిలో కామెంట్లు పెడుతూ, లైకులు, షేర్లు చేస్తున్నారు.

**సుదీర్ఘ మంతనాలు..**

ఇక 51 సెకండ్లపాటు ఉన్న ఈ వీడియలో గంభీర్, రోహిత్ ఏం మాట్లాడారో అర్థం కావడం లేదు. కానీ, మ్యాచ్ కు సంబంధించిన విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇక ఎన్నో ఆశలతో నాగపూర్లోకి అడుగు పెట్టిన అభిమానులను రోహిత్ మరోసారి నిరాశ పర్చాడు. కేవలం రెండు పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ కు చేరాడు. గతేడాది ద్వితీయార్థం నుంచి బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలతో జరిగిన టెస్టు సిరీస్ లలో రోహిత్ విఫలమయ్యాడు. ప్రతిష్టాత్మక చాంపియన్స్ ట్రోఫీ వరకైనా గాడిన పడతాడని ఆశించిన అభిమానులకు చుక్కెదురైంది. ఈ సిరీస్ లో తను సత్తా చాటడం అత్యవసరం. లేకపోతే చాలా ఒత్తిడితో మెగాటోర్నీలో బరిలోకి దిగాల్సి ఉంటుంది. అక్కడా విఫలమైతే తన అంతర్జాతీయ కెరీర్ కు ఎండ్ పడే అవకాశముంది.

**వ్యూహంతోనే అక్షర్ ను ముందు పంపించాం..**

ప్రత్యేకమైన వ్యూహంతోనే అక్షర్ పటేల్ ను బ్యాటింగ్ ఆర్డర్లో ముందు పంపించామని మ్యాచ్ అనంతరం రోహిత్ తెలిపాడు. స్పిన్నర్లు బౌలింగ్ చేస్తున్న వేళ ఇద్దరు లెఫ్టాండర్లు ఉండాలని భావించామని, అందుకే అక్షర్ ను ముందు పంపించామని పేర్కొన్నాడు. తనకు అప్పగించిన పనిని అద్భుతంగా అక్షర్ పూర్తి చేశాడని, అయ్యర్ వికెట్ కోల్పోయి జట్టు ఒత్తిడిలో ఉన్న టైంలో తను అద్భుతంగా ఆడాడని కితాబిచ్చాడు. గిల్, అక్షర్ కలిసి సెంచరీ భాగస్వామ్యంతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఇక చాలాకాలం తర్వాత వన్డేలు ఆడామని, తొలి మ్యాచ్ లోనూ శుభారంభ దక్కడంపై రోహిత్ ఆనందం వ్యక్తం చేశాడు. ఆరంభంలో ఇంగ్లాండ్ జోరుమీదున్నప్పటికీ, తాము పుంజుకున్నామని పేర్కొన్నాడు. ఇక చాంపియన్స్ ట్రోఫీకి వెళ్లడానికి తాము సిద్ధంగా ఉన్నామని, ఇదే తరహా ఆటతీరును ప్రదర్శించాలని సహచరులకు సూచించాడు. తొలి వన్డేలో గెలిచిన భారత్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో వన్డే కటక్ వేదికగా ఆదివారం జరుగుతుంది.

# ఐసీసీ అవార్డుకు తెలుగమ్మాయి
# గొంగడి త్రిష నామినేట్



మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్లో తెలుగమ్మాయి, టీమిండియా బ్యాటర్ త్రిష గొంగడి అదరగొట్టారు. అద్భుతమైన ప్రదర్శన కనబరిచి భారత్ మళ్లీ టైటిల్ గెలువడంతో కీలకపాత్ర పోషించారు. కొన్ని రికార్డులను సృష్టించారు. ప్రపంచకప్లో రాణించిన త్రిష తాజాగా ఐసీసీ అవార్డు రేసులో నిలిచారు. జనవరి నెలకు గాను ఐసీసీ మహిళల ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు త్రిష నామినేట్ అయ్యారు. మరో ఇద్దరు కూడా రేసులో ఉన్నారు.

మహిళల అండర్-19 ప్రపంచకప్లో భద్రాచలం అమ్మాయి గొంగడి త్రిష ఆరంభం నుంచి రాణించారు. ఆల్రౌండ్ షో చేశారు. ప్రపంచకప్లో 7 మ్యాచ్లో 309 రన్స్ చేశారు త్రిష. స్కాట్లాండ్తో మ్యాచ్లో సెంచరీ సాధించారు. మహిళల అండర్-19 ప్రపంచకప్లో శతకం చేసిన తొలి బ్యాటర్గా త్రిష చరిత్ర సృష్టించారు. దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్లో 44 పరుగులతో నాటౌట్గా నిలిచారు. జట్టును గెలిపించారు. అదే మ్యాచ్లో మూడు వికెట్లను కూడా పడగొట్టారు. మొత్తంగా ఈ టోర్నీలో ఏడు వికెట్లు సొంతం చేసుకున్నారు. త్రిషకే ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు దక్కింది. ఫైనల్లో ప్లేయర్ ఆఫ్ మ్యాచ్ అవార్డు కూడా ఆమెకే కైవసం అయింది. అంతలా ఈ టోర్నీలో త్రిష అదరగొట్టారు.

దీంతో జనవరి నెలకు గాను మహిళల విభాగంలో ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు గొంగడి త్రిషను నామినేట్ చేసింది ఐసీసీ. ఆస్ట్రేలియా సీనియర్ స్టార్ బ్యాటర్ బెత్ మూనీ, వెస్టిండీస్ ప్లేయర్ కరిష్మా రామ్హరక్ కూడా ఈ అవార్డు రేసులో ఉన్నారు.

ఇంగ్లండ్తో టీ20 సిరీస్లో మూనీ రాణించారు. ఈ సిరీస్లో మూడు మ్యాచ్లో 213 పరుగులతో అదరగొట్టారు. సిరీస్ మొదటి, చివరి టీ20ల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు. 3-0తో ఆసీస్ సిరీస్ గెలువడంలో కీలకపాత్ర ఆమెదే. జనవరిలో మూడు వన్డేల్లో 90 పరుగులు చేశారు బెత్ మూనీ. టీ20 సిరీస్లో అదగొట్టడంతో ఐసీసీ అవార్డుకు నామినేట్ అయ్యారు.

**బంగ్లాదేశ్తో వన్డే సిరీస్లో వెస్టిండీస్ బౌలర్ రామ్హరక్** దుమ్మురేపారు. మూడు వన్డేల్లో ఎనిమిది వికెట్లు తీశారు. ఈ సిరీస్లో విండీస్ 2-1తో గెలిచింది.

కాగా, టీ20 ప్రపంచకప్లో అద్భుత ప్రదర్శన చేసిన గొంగడి త్రిషకు రూ.కోటి నజరానా అందించింది తెలంగాణ ప్రభుత్వం. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ రూ.10లక్షలు ప్రకటించింది.

**పురుషుల విభాగంలో వరుణ్ చక్రవర్తి**

పురుషుల విభాగంలో జనవరికి గాను ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు రేసులో భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి నిలిచాడు. ఇంగ్లండ్తో టీ20 సిరీస్లో 14 వికెట్లతో వరుణ్ రాణించాడు. భారత్ 4-1తో సిరీస్ గెలువడంలో వరుణ్ పాత్ర కీలకం. వరుణ్ బంతులను అర్థం చేసుకోలేక ఇంగ్లండ్ బ్యాటర్లు తంటాలు పడ్డారు. వెస్టిండీస్ స్పిన్నర్ జోమెల్ వారికన్, పాకిస్థాన్ బౌలర్ నోమన్ అలీ కూడా ఈ అవార్డు రేసులో నిలిచారు. త్వరలోనే విజేతలను ఐసీసీ ఖరారు చేస్తుంది.

సూర్య
విజయవాడ
శనివారం
8 ఫిబ్రవరి 2025
10
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా

# పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణకి సత్కారం



తెలుగు చలనచిత్ర పరిశ్రమకు విశేష సేవలు అందించిన ప్రముఖ నటుడు, హిందూ పురం ఎమ్మెల్యే, బసవతారకం కాన్సర్ హాస్పిటల్ చైర్మన్ నందమూరి బాలకృష్ణకి భారత ప్రభుత్వంచే పద్మ భూషణ్ పురస్కారం ప్రకటించబడిన సందర్భంగా, తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖులు నందమూరి బాలకృష్ణ నివాసానికి వెళ్లి ఆయనకు అభినందనలు తెలిపారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పి. భరత్ భూషణ్, సెక్రటరీ కె ఎల్ దామోదర్ ప్రసాద్, కోశాధికారి తుమ్మల ప్రసన్న కుమార్ అలాగే తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ కె ఎల్ దామోదర్ ప్రసాద్, సెక్రటరీ తుమ్మల ప్రసన్న కుమార్, మూవీ ఆర్టిస్ట్ అసోసి యేషన్ వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ కె అనుపమ్ రెడ్డి, తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ వల్లభనేని అనిల్ కుమార్, సెక్రటరీ కె అమ్మిరాజు, కోశాధికారి వి సురేష్, తెలుగు సినీ రైటర్స్ అసోసియేషన్ సెక్రెటరీ ఉమర్జీ అనురాధ, తెలుగు సినీ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్ యూనియన్ ప్రెసిడెంట్ కె అమ్మిరాజు, చిత్రపురి హిల్స్ ప్రెసిడెంట్ తెలుగు సినీ,టీవీ జూనియర్ ఆర్టిస్ట్స్ యూనియన్ సెక్రటరీ వల్లభనేని అనిల్ కుమార్, మొత్తం ఇండస్ట్రీ నుండి 10 అసోసియేషన్స్ అండ్ యూనియన్స్ కలిసి నందమూరి బాలకృష్ణని కలిసి ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వారు అంతా కలిసి త్వరలో నందమూరి బాలకృష్ణ గారిని సన్మానించేందుకు తెలుగు చిత్ర పరిశ్రమ ఘనంగా ఏర్పాట్లు చేస్తునట్టు తెలియజేశారు.

# 'తెలుసు కదా'



స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ తన పుట్టినరోజు జరుపుకుంటున్నారు, ఈ సందర్భంగా ఆయన మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'తెలుసు కదా' నుండి ఒక బ్రాండ్ న్యూ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో సిద్ధు తన మోస్ట్ స్టైలిష్ అవతార్ లో అదరగొట్టారు. బర్త్ డే స్పెషల్ పోస్టర్ లో, సిద్ధు, శ్రీనిధి శెట్టి మధ్య రొమాంటిక్ మూమెంట్, మరో సైడ్ రాశి ఖన్నా నుదిటిపై ముద్దు పెడుతూ కనిపించారు. పోస్టర్ ఇద్దరు అమ్మాయిలతో హీరో ప్రేమకథను ప్రజెంట్ చేస్తోంది. ఈ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన డైరెక్టర్ గా పరిచయం అవుతున్న మూవీ 'తెలుసు కదా' పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ వర్క్స్ శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమాలో వైవా హర్ష కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి జ్ఞాన శేఖర్ బాబా సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. థమన్ ఎస్ సంగీతం సమకూరుస్తున్నారు. జాతీయ అవార్డు గెలుచుకున్న ప్రొఫెషనల్ నవీన్ నూలి ఎడిటర్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. శీతల్ శర్మ కాస్ట్యూమ్ డిజైనర్.

# 'రానా నాయుడు 2', తో అలరించేందుకు రెడీ



నెట్ ఫ్లిక్స్ నుంచి ఈ ఏడాది అద్భుతమైన వెబ్ సిరీస్, అందరినీ అలరించే కంటెంట్ రాబోతోంది. ఈ ఏడాదిలో తమ నుంచి వచ్చే ప్రాజెక్టుల వివరాల్ని నెట్ ఫ్లిక్స్ ప్రకటించింది. కామెడీ, ఫ్యామిలీ, యాక్షన్, రొమాన్స్, స్పోర్ట్స్ డ్రామా ఇలా అన్ని జానర్లను టచ్ చేస్తూ నెట్ ఫ్లిక్స్ ఈ ఏడాది ఊహించని స్థాయిలో వినోదాన్ని పంచేందుకు రెడీగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా 700 మిలియన్లకు పైగా వీక్షకులను సంపాదించుకున్న నెట్ ఫ్లిక్స్ ఈ ఏడాది సరికొత్త కంటెంట్‌ను పంచేందుకు రెడీ అయింది. మాధవన్, సిద్దార్థ్, నయనతార, మీరా జాస్మిన్ వంటి అద్భుతమైన తారాగణంతో ఎస్. శశికాంత్ 'టెస్ట్' అనే సిరీస్‌ను తెరకెక్కిస్తున్నారు. ఏ వైనాట్ స్టూడియో బ్యానర్ మీద చక్రవర్తి రామచంద్ర, ఎస్. శశికాంత్ నిర్మిస్తున్నారు. జీవితమే ఓ ఆట అనే కాన్సెప్ట్‌తో ఈ 'టెస్ట్' రాబోతోంది. భిన్న మనస్తత్వాలు, భిన్న దారుల్ని ఎంచుకున్న ముగ్గురు వ్యక్తుల జీవితాల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. లవ్, అంతులేని కలలు, లక్ష్యాలు, కోరికలు, క్రికెట్ వంటి ఎమోషన్స్ చుట్టూ ఈ సిరీస్ తిరుగుతుంది. నెట్ ఫ్లిక్స్‌తో కలిసి ఈ సిరీస్‌ను అందరికీ అందిస్తుండటం ఆనందంగా ఉందని నెట్ ఫ్లిక్స్ ఇండియా కంటెంట్ వైస్ ప్రెసిడెంట్ మోనిక షెర్గిల్ అన్నారు.

# 26న 'మజాకా'



పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ మజాకా రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ మజాకా శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్ పోస్టర్ లో సందీప్ కిషన్, రీతు వర్మ స్టయిలీస్ అండ్ కలర్ ఫుల్ డ్యాన్స్ మూమెంట్ అందరినీ ఆకట్టుకుంది. మాస్ ఎంటర్‌టైనర్‌లను రూపొందించడంలో త్రినాధరావు నక్కిన మరోసారి తన మార్క్ చూపించబోతు న్నారు. త్రినాధ రావు నక్కినతో విజయవంతమైన ప్రాజెక్టులలో కొలబారేట్ అయిన రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ, మజాకాకు కథ, స్క్రీన్‌ప్లే డైలాగ్స్ రాస్తున్నారు. ఈ కాంబోలో ఇది మరో మెమర బుల్ ఎంటర్‌టై నర్ అవుతుందని హామీ ఇస్తుంది.

# 'ప్రజాకవి కాళోజీ' బయోపిక్



జైనీ క్రియేషన్స్ పతాకంపై మూలవిరాట్, పద్మ,రాజ్ కుమార్, స్వప్న నటీ నటులుగా ప్రభాకర్ జైనీ దర్శకత్వంలో శ్రీమతి విజయలక్ష్మీ జైనీ నిర్మించిన చిత్రం 'ప్రజాకవి కాళోజీ' బయోపిక్!.. డిసెంబర్ 23 న విడుదలైన ఈ చిత్రం థియేటర్స్ విజయవంతంగా ప్రదర్శింపబడడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తాజాగా ఈ సినిమా లిఈ టీవిలి సినిమాలో ప్రదర్శింపబడుతున్న సందర్భంగా చిత్ర నిర్మాత శ్రీమతి విజయలక్ష్మి మాట్లాడుతూ.. తెలంగాణా ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు కాళోజీ నారాయణ రావు గారి జీవితాన్ని వెండితెరపై ఆవిష్కరించిన విషయం ప్రేక్షకులందరికీ తెలిసిన విషయమే..అయితే మేము ఈ సినిమాను వ్యాపార పరంగా కాకుండా కళాత్మకంగా సినిమా తీయడం జరిగింది. డిసెంబర్ లో విడుదలైన ఈ సినిమా చరిత్ర లో దాగి ఉన్న కాళోజీ జీవిత విశేషాలను వెండి తెరపైకి తీసుకొచ్చారంటూ విద్యార్థులు, ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అయితే ఎక్కువ థియేటర్స్ లలో ప్రదర్శింపబడి వుంటే ఇంకా ఎక్కువమంది ప్రేక్షకులకు తెలిసేది తద్వారా మేము అనుకున్న లక్ష్యం నెరవేరేది అనుకున్నాం. అయితే తాజాగా ఈ నెల 9 ఆదివారం మధ్యాహ్నం లిఒంటి గంటకు ఈ టీవిలి సినిమాలో లిప్రజాకవి కాళోజీలి సినిమా ప్రదర్శింప బడుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. దీంతో ప్రేక్షకులందరికీ కాళోజీ గారి చరిత్ర తెలయజేయాలనే మా కల, లక్ష్యం నెరవేరుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. చిత్ర దర్శకుడు ప్రభాకర్ జైనీ మాట్లాడుతూ%ొ%ఈ రోజు నా జీవితంలో అద్భుతమైన రోజు. ఎందుకంటే నాకు తెలిసిన ఈ శుభవార్తను మీతో పంచుకుంటున్నాను. దేశ విదేశాల్లోని కాళోజీ అభిమానులు ఈ సినిమా చూడడానికి ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నామని చెపుతుంటే నేను సమాధానం చెప్పలేక నాలో నేను చాలా బాధపడేవాణ్ణి. ప్రేక్షకులనుండి, విద్యార్థుల నుండి మంచి, శ్రీ ఉమామహేశ్వర రావు కృషి వల్ల, మా నాన్న, మా కాళోజీ దివ్య ఆశీస్సులతో, ఈ ప్రయత్నం ఫలించిందని భావిస్తున్నాను.

# 'లైలా' చూసి మీ ఛాతీ చపాతీ అవుతుంది: విశ్వక్ సేన్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన లేటెస్ట్ మూవీ 'లైలా'. ఈ సినిమాను దర్శకుడు రామ్ నారాయణ్ పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 14న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ



అయ్యింది. విశ్వక్ సేన్ తొలిసారి ఈ సినిమాలో లేడీ గెటప్‌లో కనిపిస్తుండటంతో ఈ మూవీపై అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఇప్పటికే రిలీజ్ అయిన ఈ మూవీ పోస్టర్స్, టీజర్, సాంగ్స్ ఈ అంచనాలను పెంచాయి. సినిమా ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో చేస్తున్న టీమ్ తాజాగా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లోని ట్రిపుల్ ఏ మాల్‌గా చాలా గ్రాండియర్‌గా నిర్వహించింది. ఈ ఈవెంట్‌లో ట్రైలర్ రిలీజ్ చేసి ఆడియన్స్‌లో మరింత హైప్ పెంచేసింది. ట్రైలర్ విషయానికి వస్తే.. లేడీస్ బ్యూటీ పార్లర్ నడుపుతున్న సోనూ మోడల్(విశ్వక్) అనుకోకుండా స్థానిక ఎమ్మెల్యే హత్య కేసులో ఇరుక్కున్నట్లు తెలుస్తుంది. దీంతో ఎమ్మెల్యే మనుషులు అతడు దొరికితే చంపేందుకు ప్రయత్నిస్తుంటారు. ఈ పరిస్థితిలో తన ప్రాణాలను రక్షించుకోవడానికి, సోనూ లైలాగా మారిపోతాడు. అయితే, లేడీ గెటప్‌లో మారిన విశ్వక్‌కు ఎదురైన అనేక సంఘటనలు ఏంటి? ఎమ్మెల్యే హత్య కేసుకు, సోనూకి సంబంధం ఏంటి? అనే విషయాలు సినిమాలో ఆసక్తికరంగా ఉండనున్నాయి. సోను మోడల్ పాత్రలో విశ్వక్ సేన్ యాక్టింగ్.. అతడు చేసే కామెడీ ఆకట్టుకోనుందని ఈ ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ట్రైలర్ మొత్తం ఎట్రాక్టింగ్ డైలాగ్‌లతో నింపారు. ఈ ట్రైలర్ ఆద్యంతం ఫన్ రైడ్‌గా ఉంది. లేడీ పాత్రలో విశ్వక్ సేన్ చేసే అల్లరి థియేటర్లలో ప్రేక్షకులు పడిపడి నవ్వేలా చేస్తుందనడంలో సందేహం లేదు. అటు హీరోయిన్ ఆకాంక్ష శర్మ తన గ్లామర్ షోతో యూత్‌ను ఆకట్టుకోనుంది. లియోన్ జేమ్స్ సంగీతం మేజర్ అసెట్‌గా రానున్న ఈ సినిమాపై ఈ ట్రైలర్ అంచనాలను రెట్టింపు చేసింది. హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ.."ట్రైలర్ అందరికీ నచ్చిందని అనుకుంటున్నా.

# ఎన్.శంకర్ తనయుడు దర్శకత్వంలో లవ్‌స్టోరీ

ఎన్.శంకర్.. ఈ పేరు వినగానే అందరికి శ్రీరాములయ్య,ఎన్‌కౌంటర్, జయం మనదేరా, భద్రాచలం, జై భోలో తెలంగాణ వంటి సంచలన విజయాలు సాధించిన చిత్రాలు మన కళ్ల ముందు మెదులుతాయి. అప్పట్లో ఈ చిత్రాలు ఎలాంటి ప్రేక్షకాదరణ పొందాయో అందరికి తెలిసిందే. తాజాగా ప్రముఖ దర్శకుడు ఎన్.శంకర్ తనయుడు దినేష్ మహీంద్ర తండ్రి బాటలో దర్శకత్వ ప్రతిభను నిరూపించుకోవడానికి రెడీ అయ్యాడు.



ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో దర్శకత్వ విభాగంలో శిక్షణ పొంది, స్క్రీన్‌ప్లే విషయంలో పలు కోర్సులను పూర్తిచేశాడు దినేష్మహీంద్ర. త్వరలోనే దినేష్మహీంద్ర దర్శకత్వంలో ఓ ఫీల్ గుడ్ లవ్‌స్టోరీ రూపుదిద్దుకోబోతుంది. నూతన తారలతో పాటు నూతన టెక్నిషియన్లను పరిచయం చేస్తూ యూత్‌ఫుల్ ఫీల్ గుడ్ లవ్‌స్టోరీగా రూపొందనున్న ఈ చిత్రాన్ని "ఆరెక్స్ క్రియేషన్స్ " సంస్థ నిర్మిస్తుంది..షూటింగ్ ఏప్రిల్‌లో ప్రారంభం కానుంది.


# 'మోగ్లీ 2025' షూటింగ్ ప్రారంభం



తన తొలి చిత్రం 'బబుల్ గమ్'తో అందరినీ ఆకట్టుకున్న రోషన్ కనకాల తనదైన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు. సహజమైన నటన ఫ్రెష్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో అలరించిన రోషన్ ఇప్పుడు కథల ఎంపికలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాడు. ప్రస్తుతం ఆయన 'మోగ్లీ 2025' చిత్రంలో నటిస్తున్నారు. కలర్ ఫోటోతో జాతీయ అవార్డును గెలుచుకుని యంగెస్ట్ దర్శకుడిగా గుర్తింపు పొందిన సందీప్ రాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఆసక్తికరమైన టైటిల్, ఫస్ట్ లుక్ తో ఈ సినిమా ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేపింది. విభిన్నమైన కథనాలకు పేరొందిన సందీప్ రాజ్ రోషన్‌ను కొత్త కోణంలో చూపించనున్నారని చిత్ర పరిశ్రమలో మంచి అంచనాలు ఉన్నాయి. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కాంటెంపరరీ లవ్ స్టోరీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై %ు+% విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ నెలలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. మోగ్లీ తర్వాత రోషన్ మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. 2025 రెండో అర్ధభాగంలో ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. కథల ఎంపిక విషయంలో ఆయన చూపుతున్న చిత్తశుద్ధి సంఖ్య కంటే నాణ్యతను ప్రాధాన్యమిస్తూ సాగే ఆయన నిర్ణయాలు సినిమాపై ఉన్న ఆసక్తిని ప్రతిబింబిస్తున్నాయి. ప్రముఖ నటుడిగా ఎదుగుతున్న రోషన్ కనకాల ఒక్కొక్క అడుగుగా తనదైన ప్రత్యేక స్థానం ఏర్పరుచుకుంటున్నాడు.

# "డాన్ బోస్కో" చిత్రీకరణ ప్రారంభం

SIIMA & AHA అవార్డులలో ఉత్తమ డెబ్యూటెంట్ ప్రొడక్షన్ హౌస్ అవార్డును అందుకున్న ఎమర్జింగ్ ప్రొడక్షన్ హౌస్ లౌక్య ఎంటర్టైన్మెంట్స్, శ్రీ మాయ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రవీంద్ర బెనర్జీ (బెన్నీ) ముప్పనేని, శైలేష్ రామ నిర్మిస్తున్న మూవీ "డాన్ బోస్కో". కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న ఈ సినిమాకు పి.శంకర్ గౌరి దర్శకత్వం వహిస్తున్నారు. శుక్రవారం పూజా కార్యక్రమాలతో మూవీ చిత్రీకరణ ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాత నాగ వంశీ ముఖ్య అతిథిగా హాజరై.. అధికారిక పూజా కార్యక్రమంతో చిత్ర నిర్మాణాన్ని ప్రారంభించారు. ముహూర్తం షాట్‌కు నిర్మాత సాహు గారపాటి కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. చుక్కపల్లి సురేష్ క్లాప్ కొట్టారు. చిన్నబాబు స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మూవీ టైటిల్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. సినిమాలోని పాత్రలు ఎలా ఉంటాయో పోస్టర్‌లో చూపించారు. పోలీస్ స్టేషన్‌లోని మోస్ట్ వాంటెడ్ బోర్డు ఇంట్రెస్టింగా ఉంది. ప్రిన్సిపాల్ విశ్వనాథ్‌గా మురళీ శర్మ కీలక పాత్ర పోషిస్తున్నారు. లెక్చరర్ సుమతిగా మిర్నా మీనన్ నటిస్తున్నారు. మౌనిక, రాజ్‌కుమార్ కాసిరెడ్డి, విష్ణు ఓయ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. "డాన్ బోస్కో" అనే టైటిల్‌ను ఖరారు చేయగా.. "వెల్‌కమ్ టు ది క్లాస్ రీయూనియన్-బ్యాచ్ 2014", "అన్ని రీయూనియన్లు జ్ఞాపకాల కోసం కాదుబీ కొన్ని విముక్తికి సంబంధించినవి" అంటూ పోస్టర్‌పై రాసిన క్యాప్షన్ ఆసక్తిని రేకెత్తిస్తోంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044